# లోకల్ గైడ్

LGTV

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జిలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,111 | పేజీలు -12 | మంగళవారం - 17 - ఫిబ్రవరి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri


## ఏడింట 5 కార్పొరేషన్‌లు
# కాంగ్రెస్ కైవసం..
### 11 మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా

- ★రామగుండం, నిజామాబాద్, మహబూబ్ నగర్, మంచిర్యాల, నల్గొండలను దక్కించుకున్న కాంగ్రెస్
- ★కరీంనగర్‌లో బీజేపీ, కొత్తగూడెంలో సీపీఐ విజయం
- ★జనగాం, తొర్రూర్, క్యాతనపల్లి, జహీరాబాద్ మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా




హైదరాబాద్: తెలంగాణలో ఐదు కార్పొరేషన్లను కాంగ్రెస్ పార్టీ దక్కించుకుంది. బీజేపీ, సీపీఐ పార్టీలు చెరో కార్పొరేషన్‌ను దక్కించుకున్నాయి. రామగుండం, నిజామాబాద్, మహబూబ్ నగర్, మంచిర్యాల, నల్గొండ కార్పొరేషన్లను కాంగ్రెస్, కరీంనగర్ కార్పొరేషన్‌ను బీజేపీ, కొత్తగూడెం కార్పొరేషన్‌ను సీపీఐ దక్కించుకున్నాయి. మిగతా..2లో

## పదవులపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



- పదవులు శాశ్వతం కాదన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- తనకు నియోజకవర్గ అభివృద్ధి ముఖ్యమన్న రాజగోపాల్ రెడ్డి
- తనకు పదవులు ఇవ్వకపోయినా పర్వాలేదని వ్యాఖ్య



## నల్గొండను దేశం గర్వించేలా తీర్చిదిద్దడమే నా లక్ష్యం: కోమటిరెడ్డి

- నల్గొండ మేయర్, డిప్యూటీ మేయర్లకు కోమటిరెడ్డి అభినందనలు
- తన మనసు గర్వంతో నిండిపోయిందని వ్యాఖ్య
- ఓడిపోయిన డివిజన్లలో కూడా అభివృద్ధిని కొనసాగిస్తామన్న మంత్రి

హైదరాబాద్: నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ లను ఈరోజు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ... నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు తన జీవిత కల అని భావోద్వేగంతో చెప్పుకొచ్చారు. మిగతా..2లో

## 18 నుంచి యాదగిరీశుడి బ్రహ్మోత్సవాలు
### 24న ఎదుర్కోలు, 25న తిరుకల్యాణం, 26న రథోత్సవం..




- అన్ని అలంకార సేవల్లో పాల్గొనేందుకు రూ.20 వేల టికెట్
- విలేకరుల సమావేశంలో వెల్లడించిన ఆలయ ఈవో భవానీ శంకర్

## ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు
# రేవంత్ సర్కార్ సై..?
### మంత్రులతో సీఎం కీలక చర్చలు..

- హంగ్ వచ్చిన స్థానాలపై ఫోకస్ పెట్టాలి
- అన్ని మున్సిపాలిటీలపై హస్తం జెండా ఎగురవేయాలి




హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మంత్రులతో కీలక సమావేశం నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో తదుపరి రాజకీయ వ్యూహాలపై మిగతా..2లో

## బంగారం ధర రూ.లక్ష కంటే తక్కువకు..?




తులం గోల్డ్ రేటు లక్ష రూపాయల కంటే తక్కువకు చేరుకుంటుందని పేర్కొన్నారు. గ్లోబల్ మార్కెట్లో కూడా ఔన్సు ధర 3000 డాలర్లకు చేరుకుంటుందని వెల్లడించారు.

## తెలంగాణలోని 7 కార్పొరేషన్‌లలో...
# మేయర్, డిప్యూటీ మేయర్‌లు వీరే




- కరీంనగర్ మేయర్‌గా కొలగాని శ్రీనివాస్, నల్గొండ మేయర్‌గా బుర్రి చైతన్య రెడ్డి
- కొత్తగూడెం మేయర్‌గా మూడ్ గణేశ్.. రెండున్నరేళ్ల పాటు పదవిలో ఉండనున్న గణేశ్
- మజ్లిస్ సహకారంతో నిజామాబాద్‌ను దక్కించుకున్న కాంగ్రెస్

## ఉండవల్లిలో అరటితోటను సందర్శించిన బిల్ గేట్స్...

- ఏపీ వ్యవసాయంలో టెక్నాలజీని చూసి ఆశ్చర్యం
- సీఎం చంద్రబాబుతో కలిసి బిల్ గేట్స్ క్షేత్రస్థాయిలో పర్యటన
- వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం పరిశీలన
- టెక్నాలజీ వాడుతున్న రైతులను అభినందించిన సీఎం
- ఏఐతో రైతులకు సలహాలు అందిస్తున్నామని వెల్లడి



అమరావతి: మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, ప్రపంచ ప్రఖ్యాత వ్యాపారవేత్త బిల్ గేట్స్ సోమవారం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ఆయన ఉండవల్లిలోని అరటి తోటను సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మిగతా..2లో

## తిరుమల శ్రీవారి మే నెల దర్శన కోటా..
# తేదీల వారీగా పూర్తి షెడ్యూల్ ఇదే!




- మే నెల శ్రీవారి దర్శన టికెట్ల కోటా విడుదల షెడ్యూల్
- ఫిబ్రవరి 18న ఆర్జిత సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ ప్రారంభం



## కార్యకర్తల కష్టాన్ని గుర్తించేవారే సంపూర్ణ నాయకులు

2లో

- జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పవన్ కళ్యాణ్
- కార్యకర్తల బీమాకు రూ.2 కోట్ల విరాళం
- జనసేన తొలి సభ్యత్వం తీసుకొని, నమోదును ప్రారంభించిన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్

# "హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ..?"
### చంద్రబాబును ఆత్మీయంగా పలకరించిన బిల్ గేట్స్

- ➢అమరావతి పర్యటనకు వచ్చిన బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు ఆత్మీయ స్వాగతం
- ➢ఆర్టీజీఎస్ కేంద్రాన్ని సందర్శించి టెక్నాలజీ వినియోగంపై గేట్స్ ప్రశంసలు
- ➢స్వర్ణాంధ్ర విజన్ 2047పై ప్రజెంటేషన్.. కీలక రంగాల్లో భాగస్వామ్యంపై చర్చ
- ➢1997 నాటి తమ స్నేహాన్ని, హైదరాబాదులో మైక్రోసాఫ్ట్ ఏర్పాటును గుర్తు చేసుకున్న వైనం



అమరావతి: "హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ..?" అంటూ మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆత్మీయంగా పలకరించారు. ఇద్దరు పాత మిత్రుల కలయికతో అమరావతి సచివాలయంలో సోమవారం సందడి వాతావరణం నెలకొంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కీలక భాగస్వామ్యంపై చర్చించేందుకు రాష్ట్ర పర్యటనకు వచ్చిన బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు, మిగతా..2లో

## బిల్ గేట్స్‌తో మళ్లీ సమావేశం కావడంపై
# సీఎం చంద్రబాబు స్పందన
### 1997లో తొలిసారి బిల్ గేట్స్‌ను కలిశానని వెల్లడి



- అప్పుడు ఐటీ విజన్.. ఇప్పుడు స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంపై చర్చించామని వివరణ
- అమరావతి సచివాలయంలో నా విజన్‌ను ఆయనకు వివరించానన్న చంద్రబాబు
- ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి పనిచేస్తామని ఉద్ఘాటన

అమరావతి: మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, ప్రపంచ ప్రఖ్యాత దాతృత్వవేత్త బిల్ గేట్స్ సోమవారం నాడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. అమరావతిలోని సచివాలయంలో జరిగిన ఈ కీలక సమావేశంలో 'స్వర్ణాంధ్ర 2047' విజన్‌పై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు. మిగతా..2లో

### “గ్రేట్ వర్క్“... ఏపీ ప్రభుత్వంపై
# బిల్ గేట్స్ ప్రశంసలు

అమరావతి: గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ బిల్ గేట్స్ ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ కమాండ్ సెంటర్ ను సీఎం చంద్రబాబుతో కలిసి సందర్శించారు. ఆర్టీజీఎస్ సెంటర్‌లో ప్రభుత్వ పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని దగ్గరుండి పరిశీలించారు. డేటా లేక్, అవేర్ 2.0, వాట్సాప్ గవర్నెన్స్, సంజీవని ప్రాజెక్టు, అమరావతి నిర్మాణం వంటి అంశాల గురించి బిల్ గేట్స్ కు చంద్రబాబు వివరించారు. ఈ సందర్భంగా బిల్ గేట్స్ మాట్లాడుతూ... డేటా లేక్ ద్వారా అన్ని శాఖలను అనుసంధానం చేయడం, వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలను సులభతరం చేయడం చాలా బాగుందని ప్రశంసించారు. అవేర్ 2.0 ద్వారా రియల్ టైమ్ సమాచారం సేకరించి వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్న తీరు, కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ద్వారా జీఎస్‌డీపీ పెరుగుదలను అంచనా వేస్తున్న విధానం కూడా గేట్స్‌ను ఆకట్టుకున్నాయి. ఆర్టీజీఎస్ లోని డిస్ ప్లే వాల్స్ పై ప్రెజెంటేషన్లను ఆయన పరిశీలించారు. ప్రాపర్టీ రికార్డుల భద్రత కోసం బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్ వంటి విధానాలు అమలు చేస్తున్న తీరును గేట్స్ ప్రశంసించారు. సంజీవని ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు సేకరించి ప్రజలకు సలహాలు ఇస్తున్న విధానాన్ని “గ్రేట్” అని కొనియాడారు. అవేర్ 2.0 ద్వారా రియల్ టైమ్ లో సమాచారాన్ని సేకరించి, వేగంగా నిర్ణయాలను తీసుకుంటున్నట్టు బిల్ గేట్స్ కు చంద్రబాబు తెలిపారు. ప్రాపర్టీ రికార్డుల భద్రతకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని బిల్ గేట్స్ ప్రశ్నించగా... బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో రికార్డులను భద్రపరుస్తున్నామని, భూ రికార్డులపై క్యూఆర్ కోడ్ వంటి విధానాలతో పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు ఆయనకు వివరించారు. అమరావతి నిర్మాణ వివరాలను కూడా ఆసక్తిగా తెలుసుకున్న బిల్ గేట్స్ “గ్రేట్ వర్క్” అంటూ చంద్రబాబుకు అభినందనలు తెలిపారు.

### ఏం మారినా టీమిండియా
## గెలుపు మాత్రం స్థిరం: అమిత్ షా

ఢిల్లీ: టీ20 ప్రపంచకప్‌లో భాగంగా కొలంబో వేదికగా జరిగిన హైవోల్టేజ్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై భారత్ 61 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ విజయంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. టీమిండియా అద్భుతంగా ఆడిందంటూ కితాబిచ్చారు. ఫార్మాట్లు, వేదికలు, తేదీలు మారినా పాకిస్థాన్‌పై టీమిండియా గెలుపు మాత్రం స్థిరంగా ఉంటోందని పేర్కొన్నారు. టీమిండియాకు ఆయన అభినందనలు తెలియజేశారు. పాకిస్థాన్‌పై విజయం సాధించిన టీమిండియాకు బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్ శుభాకాంక్షలు తెలిపారు. పాకిస్థాన్‌పై ప్రశాంతంగా, ధైర్యంగా భారత జట్టు 61 పరుగుల తేడాతో అద్భుత విజయం సాధించిందని అన్నారు. టీ20 మ్యాచ్‌లలో పాకిస్థాన్‌పై భారత్ విజయాలు 8-1కి చేరుకోవడం గొప్ప విషయమని బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా అన్నారు. భారత జట్టు కలిసికట్టుగా అద్భుతమైన ప్రదర్శన కనబరిచిందని మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ అన్నాడు. వారి ప్రదర్శన గర్వకారణమని పేర్కొన్నాడు. టీమిండియాలోని ప్రతి ఆటగాడు ప్రశాంతంగా, బలంగా తమ పాత్రను పూర్తి చేశారని ప్రశంసించారు.

## మహిళలకు మరోసారి భారీ కానుక ఇచ్చిన నితీశ్ కుమార్

బీహార్ : బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మహిళలకు శివరాత్రి కానుకను అందించారు. రాష్ట్రంలోని అర్హత కలిగిన మహిళల ఖాతాల్లో రూ.10 వేల చొప్పున నేరుగా జమ చేశారు. తమ ఖాతాల్లో డబ్బు జమ కావడంతో మహిళలు ఖుషీగా ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కూడా ఇలాగే మహిళల ఖాతాల్లో రూ.10 వేలు జమ చేశారు. ఆ డబ్బు ప్రభావంతో మహిళలు పెద్ద ఎత్తున ఓటు వేసి బీజేపీ-జేడీయూ కూటమికి భారీ మద్దతు తెలిపారు. ఫలితంగా ఎన్డీయే కూటమి 202 స్థానాలు కైవసం చేసుంది. నితీశ్ మరోసారి సీఎం అయ్యారు. ఇప్పుడు శివరాత్రి పండుగ సమయంలో మళ్లీ ఖాతాల్లో రూ.10 వేలు జమ కావడంతో మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మహిళల సంక్షేమం విషయంలో నితీశ్ ఎప్పుడూ ముందుంటారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## బంగారం ధర రూ.లక్ష కంటే తక్కువకు..?

ఢిల్లీ: బంగారం కొనాలంటేనే భయపడుతున్న సమయంలో.. నిపుణులు పసిడి ప్రియులకు శుభవార్త చెప్పారు. తులం గోల్డ్ రేటు లక్ష రూపాయల కంటే తక్కువకు చేరుకుంటుందని పేర్కొన్నారు. గ్లోబల్ మార్కెట్లో కూడా ఔన్సు ధర 3000 డాలర్లకు చేరుకుంటుందని వెల్లడించారు. రష్యా అమెరికాతో వ్యాపారం చేయడం ప్రారంభిస్తే ఇది సాధ్యమవుతుందని అన్నారు. 2025లో భారీగా పెరిగిన గోల్డ్ రేటు.. 2026 జనవరిలో కూడా అదే రీతిగా ముందుకు సాగింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (వీజశ)లో 10 గ్రాముల ధర రూ.1.80 లక్షల స్థాయికి చేరింది. కాగా గత వారంలో ఎంసీఎక్స్ బంగారం ధర రూ. 1.56 లక్షల (10 గ్రామ్స్) వద్ద నిలిచింది. దీన్నిబట్టి చూస్తే.. ఇప్పుడు పరిస్థితులు కొంత చక్కబడ్డాయని, బంగారం ధరలు స్వల్ప తగ్గుదలను నమోదు చేశాయని తెలుస్తోంది. మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రష్యా అమెరికాతో డాలర్లలో (ఖూణ) వ్యాపారం చేయడానికి తిరిగి వస్తున్నట్లు సమాచారం. అంతే కాకుండా.. రష్యన్ అంతర్జాతీయ డాక్యుమెంట్ క్రెమ్లిన్.. అమెరికాతో ఆర్థిక భాగస్వామ్యాన్ని అన్వేషిస్తోందని సూచిస్తోంది. ఈ పరిణామంలో అత్యంత ఆసక్తికరమైన భాగం మాస్కో యుఎస్ డాలర్ ఆధారిత వాణిజ్య ఒప్పందానికి తిరిగి రావడం. ఇది రష్యాతో సహా బ్రిక్స్ దేశాల డీ-డాలరైజేషన్ ప్రయత్నాలకు పెద్ద దెబ్బ అవుతుంది.

రష్యా అంతర్జాతీయ వాణిజ్యాన్ని డాలర్లతో నిర్వహిస్తే.. డాలర్ విలువ భారీగా పెరిగే అవకాశం ఉంటుంది. ఈ సమయంలో కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోలు చేయడం కొంత తగ్గిస్తాయి. ఇవన్నీ బంగారం రేటును గణనీయంగా తగ్గించడంలో దోహదపడతాయి.

భారతదేశంలో నేటి బంగారం ధరలు

ఇండియన్ మార్కెట్లో ఈ రోజు (ఫిబ్రవరి 16) బంగారం ధరలు రూ. 1000 కంటే ఎక్కువ తగ్గాయి. దీంతో దేశంలోని ప్రధాన నగరాల్లోని పసిడి ధరల్లో మార్పులు జరిగాయి. 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 1.56 లక్షల వద్ద, 22 క్యారెట్స్ తులం బంగారం ధర రూ. 1.43 లక్షల వద్ద ఉన్నాయి.

# ఏడింట 5 కార్పొరేషన్‌లు కాంగ్రెస్ కైవసం..

మొదటి పేజి తరువాయి

రామగుండం, మంచిర్యాల, మహబూబ్ నగర్, నల్గొండలలో కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజారిటీ వచ్చింది. నిజామాబాద్ కార్పొరేషన్ బీజేపీకి అవకాశాలు ఉన్నప్పటికీ, మజ్లిస్ పార్టీ మద్దతుతో దీనిని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. నిజామాబాద్ కార్పొరేషన్ మేయర్‌గా 49వ వార్డు కార్పొరేటర్ ఉమారాణి, డిప్యూటీ మేయర్‌గా మజ్లిస్ పార్టీ 54వ వార్డు కార్పొరేటర్ సల్మా తహసీన్ ఎన్నికయ్యారు.

11 మున్సిపాలిటీల్లో ఛైర్‌పర్సన్ ఎన్నిక వాయిదా

కోరం లేకపోవడం వల్ల 11 మున్సిపాలిటీల్లో ఛైర్‌పర్సన్ ఎన్నిక వాయిదా పడింది. జనగాం, తొర్రూరు, ఇల్లందు, సుల్తానాబాద్, ఇబ్రహీంపట్నం, కాగజ్ నగర్, క్యాతనపల్లి, ఖానాపూర్, జహీరాబాద్, ఇంద్రేశం, డోర్నకల్ మున్సిపాలిటీలలో ఎన్నిక వాయిదా పడినట్లు అధికారులు ప్రకటించారు.

## కార్యకర్తల కష్టాన్ని గుర్తించేవారే సంపూర్ణ నాయకులు

అమరావతి: క్షేత్రస్థాయిలో పనిచేసే కార్యకర్తల కష్టాన్ని గుర్తించేవారు.. పార్టీ ఉన్నతి కోసం ఉద్యమి, సాధక్, ప్రదాతలుగా మారి పనిచేసేవారే సంపూర్ణ నాయకులుగా ఎదుగుతారని జనసేన అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఆ పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన తొలి సభ్యత్వం తీసుకున్నారు. కార్యకర్తల బీమా కోసం రూ.2 కోట్ల చెక్కును పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్‌కు అందజేశారు. ఈ నెల 26 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఐదోవిడత క్రియాశీలక సభ్యత్వ నమోదు మొదలవుతుందని.. పిఠాపురం నియోజకవర్గంలో మాత్రం వారం ముందే ప్రారంభమవుతుందని పవన్ కల్యాణ్ తెలిపారు. ‘తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో రెండు స్థానాల్లో జనసేన అభ్యర్థులు గెలిచారు. ఇది చిన్న గెలుపే అయినా మార్పునకు బలమైన సంకేతం. ఏపీకి చెందిన పార్టీ తెలంగాణలో పోటీ చేయడమేంటని కొందరు విమర్శించినా.. జనసైనికులే వారి మాటల్ని తిప్పికొట్టారు. బాధ్యతాయుతమైన యువతను నాయకత్వం దిశగా తీసుకెళ్లడమే మా లక్ష్యం. అందులోభాగంగానే మున్సిపల్ ఎన్నికల్లో దివ్యాంగురాలైన నీత, చెప్పులు కుట్టుకునే సత్యనగేశ్, అంధుడైన కల్యాణ్ వెంకటేశ్‌కు పోటీచేసే అవకాశం లభించింది’ అని వివరించారు.

ఉద్యమి.. సాధక్.. ప్రదాత: ‘క్రియాశీలక సభ్యుడు, వాలంటీర్ అనే పదాలు పెద్దగా నచ్చలేదు. దృఢచిత్తంతో, కార్యసాధనలో ఎదురయ్యే ఒడుదొడుకుల్ని తట్టుకుని పట్టు వదలకుండా ముందుకు కదిలేవారిని ఉద్యమి అంటారు. ఇకనుంచి సభ్యత్వం తీసుకునే వారిని ‘ఉద్యమి’ అనే గౌరవప్రదమైన పేరుతో పిలుద్దాం. క్షేత్రస్థాయిలో తన పరిధిలోని సమూహంలో ప్రేరణ కలిగించి.. పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాల పట్ల ఆకర్షితుల్ని చేసి ఉద్యమిలుగా తయారుచేసే బాధ్యత తీసుకునే వారికి ‘సాధక్’ అనే పేరు నిర్ణయించాం’ అని పవన్ కల్యాణ్ చెప్పారు. ‘జనసేన అంటే అంతులేని అభిమానం, పార్టీ సిద్ధాంతాలపై విశ్వాసం, నాయకత్వంపై నమ్మకం ఉన్నా.. ఎంతోమంది తమకున్న పరిమితుల వల్ల రాజకీయాల్లోకి క్రియాశీలకంగా రాలేకపోవచ్చు. పదవి ఆశించకుండానే... పార్టీకి అండగా నిలుస్తూ, సభ్యులకు తోడ్పాటు అందిస్తారు. ఇలాంటివారికి ‘ప్రదాత’ అనే పేరుతో సముచిత గౌరవం, గుర్తింపు ఇస్తున్నాం’ అని వివరించారు. క్రియాశీలక సభ్యత్వాన్ని ఉద్యమి మెంబర్‌షిప్‌గా ప్రకటిస్తున్నామన్నారు.

13 లక్షలకు చేరిన సభ్యత్వం: ‘2020 సంవత్సరంలో క్రియాశీలక సభ్యత్వం ప్రారంభించినప్పుడు 90వేలు నమోదు చేశాం. ఎన్నికలకు ముందు ఆ సంఖ్య ఆరు లక్షలకు చేరింది. ఎన్నికల తర్వాత 12.98 లక్షల సభ్యత్వాలు నమోదు చేశాం. క్షేత్రస్థాయిలో కార్యకర్తలు పడుతున్న కష్టాన్ని గుర్తించేలా.. స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు అవకాశాలు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. కూటమిలో ప్రధాన భాగస్వామ్య పక్షంగా.. ప్రభుత్వ కార్యక్రమాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీశ్రేణులు కృషిచేయాలి’ అని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గత సభ్యత్వ నమోదులో అత్యధిక సభ్యత్వాలు చేర్చినవారితో పవన్ కల్యాణ్ కొద్దిసేపు మాట్లాడారు. పేరుపేరునా పలకరిస్తూ స్వయంగా అల్పాహారం వడ్డించారు. కార్యక్రమంలో శాసనమండలిలో ప్రభుత్వ విప్ పి.హరిప్రసాద్, జనసేన ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ కల్యాణం శివ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# “హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ..?“

మొదటి పేజి తరువాయి

బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఘన స్వాగతం పలికారు. సచివాలయం మొదటి బ్లాకు వద్ద చంద్రబాబును చూడగానే బిల్ గేట్స్ స్నేహపూర్వకంగా ముందుకు వచ్చి ఆయన్ను పలకరించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. అంతకుముందు, గన్నవరం విమానాశ్రయం చేరుకున్న బిల్ గేట్స్‌కు రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్, మంత్రులు అచ్చెన్నాయుడు, అనిత, సత్యకుమార్‌లతో పాటు కృష్ణా జిల్లా కలెక్టర్, ఎస్పీ ఘనంగా స్వాగతం పలికారు. సచివాలయానికి చేరుకున్న అనంతరం చంద్రబాబు తన మంత్రివర్గ సహచరులను, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ను బిల్ గేట్స్‌కు పరిచయం చేశారు.

టెక్నాలజీతో పాలనపై బిల్ గేట్స్ ప్రశంసలు

సమావేశానికి ముందు సీఎం చంద్రబాబుతో కలిసి బిల్ గేట్స్ సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీఎస్) కేంద్రాన్ని సందర్శించారు. పాలనలో టెక్నాలజీని వినియోగిస్తున్న తీరును చూసి ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. డేటా లేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్స్ వంటి వినూత్న విధానాల ద్వారా పౌర సేవలను వేగంగా అందిస్తున్న తీరును చంద్రబాబు ఆయనకు వివరించారు. ముఖ్యంగా, బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో భూ రికార్డులను భద్రపరచడం, ట్యాక్స్ కలెక్షన్ ప్రక్రియ అద్భుతంగా ఉన్నాయని బిల్ గేట్స్ ప్రశంసించారు. తమ ఫౌండేషన్ సహకారంతో చిత్తూరు జిల్లా కుప్పంలో నడుస్తున్న ‘సంజీవని‘ ప్రాజెక్టు పనితీరును అడిగి తెలుసుకుని, “దట్స్ నైస్“ అంటూ అభినందించారు. ఏఐ వినియోగంతో ప్రజారోగ్య సేవలను మెరుగుపరుస్తున్నామని సీఎం చెప్పగా, “గ్రేట్“ అంటూ కితాబిచ్చారు. ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ ప్రణాళికలో 30 శాతం పచ్చదనం, జల వనరులకు కేటాయించడం బాగుందని, ఇది “గ్రేట్ వర్క్“ అని కొనియాడారు.

స్వర్ణాంధ్ర విజన్ 2047.. వ్యూహాత్మక భాగస్వామ్యం

అనంతరం మంత్రులు, ఉన్నతాధికారులతో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ‘స్వర్ణాంధ్ర విజన్ 2047‘పై బిల్ గేట్స్‌కు ప్రజెంటేషన్ ఇచ్చారు. 1997లో తాను తొలిసారి బిల్ గేట్స్‌ను కలిసినప్పటి నుంచి తమ మధ్య ఉన్న అనుబంధాన్ని, ఆయన సహకారంతో హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు జరిగిన విధానాన్ని గుర్తు చేసుకున్నారు. “నాడు మైక్రోసాఫ్ట్ రాకతో హైదరాబాద్ ఐటీ రంగంలో మేటిగా నిలిచింది. ఇప్పుడు అదే స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్‌లో సంపద సృష్టి జరగాల్సి ఉంది. బిల్ గేట్స్ సహకారంతో వ్యవసాయం, ప్రజారోగ్యం, టెక్నాలజీ రంగాల్లో మెరుగైన ఫలితాలు సాధిస్తాం“ అని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. డేటా-ఏఐ సిటీగా విశాఖ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా కాకినాడ, డ్రోన్ సిటీగా ఓర్వకల్లు వంటి నగరాలను అభివృద్ధి చేసే ప్రణాళికలను వివరించారు. విద్య, వైద్య రంగాల్లో సాంకేతికతను జోడించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. బిల్ గేట్స్ పర్యటన చారిత్రాత్మకమని, ఇది రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేస్తుందని సీఎం అన్నారు.

### బిల్ గేట్స్‌తో మళ్లీ సమావేశం కావడంపై
## సీఎం చంద్రబాబు స్పందన

మొదటి పేజి తరువాయి

అమరావతిలోని సచివాలయంలో జరిగిన ఈ కీలక సమావేశంలో ‘స్వర్ణాంధ్ర 2047‘ విజన్‌పై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులు కూడా ఈ భేటీలో పాల్గొని, రాష్ట్ర ప్రాధాన్యతా రంగాలపై బిల్ గేట్స్‌కు వివరించారు. ఈ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా ద్వారా స్పందించారు. 1997లో తాను తొలిసారి బిల్ గేట్స్‌ను కలిసి ఐటీ రంగానికి సంబంధించిన తన విజన్‌ను పంచుకున్న విషయాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. “1997లో నేను తొలిసారి మిస్టర్ బిల్ గేట్స్‌ను కలిశాను. అప్పుడు ఆయనకు నా ఐటీ విజన్‌ను వివరించాను. ఆ రోజు ఒక టెక్నాలజీ ఎకోసిస్టమ్‌ను నిర్మించడంపై మా మధ్య మొదలైన సంభాషణ, ఇప్పుడు ఒక విస్తృత లక్ష్యంగా రూపాంతరం చెందింది. వినూత్న ఆవిష్కరణలను ఉపయోగించి పాలనలో మార్పులు తీసుకురావడం, ప్రజల జీవితాలను పెద్ద ఎత్తున మెరుగుపరచడమే ఆ లక్ష్యం. అమరావతి సచివాలయంలో ఆయనతో మరోసారి భేటీ అయ్యాను. ఈ సందర్భంగా, నా స్వర్ణాంధ్ర 2047 విజన్‌ను ఆయన ముందు ఉంచాను. ఈ సమావేశంలో మా మంత్రులు, కార్యదర్శులు కూడా పాలుపంచుకుని ఆయనతో సంభాషించారు. మా ప్రభుత్వ ప్రాధాన్యతా రంగాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించాం. రాష్ట్ర ప్రజలకు సాధికారత కల్పించి, వారి జీవన ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి ఏయే మార్గాల్లో పనిచేయవచ్చో అన్వేషించాం. ఆనాటి మా సంభాషణ నేటి మా విస్తృత లక్ష్యాలకు పునాది వేయడం సంతోషంగా ఉంది“ అని చంద్రబాబు తన ట్వీట్ లో పేర్కొన్నారు.

### ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు
# రేవంత్ సర్కార్ సై..?

మొదటి పేజి తరువాయి

రాజకీయ వ్యూహాలపై ముఖ్యమంత్రి మంత్రులతో సుదీర్ఘంగా చర్చించారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన రేవంత్.. హంగ్ వచ్చిన స్థానాలపై ఫోకస్ పెట్టాలని మంత్రులకు సూచించారు. మేయర్, ఛైర్మన్ ఎన్నికల నాటికి ఎక్స్ అఫిషియో ఓట్ల వినియోగం ద్వారా అన్ని మున్సిపాలిటీలపై హస్తం జెండా ఎగురవేయాలని మంత్రులకు బాధ్యతలు అప్పగించారు. కొన్ని చోట్ల ఆశించిన ఫలితాలు రాకపోవడానికి గల కారణాలను విశ్లేషించారు. అంతేకాకుండా ఈ సమావేశంలో ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, రైతులకు ఇచ్చే ఆర్థిక సాయంపై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం.

### స్థానిక పోరుకు సై?

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో అదే ఊపును కొనసాగించాలని సీఎం భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను తక్షణమే నిర్వహిస్తే ఎలా ఉంటుందనే అంశంపై మంత్రుల అభిప్రాయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పార్టీ పట్టును మరింత బలోపేతం చేసేందుకు ఇదే సరైన సమయమని సీఎం భావిస్తున్నట్లు తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో రాజకీయ పరిస్థితులు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నాయని, ఏమాత్రం ఆలస్యం చేయకుండా నోటిఫికేషన్ ఇచ్చే దిశగా అడుగులు వేయాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు సమాచారం.

రైతులకు తీపి కబురు

ఈ సమావేశంలో రైతు భరోసాపై మంత్రులతో రేవంత్ చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రైతు భరోసా నిధులను ఈనెల 17న విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించిన నిధుల సర్దుబాటు, లబ్ధిదారుల ఎంపికపై సీఎం అధికారులకు, మంత్రులకు దిశానిర్దేశం చేశారు. మున్సిపల్ ఎన్నికల విజయం తర్వాత రైతులకు ఈ ఆర్థిక సాయం అందించడం ద్వారా గ్రామీణ ఓటర్లలో మరింత విశ్వాసం నింపవచ్చని ప్రభుత్వం యోచిస్తోంది.

# ఉండవల్లిలో అరటితోటను సందర్శించిన బిల్ గేట్స్...

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా వ్యవసాయ రంగంలో ఏపీ ప్రభుత్వం వినియోగిస్తున్న ఆధునిక టెక్నాలజీని, దాని పనితీరును సీఎం చంద్రబాబు ఆయనకు వివరించారు. ఉండవల్లికి విచ్చేసిన బిల్ గేట్స్‌కు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం, వ్యవసాయంలో డ్రోన్ల వినియోగాన్ని ప్రదర్శించి చూపించారు. అరటి తోటలో డ్రోన్ల సహాయంతో మందులు పిచికారీ చేసే విధానాన్ని బిల్ గేట్స్ ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, తమ రైతులు సంప్రదాయాలను గౌరవిస్తూనే టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ముందున్నారని, ఇది తనకు ఎంతో గర్వంగా ఉందని అన్నారు. “ఈ విషయాన్నే ఇవాళ ఉండవల్లిలో మిస్టర్ గేట్స్‌తో పంచుకున్నాం. పంటలు, మార్కెట్ ధరలు, నేల స్వభావం ఆధారంగా కృత్రిమ మేధ (ఏఐ) ద్వారా రైతులకు కచ్చితమైన సలహాలు అందిస్తున్నాం. రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయాన్ని, సుస్థిర వ్యవసాయ పద్ధతులను కూడా చురుకుగా ప్రోత్సహిస్తున్నాం“ అని చంద్రబాబు వివరించారు. ఈ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు అక్కడి రైతులను అభినందించారు.

## నల్గొండను దేశం గర్వించేలా తీర్చిదిద్దడమే నా లక్ష్యం: కోమటిరెడ్డి

మొదటి పేజి తరువాయి

నూతన మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లకు ఆయన అభినందనలు తెలిపారు. నల్గొండ తన జన్మభూమి అని కోమటిరెడ్డి అన్నారు. నల్గొండలోని ప్రతి గల్లీ తన గుండెచప్పుడు అని చెప్పారు. ఈరోజు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ప్రమాణస్వీకారం చేస్తుంటే... తన మనసు ఎంతో గర్వంతో నిండిపోయిందని అన్నారు. నల్గొండను దేశం గర్వించేలా క్లీన్ అండ్ గ్రీన్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని చెప్పారు. “రాజకీయాలకు తావు లేకుండా, మేము ఓడిపోయిన డివిజన్లలో కూడా అభివృద్ధిని కొనసాగిస్తాం. ప్రతి పేదవాడి ఇంటికి సంక్షేమం, ప్రతి వీధికి ఆధునిక వసతులు చేరేలా చూడడమే నా బాధ్యత” అని మంత్రి ప్రకటించారు. “నాటి ఫ్లోరోసిస్ వ్యతిరేక పోరాటం నుంచి నేటి స్మార్ట్ సిటీ నిర్మాణం వరకు... మీ కోమటిరెడ్డి ఎప్పుడూ మీ తోడుగానే ఉంటాడు. మనందరం కలిసి నవ నల్గొండను నిర్మిద్దాం” అని పిలుపునిచ్చారు.

### తిరుమల శ్రీవారి మే నెల దర్శన కోటా..
## తేదీల వారీగా పూర్తి షెడ్యూల్ ఇదే!

తిరుపతి: తిరుమల శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక ప్రకటన చేసింది. 2026 మే నెలకు సంబంధించిన వివిధ దర్శనాలు, ఆర్జిత సేవలు, గదుల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేసేందుకు తేదీల వారీగా షెడ్యూల్‌ను ప్రకటించింది. భక్తులు ఈ తేదీలను గమనించి టికెట్లు బుక్ చేసుకోవాలని సూచించింది.

తేదీల వారీగా కోటా విడుదల వివరాలు:

ఫిబ్రవరి 18: సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన వంటి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన ఎలక్ట్రానిక్ డిప్ ప్రక్రియ ఫిబ్రవరి 18న ఉదయం 10 గంటలకు మొదలవుతుంది. భక్తులు ఫిబ్రవరి 20 ఉదయం 10 గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. డిప్‌లో టికెట్లు పొందిన వారు ఫిబ్రవరి 22 మధ్యాహ్నం 12 గంటలలోపు డబ్బులు చెల్లించి, టికెట్లను ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది.

ఫిబ్రవరి 21: కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్ల కోటాను అందుబాటులోకి తేనున్నారు.

ఫిబ్రవరి 23: ఈ రోజున మూడు వేర్వేరు కోటాలను విడుదల చేయనున్నారు. ఉదయం 10 గంటలకు అంగ ప్రదక్షిణ టోకెన్లు, ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్లు, మధ్యాహ్నం 3 గంటలకు వృద్ధులు, దివ్యాంగుల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.

ఫిబ్రవరి 24: భక్తులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల కోటాను ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలలో గదుల బుకింగ్ కోటాను అందుబాటులో ఉంచుతారు.

ఫిబ్రవరి 27: ఏప్రిల్ నెలకు సంబంధించిన శ్రీవారి సేవ, పరకామణి సేవ కోటాను మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేయనున్నట్లు టీటీడీ తెలిపింది. భక్తులు తమకు కావాల్సిన సేవలు, దర్శన టికెట్లను టీటీడీ అధికారిక వెబ్‌సైట్ ttdevasthanams.ap.gov.in ద్వారా మాత్రమే బుక్ చేసుకోవాలని అధికారులు సూచించారు.

### తెలంగాణలోని 7 కార్పొరేషన్‌లలో...
## మేయర్, డిప్యూటీ మేయర్‌లు వీరే

హైదరాబాద్: తెలంగాణలో ఏడు కార్పొరేషన్‌లలో మేయర్, డిప్యూటీ మేయర్‌ల ఎన్నిక ప్రక్రియ ముగిసింది. కాంగ్రెస్ పార్టీ ఐదు స్థానాలను గెలుచుకోగా, బీజేపీ కరీంనగర్ మేయర్ పదవిని కైవసం చేసుకుంది. కొత్తగూడెంలో కాంగ్రెస్, సీపీఐ పార్టీలకు సమానంగా సీట్లు రావడంతో రెండు పార్టీలు అవగాహన కుదుర్చుకున్నాయి. మొదటి రెండున్నరేళ్లు మేయర్ పదవి సీపీఐకి, డిప్యూటీ మేయర్ పదవి కాంగ్రెస్‌కు ఇవ్వాలని నిర్ణయించాయి. కాంగ్రెస్ పార్టీ మజ్లిస్ పార్టీ సహకారంతో నిజామాబాద్ మేయర్ పదవిని దక్కించుకుంది. మొదటి నుంచి ఉత్కంఠ రేపిన కరీంనగర్ మేయర్ పదవి బీజేపీకి దక్కింది. కొత్తగూడెంలో కాంగ్రెస్, సీపీఐ పార్టీలు 22 స్థానాల చొప్పున గెలిచాయి. ఇక్కడ బీఆర్ఎస్ 8 సీట్లు గెలుచుకుంది. సీపీఐకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బేషరతుగా మద్దతు ప్రకటించినప్పటికీ, సీపీఐ మాత్రం రొటేషన్ పద్ధతిలో మిత్రపక్షం కాంగ్రెస్ పార్టీతో నడిచేందుకు మొగ్గు చూపింది.

కార్పొరేషన్‌లలో మేయర్, డిప్యూటీ మేయర్‌లు వీరే

1. కరీంనగర్ కార్పొరేషన్ - మేయర్: కొలగాని శ్రీనివాస్ (బీజేపీ), డిప్యూటీ మేయర్: సునీల్ రావు (బీజేపీ). 2. నిజామాబాద్ కార్పొరేషన్ - మేయర్: ఉమారాణి (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: సల్మా తహసీన్ (మజ్లిస్) 3. రామగుండం కార్పొరేషన్ - మేయర్: మహంకాళి స్వామి (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: పాతిపెల్లి ఎల్లయ్య (కాంగ్రెస్) 4. కొత్తగూడెం కార్పొరేషన్ - మేయర్: మూడ్ గణేశ్ (సీపీఐ), డిప్యూటీ మేయర్: సిరిపురపు లలిత కుమారి (కాంగ్రెస్) 5. నల్గొండ కార్పొరేషన్ - మేయర్: బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: మహమ్మద్ అష్రఫ్ అలీ అమర్ 6. మహబూబ్‌నగర్ కార్పొరేషన్ - మేయర్: గుమల్ మమత (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: సురేందర్ రెడ్డి (కాంగ్రెస్), 7. మంచిర్యాల కార్పొరేషన్ - మేయర్: మధుకర్ (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: రమ్య మహేశ్ (కాంగ్రెస్).

## పదవులపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

మునుగోడు: మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పదవులు శాశ్వతం కాదని, తన నియోజకవర్గం అభివృద్ధి తనకు ముఖ్యమని ఆయన అన్నారు. తనకు పదవులు ఇవ్వకపోయినా పర్వాలేదని మునుగోడు నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తే చాలని అన్నారు. కాగా, రాజగోపాల్ రెడ్డి ఇటీవలి వరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకున్న విషయం తెలిసిందే. తనకు మంత్రి పదవి ఇవ్వాలని, ఆ హామీతోనే తాను పార్టీలోకి వచ్చానని ఆయన ఇటీవల వెల్లడించారు. తనకు మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని లేదంటే ముఖ్యమంత్రి పదవి కోసం ప్రయత్నిస్తానని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మళ్లీ అడగబోనని, కానీ తనకూ ఒకరోజు వస్తుందని, ఆ రోజు లాక్కుంటానని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి ఒక్కరే కష్టపడితే కాంగ్రెస్ అధికారంలోకి రాలేదని, పార్టీలోని వారంతా శ్రమించారని అన్నారు. అయితే, మున్సిపల్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

## 18 నుంచి యాదగిరీశుడి బ్రహ్మోత్సవాలు

యాదగిరిగుట్ట: ఈ నెల 18వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో భవానీ శంకర్ వెల్లడించారు. యాదగిరికొండపైన ప్రధాన కార్యా లయంలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నర్సింహమూర్తి, ప్రధా నార్చకులు కాండూరి వెంకటాచార్య లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 11 రోజుల పాటు వార్షిక బ్రహ్మోత్సవాలు యాదగిరీశుడి క్షేత్రంలో కొనసాగుతా యన్నారు. 18న ఉదయం విష్వక్సేన ఆరాధన, స్వస్తి వాచనం, రాత్రి అంకురార్పణతో ఉత్సవాలను అర్చకులు పాంచ రాత్ర ఆగ మశాస్త్రా నుసారంగా ప్రారంభిస్తారని పేర్కొన్నారు. 20న ఉద యం 9గంటలకు మత్స్యాలంకారంతో అలంకార సేవలు ప్రారంభం అవుతాయని తెలిపారు. 24న రాత్రి 8 నుంచి 8.45 గంటల వరకు ఆలయ తూర్పు మాడ వీధిలో శ్రీస్వామి అమ్మవార్లకు ఎదు ర్కోలు ఉత్సవం జరుగుతుందన్నారు. 25న రాత్రి శ్రీస్వామి అమ్మ వార్ల తిరుకల్యాణ మహోత్సవం ఆలయ ఉత్తర మాడ వీధిలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 26న దివ్య విమాన రథోత్సవం రాత్రి 7.30 గంటలకు ప్రారంభమవు తుందన్నారు. 27న విష్ణు పుష్కరిణిలో చక్రతీర్థ స్నానం, 28న ఉదయం 10గంటలకు అష్టో త్తర శత ఘటాభిషేకం, రాత్రి శృంగార డోలోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయని చెప్పారు. 100 మంది యజ్ఞాచార్యులు, పారాయ ణీకులు, రుత్వికులు ఉత్సవాల్లో పాల్గొంటారన్నారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం మధ్యాహ్నం 2 నుంచి 3.30 గంటల వరకు ఆలయ సంప్రోక్షణ నేపథ్యంలో దర్శనాలు కొంత సమయం నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. భక్త దంపతులు పాల్గొనేందుకు రూ. 20వేల రుసుము చెల్లిస్తే అన్ని సేవల్లో పాల్గొనే అవకాశంతో పాటు అంతరాలయ దర్శనం, అభిషేకం లడ్డూ, కనుమ, శ్రీస్వా మి శెల్లా ఇస్తామన్నారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, దేవస్థానం ఆధ్వర్యంలో సంగీత, సాహిత్య కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. సుమారు రూ.2 కోట్ల అంచనా వ్యయంతో బ్రహ్మోత్సవాల నిర్వహణకు ముందుకు వెళ్తున్నామని ఈవో వెల్లడించారు.

## ప్రజల జీవితాల్లో ఆర్టీజీఎస్ మార్పు తీసుకొస్తోంది

ఉండవల్లి: మానవజీవనాన్ని మెరుగుపరిచేందుకు సేవ చేయాలన్నదే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు. పరిపాలనలో వేగాన్ని, వ్యాపార సౌలభ్యాన్ని ఆర్టీజీఎస్ అందిస్తోందని చెప్పారు. ప్రత్యక్షంగా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తోందని చెప్పారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. “ 1990లో బిల్ గేట్స్‌ను కలిసినప్పుడు సాంకేతికత ద్వారా పౌరసాధికారత సాధ్యమనే స్ఫూర్తి వచ్చింది. నాటి ఆలోచనలే ఇవాళ టెక్నాలజీ ఆధారిత పరిపాలనకు బాటలు వేశాయి. ఆర్టీజీఎస్ ద్వారా పలు కార్యక్రమాల ప్రదర్శన సంతోషంగా ఉంది” అని చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు ఏపీ ప్రభుత్వంతో భాగస్వామ్యానికి గేట్స్ ఫౌండేషన్ చూపుతున్న నిబద్ధతకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. విద్య, ఆరోగ్యం, వ్యవసాయ రంగాల బలోపేతానికి గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యం సంతోషంగా ఉందన్నారు. సమగ్ర స్థిర అభివృద్ధి కోసం ఫౌండేషన్ సహకారానికి రాష్ట్ర ప్రభుత్వం ఎదురు చూస్తోందని పవన్ తెలిపారు. సీఎం చంద్రబాబుతో కలిసి బిల్ గేట్స్‌కు ఆత్మీయ స్వాగతం పలకడం ఆనందంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వచ్చిన గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ బిల్‌గేట్స్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి సచివాలయంలోని రియల్‌టైమ్ గవర్నెన్స్ కమాండ్ సెంటర్‌ను సోమవారం సందర్శించిన సంగతి తెలిసిందే. ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని ఆయన పరిశీలించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని వేగంగా అందిస్తున్న తీరు, ఫలితాలను గేట్స్‌కు ఈ సందర్భంగా చంద్రబాబు వివరించారు.

### ఈ విషయంలో నాటి సింగపూర్ ప్రధాని మాత్రమే
## చంద్రబాబుకు కొంత చేరువలో ఉండేవారు: బిల్ గేట్స్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణంలో సరికొత్త అధ్యాయానికి తెరలేచింది. రాష్ట్ర ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంతో నవ్యాంధ్రకు కొత్త దశ-దిశ లభిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజా సాధికారత, సంపద సృష్టి లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ సోమవారం అమరావతిలో పర్యటించారు. ఈ సందర్భంగా సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, ఉన్నతాధికారులతో ఆయన సమావేశమయ్యారు. బిల్ గేట్స్ రాకను చారిత్రాత్మకమని అభివర్ణించిన సీఎం, ఈ భాగస్వామ్యం రాష్ట్ర ప్రజల సాధికారతకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. 1997లో తొలిసారి బిల్ గేట్స్‌ను కలిసి హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కేంద్రం ఏర్పాటు ఆవశ్యకతను వివరించిన నాటి నుంచి తమ మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో 2047 నాటికి రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్‌వన్‌గా నిలుపుతామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాట్లాడిన బిల్ గేట్స్, భారత డిజిటల్ విప్లవంలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. తాను తొలిసారి చంద్రబాబును కలిసినప్పుడే ఆయన ఆలోచనల్లోని ముందుచూపును గ్రహించానని వెల్లడించారు. ఆ రోజుల్లో ఈ విషయంలో నాటి సింగపూర్ ప్రధాని మాత్రమే చంద్రబాబుకు కొంత సమీపంలో ఉండేవారని వ్యాఖ్యానించారు. అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా వ్యవసాయంలో ఏఐని ఈ స్థాయిలో వినియోగించడం లేదని, కానీ ఆంధ్రప్రదేశ్ ఈ విషయంలో ముందుండటం గొప్ప పరిణామమని అభినందించారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి.. వైస్ చైర్మన్ గా రాగం శెట్టి సత్యనారాయణ..

కాంగ్రెస్ కే దక్కిన చైర్ పర్సన్,వైస్ చైర్మన్...







మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపల్ కౌన్సిల్ చైర్ పర్సన్ గా 7వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కౌన్సిలర్ గా గెలుపొందిన దావ స్వాతి సోమవారం ప్రమాణస్వీకారం చేశారు.బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్,బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ల సమక్షంలో ఆమె ప్రమాణస్వీకారం చేసి చైర్ పర్సన్ గా పదవి స్వీకరించారు.చైర్ పర్సన్ గా ఆమెకు 20మంది కౌన్సిలర్లు చేతులెత్తి ఓటు వేశారు.అదేవిధంగా వైస్ ఛైర్మన్ గా17వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన రాగంశెట్టి సత్యనారాయణ ను ఎన్నుకున్నారు.ఈనెల11న జరిగిన మున్సిపల్ ఎన్నికలలో కౌన్సిలర్ అభ్యర్థిగా గెలుపొందిన కాంగ్రెస్ బిఆర్ఎస్ కౌన్సిలర్లను ఎవరికి వారే పార్టీ వారిగా క్యాంపులకు తరలించారు.5గురు స్వతంత్ర అభ్యర్థులుగా గెలుపొందిన సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పదవి ఎవరిని వరుస్తుందోనని ఎంతో ఉత్కంఠగా ఎదురుచూసిన బెల్లంపల్లి మున్సిపల్ ప్రజలు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు చైర్ పర్సన్,వైస్ చైర్మన్ గా తమ నాయకులు ఎన్నికవడంతో పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చారు.

# పేట పుర పట్టపురాణి కొండా శ్వేత సత్యయాదవ్

వైస్ చైర్ పర్సన్ మంజుల జి ఆర్ రెడ్డి



నారాయణపేట ఫిబ్రవరి 16(లోకల్ గైడ్)నారాయణపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా కొండా శ్వేత సత్యయాదవ్ ఎన్నికయ్యారు. వైస్ చైర్ పర్సన్ గా మంజుల జి ఆర్ రెడ్డి ఎన్నికయ్యారు.ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు సోమవారం మున్సిపాలిటీ చైర్మన్ , వైస్ చైర్మన్ ఎన్నిక ప్రత్యేక అధికారి రామ్ చందర్ నాయక్ నిర్వహించారు.చైర్ పర్సన్ గా ఎన్నికైన కొండా శ్వేతా సత్య యాదవ్ తో ప్రమాణ స్వీకారం చేయించారు.నారాయణ పేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ అభ్యర్థిగా బీజేపీ నుంచి కొండా శ్వేతా సత్య యాదవ్ ను 5 వ వార్డు కౌన్సిలర్ రాఘవేంద్ర ప్రతిపాదించగా. 1వ వార్డు కౌన్సిలర్ సత్య రఘుపాల్ బల పరిచారు. కాంగ్రెస్ నుంచి 9వ వార్డు కౌన్సిలర్ మహేశ్ . 20 వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ శ్వేతను చైర్ పర్సన్ అభ్యర్థి గా ప్రతి పాదించగ, 18 వ కౌన్సిలర్ గొల్ల రవి తేజ్ బలపర్చారు.అనంతరం జరిగిన ఓటింగ్ లో బీజేపీ చైర్ పర్సన్ అభ్యర్థి కొండా శ్వేతా సత్య యాదవ్ ను ఎంపీ డీకే అరుణ ఎక్స్ ఆఫీసియో సభ్యురాలితో పాటు మిగతా 11 మంది బీజేపీ కౌన్సిలర్లతో పాటు పదో వార్డు స్వతంత్ర కౌన్సిలర్ తో కలిపి మొత్తం 13 మంది చేతులెత్తి ఓటు వేశారు. కాంగ్రె స్ నుంచి ఎక్స్ ఆఫీసియో సభ్యురాలు ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, మిగతా కాంగ్రెస్ కౌన్సిలరు 7 మంది, ఇద్దరు ఎం.ఐ.ఎం. ఒక ఏ.ఐ.ఎఫ్.బి. కౌన్సిలర్ తో కలిపి మొత్తం 11 మంది చేతులెత్తి ఓటు వేశారు.దాంతో ఎన్నికల ప్రత్యేక అధికారి రామ్ చందర్ నాయక్ 13 మంది ఓట్లతో బీజేపీ అభ్యర్థి కొండా శ్వేతా సత్య యాదవ్ ను చైర్ పర్సన్ గా ఎన్నికైనట్లు అధికారికంగా ప్రకటించారు.అనంతరం నిర్వహించిన వైస్



చైర్మన్ ఎన్నికలో కాంగ్రెస్ నుంచి 11వ వార్డు కౌన్సిలర్ భాగ్య వతినిని 9 వ వార్డు కౌన్సిలర్ మహేష్ ప్రతిపాదించగా18 వ వార్డు కౌన్సిలర్ రవితేజ బల పరిచారు.అలాగే బిజెపి నుంచి వైస్ చైర్మన్ కోసం బిజెపి నుంచి 6 వవార్డు కౌన్సిలర్ ను 1వ వార్డు కౌన్సిలర్ సత్య రఘుపాల్ ప్రతిపాదించగా 5వ వార్డు కౌన్సిలర్ రాఘవేంద్ర బలపరిచారు.ఓటింగ్ నిర్వహించగ మజ్లిస్ తటస్థంగా ఉండడంతో బాగ్యవతికి 8 ఓట్లు రాగా బిజెపి 6 వవార్డు కౌన్సిలర్ మంజులకు ఎంపీ ఓటు తో కలిపి 13 ఓట్లు వచ్చాయి.దాంతోమంజుల ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రామ్ చందర్ నాయక్ ప్రకటించారు.

# మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా చిలుకూరి సుధా వైస్ చైర్మన్ గా గుడిపాటి శిరీష ప్రమాణ స్వీకారం.





మిర్యాలగూడ ఫిబ్రవరి 16 (లోకల్ గైడ్ తెలంగాణ ) మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయం నందు సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ సమక్షంలో మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా,వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష కౌన్సిలర్స్ అందరూ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ఇతర అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా దేవులపల్లి రంగారావు పుట్టినరోజు వేడుకలు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 16. (లోకల్ గైడ్ ).తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమైక్యరాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవులపల్లి రంగారావు పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు ఘనంగా సత్కరించారు.ఎల్ బి నగర్ లో ఒక ఫంక్షన్ హాల్ లో దేవులపల్లి రంగారావు రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య 62వ సంవత్సరం దాటి 63వ సంవత్సరంలో అడిగిడుతున్న సందర్భంగా తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు తన కార్యవర్గంతో కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి వారికి శతమానం ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని కోరారు, తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర ఉప కోశాధికారి గూడ రాజేశ్వరరావు, సహాయ కార్యదర్శి దేవులపల్లి అశోక్ కుమార్, ప్రచార కార్యదర్శి గుడా జయరాం, రాష్ట్ర ఈసీ మెంబర్, చకిలంనరసింహారావు, అనివార్య కారణాలవల్ల రాలేకపోయినా రాష్ట్ర సభ్యులు ఫోను ద్వారా తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరి లక్ష్మీ నరసింహారావు, కానాల శ్యాంసుందర్రావు, ఊరే ప్రసాదరావు, అవ్వా లక్ష్మీనరసింహారావు వింజమూరు సుధాకర్ విష్ణుదాస్ గోపాల్ రావు, కరకంబట్ల రామారావుతదితర సంఘ నాయకులు చర వాణిలో శుభాకాంక్షలు తెలిపినందుకు వారందరికీ దేవులపల్లి రంగారావు ఎల్లవేళలా మీ అందరి ఆదరాభిమానాలు నాపై ఉండాలని నమస్సుమాంజలు తెలియజేస్త తనకు జరిగిన ఈ సత్కారానికి జీవితాంతం గుర్తు పెట్టుకుంటానని అన్నారు.

# కొలువుదీరిన పురపాలక పాలకులు నూతన మేయర్, చైర్మన్లకు మంత్రి పొంగులేటి శుభాకాంక్షలు




(ఖమ్మం: లోకల్ గైడ్)ఖమ్మం : ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలకు నూతనంగా ఎన్నికైన మేయర్, చైర్మన్లతో పాటు, డిప్యూటీ మేయర్, వైస్ చైర్మన్లు , నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఈ నూతన సారథులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పట్టణాల అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు.కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ తొలి మేయర్గా బాధ్యతలు చేపట్టిన మూడ్ గణేష్ (సీపీఐ), డిప్యూటీ మేయర్గా ఎన్నికైన సిరిపురపు లలిత (కాంగ్రెస్)లకు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. వీరితో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లను ఆయన అభినందించారు. మధిర మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కోట ధనమూర్తి, సత్తుపల్లి చైర్మన్ రెహానా బేగం, వైస్ చైర్మన్ బొంతు సుమలత, వైరా చైర్మన్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, అశ్వారావుపేట చైర్మన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, ఏదులాపురం చైర్మన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరిలకు మంత్రి పొంగులేటి శుభాకాంక్షలు తెలుపుతూ.. వారంతా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆదర్శవంతమైన పాలన అందించాలని సూచించారు.పట్టణాల్లోని ప్రతి వార్డు, డివిజన్ అభివృద్ధి చెందాలంటే కౌన్సిలర్లు, కార్పొరేటర్లతో కూడిన పూర్తి పాలకవర్గం పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వార్డులు, డివిజన్లలోని మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నూతన పాలకవర్గాలు పనిచేయాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పట్టణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.

# నూతనంగా ఎన్నోకొబడిన షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ గా అగ్గనూరు బస్వం అప్ప



వైస్ చైర్మన్ గా అందే మోహన్

శుభాకాంక్షలు తెలిపిన కేశంపేట మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి

లోకల్ గైడ్ కేశంపేట :షాద్ నగర్ మున్సిపాలిటీ లొ కొత్తగా నియమితులైన అగ్గనూరు బస్వమ్ అప్ప చైర్మన్ గా నూతనంగా, వైస్ చైర్మన్ అందే మోహన్ మరియు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్స్ కి శుభాకాంక్షలు తెలియజేసిన కేశంపేట మాజీ జడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి.

# మున్సిపల్ చైర్మన్ / వైస్ చైర్మన్ ఎన్నికల బందోబస్త్ ప్రక్రియను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ .

నల్లగొండ జిల్లాలో ప్రశాంతం వాతావరణంలో ముగిసిన మున్సిపల్ చైర్మెన్/వైస్ చైర్మన్ ల ఎన్నికల ప్రక్రియ..



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 16.( లోకల్ గైడ్ )నల్లగొండ జిల్లాలో మున్సిపల్ కార్పొరేషన్తో పాటు ఆరు మున్సిపాలిటీలలో నిర్వహించిన మేయర్/డిప్యూటీ మేయర్,చైర్మన్/వైస్ చైర్మన్ ల ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.ఈ ఎన్నికల సందర్భంగా ప్రజాస్వామ్య రాజ్యాంగబద్ధ ప్రక్రియను కాపాడేందుకు పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రతి దశలోనూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు.నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్తో పాటు జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల కార్యాలయాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్త్ ఏర్పాటు చేసి,అభ్యర్థులు ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా భద్రతా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.చట్టవిరుద్ధంగా గుంపులు గుమికూడడం, నినాదాలు చేయడం, ఉద్రిక్తతలకు దారితీసే చర్యలను పూర్తిగా నిషేధించి శాంతి భద్రతలను కాపాడినట్లు వివరించారు.ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం కూడా పరిస్థితులను సమీక్షిస్తూ ఎటువంటి శాంతి భంగం కలగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని ఎస్పీ శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసే ఈ ఎన్నికల ప్రక్రియలో సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం, ప్రజలకు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.

# మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గాబాధ్యతలు చేపట్టిన.

చిలుకూరి సుధా బాలుకి

అభినందనలు తెలియజేసిన బీసీ జేఏసీ నాయకులు

జనరల్ స్థానంలో బిసిని చైర్మన్ గా ఎన్నుకున్నందుకు.

కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు.

ఇది బీసీల విజయం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్



మిర్యాలగూడ ఫిబ్రవరి 16 (లోకల్ గైడ్ తెలంగాణ )జనరల్ స్థానమైన మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా బీసీలకు అవకాశం కల్పించినందుకు కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తెలిపారు. సోమవారం మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన చిలుకూరి సుధా బాలు ని మున్సిపల్ కార్యాలయంలో కలిసి బీసీ జేఏసీ నాయకులు అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా లింగమ్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అన్న మాటకు కట్టుబడి మిర్యాలగూడ మున్సిపాలిటీ జనరల్ మహిళకు రిజర్వ్ అయిన దానిని బీసీలకు కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి,ఎంపీ రఘువీరా రెడ్డి కి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కి,ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఇది బీసీల విజయమని లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, మేకల శ్రీనివాస్ బీసీ యువజన పట్టణ కార్యదర్శి, ధోనేటి శేఖర్, బీసీ యువజన నాయకులు,ఎస్పీ నాయుడు, రాంబాబు యాదవ్,కొత్త వెంకట్,దుర్గయ్య, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీ శ్రీ భవాని శంకరలాయం 19వ వారిసికోత్సవ వేడుకలు..



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి: శ్రీశ్రీ శ్రీ భవాని శంకరలాయం 19వ వారిసికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా ముగిశాయి. నల్లగశేడ్ల కి చెందిన బొల్లంపల్లి సత్యనారాయణ రెడ్డి మిత్ర బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారబోయిన అనిల్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలో పాల్గొని రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారినీ కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# రసాయన శాస్త్రంలో కుమారస్వామికి పీహెచ్.డీ.



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి సాదినేని కుమార స్వామి డాక్టరేట్ కు అర్హత సాధించారు. '1,2,3-ట్రయాజోల్ ఉత్పన్నాల రూపకల్పన, సంశ్లేషణ, ఔషధ మూల్యాంకనం, ఇన్-సిలికో డాకింగ్ అధ్యయనాలు' చేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శరత్ బాబు హరిదాస్యం సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. కుమారస్వామి చేసిన డాక్టోరల్ పరిశోధన, ఆశాజనకమైన యాంటీమైక్రో బయల్, క్యాన్సర్ నిరోధక సామర్థ్యంతో కూడిన నూతన ట్రయాజోల్-ఆధారిత టెట్రాజోల్, ఇమిడాజోల్ ఉత్పన్నాలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టినట్టు తెలిపారు. ఔషధ రసాయన శాస్త్రంలో కొత్త చికిత్సా అభ్యర్థులను అన్వేషించడానికి ఆయన అధ్యయనం అధునాతన డిజైన్, సంశ్లేషణ, ఔషధ-పోలిక విశ్లేషణ, ఫార్మాకోఫోర్ మోడలింగ్, మాలిక్యులర్ డాకింగ్ పద్ధతులను ఏకీకృతం చేస్తుందని వివరించారు. కుమారస్వామి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ.పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విజయం ప్రపంచ ఆరోగ్య సవాళ్లను పరిష్కరించే అధిక-ప్రభావ శాస్త్రీయ పరిశోధన, ఆవిష్కరణలకు గీతం యొక్క నిరంతర నిబద్ధతను చాటిచెబుతోందన్నారు. గీతం యొక్క విద్యా నైపుణ్యం, పరిశోధన కార్యక్రమాలకు హైదరాబాదు ఒక శక్తివంతమైన కేంద్రంగా కొనసాగుతోందని తెలిపారు.

# ప్రశాంత్ నగర్‌లో డ్రైనేజ్ సమస్య తీవ్రం

-నాలుగు ఫీట్ల పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

-వార్డు మెంబర్ రక్తపు జంగంగౌడ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కొండాపూర్ డివిజన్ పరిధిలో ఉన్న ప్రశాంత్ నగర్ కాలనీలో డ్రైనేజ్ సమస్య తీవ్రమైంది. కాలనీలో డ్రైనేజ్ పైప్‌లైన్ తరచుగా జామ్ అవుతూ ప్రతిరోజూ రోడ్డుపై మురికినీరు పారుతోంది. సంవత్సరానికి 12 నెలలు ఇదే పరిస్థితి కొనసాగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురికినీటి దుర్వాసన కారణంగా కాలనీలో నివసించడం కష్టమైపోయిందని, పిల్లలు, పెద్దలకు విషజ్వరాలు వస్తున్నాయని వారు తెలిపారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాల్సిందిగా వాటర్ వర్క్స్ టిఎంని కాలనీవాసులు కోరుతున్నారు. మెయిన్ రోడ్ నుండి ఎన్.శ్రీహరి ఇంటి నంబర్ 2-41/బా/1/1 నుండి సాయిబాబా టెంపుల్ వరకు ప్రస్తుతం ఉన్న ఒక ఫీటు పైప్‌లైన్ స్థానంలో నాలుగు ఫీట్ల పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. శ్రీరాంనగర్ ఏ బ్లాక్ కొంత భాగం, పోలీస్ క్యాంప్ 8వ బెటాలియన్, రాఘవేంద్ర కాలనీ, కొత్తగూడ విలేజ్, సఫారీ నగర్, గోపాల్ రెడ్డి నగర్, వైట్ ఫీల్డ్ తదితర ప్రాంతాల నుండి వచ్చే డ్రైనేజ్ నీరు ఇక్కడికే చేరుతుండడంతో సమస్య మరింత తీవ్రమైందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వెంటనే శాశ్వత పరిష్కారం కోసం నాలుగు ఫీట్ల పైప్‌లైన్ వేయాలని ప్రశాంత్ నగర్ కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు.

# సమిష్టిగా గెలిచాం...సమిష్టి గా అభివృద్ధి చేస్తాం

పట్టణ ప్రగతి కి పూర్తి సహకారం అందిస్తా. ఎంపి.డీకే అరుణ



నారాయణపేట ఫిబ్రవరి 16(లోకల్ గైడ్)నారాయణపేట మున్సిపాలిటీని అందరి సమిష్టి కృషితో గెలిపించుకున్నామని అదే స్పూర్తితో అభివృద్ధికి కృషి చేస్తామని పాలమూరు ఎంపీ.డి కే అరుణ అన్నారు. సోమవారం నారాయణపేట మున్సిపాలిటీ చైర్మెన్ , వైస్ చైర్మన్ ఎన్నికల్లో ఎక్స్ అఫిసియో సభ్యులుగా హాజరు అయ్యారు.చైర్మెన్, వైస్ చైర్మన్ ఎన్నికలో తన ఓటు వేసి బిజెపి అభ్యర్థులను గెలిపించుకున్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో బిజెపి నాయకత్వం మొత్తం సమిష్టిగా పని చేసి పట్టు సాధించామనివన్నారు. ఒక అభ్యర్థి రెబల్ గా పోటీ చేసి విజయం సాధించిన పార్టీకి కట్టుబడి బీజేపీలో చేరారని తెలిపారు.అది క్రమశిక్షణ గల బీజేపీకే సాధ్యమని అన్నారు.ఎందరో ఎన్నో సమీకారణాలు చేశారని మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకుంటామని చెప్పుకున్నారని అన్నారు.కానీ వారి ప్రయత్నాలు ఫలించలేదు అని అన్నారు.కానీ నారాయణపేట మున్సిపాలిటీలో కమలం వికసించిందన్నారు.ప్రజల ఆకాంక్ష మేరకు పాలన అందిస్తామని స్పష్టం చేశారు.పట్టణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి అన్ని విధాలా నిధులు తీసుకువస్తామని అభివృద్ధి సాధిస్తామని అన్నారు.గెలుపొందిన పాలకులు సేవకులుగా పని చేస్తారని అన్నారు.

# అక్షర యోధుడు ఇక ప్రజా ప్రతినిధి 7వ వార్డు విజేతగా కొల్లి రవికిరణ్ ప్రమాణ స్వీకారం!



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : అశ్వారావుపేట మున్సిపాలిటీ రాజకీయ యవనికపై ఒక యువ కెరటం ఉప్పెనలా ఎగిసింది. కలంతో ప్రజా సమస్యలపై గళమెత్తిన జర్నలిస్ట్, మాజీ ఎంపీటీసీ కొల్లి రవికిరణ్, ఇప్పుడు నేరుగా ప్రజా క్షేత్రంలో విజయం సాధించి కౌన్సిలర్‌గా అడుగుపెట్టారు. హోరాహోరీగా సాగిన 7వ వార్డు ఎన్నికల పోరులో 19 ఓట్ల స్వల్ప మెజార్టీతో ప్రత్యర్థులను చిత్తు చేసి, బిఆర్ఎస్ జెండాను రెపరెపలాడించారు. సోమవారం జరిగిన మున్సిపల్ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆయన అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ప్రజాభిమానాన్ని గెలిచి గతంలో సర్పంచ్ ఎన్నికల్లో స్వల్ప తేడాతో విజయం చేజారినప్పటికీ, రవికిరణ్ వెనకడుగు వేయలేదు. అభివృద్ధికి ఆటంకంగా మారిన శక్తులను ఎదిరించి, సామాన్య ఓటరు అండతో కారు గుర్తుపై విజయం సాధించి తన సత్తా చాటారు.ప్రమాణ స్వీకారం అనంతరం కొల్లి రవికిరణ్ మాట్లాడుతూ, తన గెలుపు 7వ వార్డు ప్రజల విజయమని ప్రకటించారు. వార్డులో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను చక్కదిద్దడం, సిసి రోడ్ల నిర్మాణం. ప్రజా సమస్యల పరిష్కారంలో 24 గంటలు అందుబాటులో ఉంటూ పారదర్శక పాలన అందించడమే ధ్యేయమని, అశ్వారావుపేట మున్సిపాలిటీలోనే 7వ వార్డును మోడల్ వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. జర్నలిస్టుగా ఎందరో సమస్యలను వెలుగులోకి తెచ్చిన రవికిరణ్, ఇప్పుడు కౌన్సిలర్‌గా బాధ్యతలు చేపట్టడంపై అశ్వారావుపేట యువత, పాత్రికేయ లోకం హర్షం వ్యక్తం చేస్తోంది. ప్రమాణ స్వీకార కార్యక్రమం ముగిసిన వెంటనే 7వ వార్డు ప్రజలు, బిఆర్ఎస్ నాయకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అక్షరాన్ని ఆయుధంగా చేసుకుని పోరాడిన నాకు, ఇప్పుడు ప్రజలు అధికారమనే బాధ్యతను ఇచ్చారని, వార్డు ఆత్మగౌరవాన్ని కాపాడుతూ, మాట ఇచ్చిన విధంగా అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. నా విజయంలో భాగస్వామ్యమైన ఏడో వాడు ప్రజలందరికీ, బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# శేరిలింగంపల్లి జోన్‌లో ప్రజావాణి లో24 వినతులు స్వీకరణ

-తక్షణ చర్యలకు జోనల్ కమిషనర్ హేమంత్ భోర్ఖడే ఆదేశం




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ వెస్ట్ జోన్ స్టాఫ్ రిపోర్టర్ కృష్ణ): శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. జోనల్ కార్యాలయంతో పాటు నార్సింగ్, అమీన్ పూర్, పటాన్ చేరు, మియాపూర్, శేరిలింగంపల్లి సర్కిళ్లలో అధికారులు ప్రజల నుండి వినతులను స్వీకరించారు. మొత్తం 24 వినతులు అధికారులకు అందాయి. ఇందులో జోనల్ కార్యాలయం లో 5, శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 8, నార్సింగ్ సర్కిల్ కార్యాలయంలో 3, మియాపూర్ సర్కిల్ కార్యాలయంలో 5, అమీన్ ఆర్ సర్కిల్ కార్యాలయంలో 3 వినతులు వచ్చాయి. పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్ శాఖలకు సంబంధించిన సమస్యలపై ప్రజలు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చిన వినతులపై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి, క్షేత్రస్థాయిలో పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి, తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు తెలియజేయాల ని సూచించారు. జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ఆయా విభాగాల అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని వినతులను స్వీకరించారు.

## బీరంగూడ గుట్ట వద్ద మహాశివరాత్రి సందర్భంగా

-సాఫీగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మహాశివరాత్రి పర్వదినం ఆదివారం కావడంతో బీరంగూడలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం వద్ద భక్తుల రద్దీ గణనీయంగా పెరిగింది. ఈ నేపథ్యంలో సైబరాబాద్ అమీన్‌పూర్ ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన ప్రత్యేక ట్రాఫిక్ ఏర్పాట్లు సత్ఫలితాల నిచ్చినట్లు సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ-× రంజన్ రతన్ కుమార్ తెలిపారు. గత ఏడాది ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈసారి ముందస్తు ప్రణాళిక రూపొందించి అదనపు పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయడం, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించ డం, మార్గ సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ స్వయంగా దేవాలయా న్ని సందర్శించి భక్తులకు కల్పించిన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. అదేవిధంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించేందుకు నార్సింగి, బీరంగూడ, కేపీహెచ్‌బీతో పాటు బౌద్ధ భిక్షువులు తాత్కాలికంగా నివసిస్తున్న ఇస్నాపూర్ ప్రాంతాలను సందర్శించి అధికారులతో చర్చించారు.డ్రోన్లతో నిఘా, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ మహాశివరాత్రి సందర్భంగా భారీగా తరలివచ్చిన భక్తుల రద్దీని నియంత్రించేందుకు లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, క్రైమ్స్ విభాగాలు, షీ టీమ్ సిబ్బంది సమన్వయంతో పనిచేశారు. సుమారు 50 సీసీ కెమెరాల ద్వారా క్యూలైన్ల పరిస్థితిని పర్యవేక్షించడంతో పాటు డ్రోన్ల సాయంతో ట్రాఫిక్ కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలించారు. ఎక్కడా వాహనాలు నిలిచి పోకుండా ప్రత్యేక బలగాలను మోహరించారు. సజావుగా దర్శనాలు, భక్తుల హర్షం, రోటేషన్ విధానంలో క్యూలైన్లను క్లియర్ చేస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు. ముందస్తు ప్రణాళికతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకపోవడంతో భక్తులు సైబరాబాద్ పోలీసుల పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. అధికారులు సమన్వయంతో పనిచేయడం తోనే కార్యక్రమం విజయవంత మైందని పేర్కొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి...

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్ట



( ఖమ్మం: లోకల్ గైడ్)ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ఖమ్మం,ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.వైరా మండలం గన్నవరం గ్రామం నుండి కిన్నెర రాణి, తనకు ఇందిరమ్మ ఇంటికి సంబంధించి మొదటి విడత డబ్బులు జమ అయినట్లు, తదుపరి విడతల డబ్బులు జమకాలేదని, ఇప్పించుటకు కోరగా, హౌజింగ్ పిడి ని పరిశీలించి, తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.మంచుకొండ, కోయచిలక గ్రామ రైతులు, తమకు రఘునాథపాలెం మండలం, మంచుకొండ, కోయచిలక రెవెన్యూ శివాయిగూడెం పరిధిలోగల సర్వే నెంబర్లు 174, 175, 362, 364/92 లలో గల స్వంత వ్యవసాయ భూములకు, వైకుంఠదామం, డంపింగ్ యార్డు లకు వెళ్లే దారిని, అట్టి భూమితో సంబంధం లేని వ్యక్తి నిరోధిస్తున్నట్లు, తమకు న్యాయం చేయాలని కోరగా, తహశీల్దార్ ను తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.కొనిజర్ల నుండి సయ్యద్ లాల్ బి కొనిజర్ల మండలం, గుంద్రాతిమడుగు రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబర్ 421/1/లూ లో 2 ఎకరాల భూమి తన పేరున ఉన్నట్టు, అట్టి భూమిలో 1 ఎకరం తన పెద్ద అమ్మాయికి బహుమానంగా రిజిస్ట్రేషన్ చేయించినట్టు, మిగిలిన ఎకరం భూమిని తన చిన్న అమ్మాయికి బహుమానంగా రిజిస్ట్రేషన్ చేయాలని మీ సేవ కేంద్రానికి వెళ్ళగా, అట్టి భూమి అసైన్డ్ భూమిగా చూపిస్తుందని, అట్టి దానిని పిఓపి నుండి తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహశీల్దార్ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఖమ్మం అర్బన్ గోపాలపురం గ్రామం నుండి ఎస్ కె. రజియా, తనకు ఇల్లు లేదని, భర్త ఆక్సిడెంట్ అయి, ఇబ్బందుల్లో ఉన్నానని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కు దరఖాస్తు చేయగా, హౌజింగ్ పిడి కి పరిశీలించి, చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నానొవ్వక నొప్పించుకోక...

## మాజీ ఎమ్మెల్యే ఎస్ ఎస్ రెడ్డి చమత్కారం



నారాయణపేట ఫిబ్రవరి 16: నారాయణపేట మున్సిపాలిటీ చైర్మన్ , వైస్ చైర్మన్ ఎన్నికల్లో తానొవ్వక నొప్పించక అన్న రీతిలో నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి చమత్కారం ప్రదర్శించా రు.కచ్చితంగా చైర్మెన్ , వైస్ ఛైర్మన్ ఎన్నికల్లో కీలకంగా మారిన బి ఆర్ ఎస్ ఇద్దరు కౌన్సిలర్లూ ఉండగా వారి మద్దతు ఎవరికి ఇవ్వకుండా ఇద్దరూ కౌన్నిలర్లను గైర్హాజరు చేయించారు.నిన్నటి వరకు బి ఆర్ ఎస్ కౌన్సిలర్ల మద్దతు కాంగ్రెస్ కు ఉంటుందని పుకార్లు జరిగాయి.దాంతో కాంగ్రెస్ పార్టీ చైర్మెన్ పదవిపై ఆశలు పెంచుకున్నాయి.అదే ధీమాతో మున్సిపాలిటీకి హాజరయ్యారు.తీరా చూస్తే మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్, బిజెపి కి సమానదూయం పాటిస్తూ ఖంగు తినిపించా రు.రాబోవు ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రెండు పార్టీలకు ఆయన సమాన దూరం పాటించారు.

## కేసీఆర్ జన్మదిన వేడుకలను శేరిలింగంపల్లిలో

-ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చిన..మారబోయిన రవి యాదవ్




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ వెస్ట్ జోన్ స్టాఫ్ రిపోర్టర్ కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో తెలంగాణ ఉద్యమ సారథి, తెలంగాణ బాపు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు నియోజకవర్గంలోని కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు, మహిళా కార్యకర్తలకు నిర్వాహకులు పిలుపునిచ్చారు. 2026 ఫిబ్రవరి 17న ఉదయం 7:30 గంటలకు శేరిలింగంపల్లి మసీదు బండ ప్రాంతంలోని కుడికుంట చెరువు మైదానంలో (సైబర్ మెడోస్ ఎదుట) కేక్ కట్ కార్యక్రమం నిర్వహించ బడుతుంది అని ఒక ప్రకటన తెలియజేసిన రవి యాదవ్. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఈ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ నిర్వహిస్తున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. మన నాయకుడి జన్మదినాన్ని ఘనంగా నిర్వహిద్దాం..మన ఐక్యతను చాటుదాం అని వారు పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా వసతులు మెరుగుపరచాలి ....

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం,: లోకల్ గైడ్ :వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా పకడ్బందీ కార్యాచరణ చేపట్టాలి రబీ సీజన్ ధాన్య సేకరణకు పూర్తి ఏర్పాట్లు చేయాలిజిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల పని తీరు, రబీ ధ్యానం కొనుగోలు, రోడ్డు భద్రత పెండింగ్ పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ఖమ్మం, జిల్లాలోని ప్రభుత్వ



ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలందిస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా వసతులు మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజలకు అందించే వైద్యసేవలు, రబీ ధాన్యం సేకరణ, వేసవిలో త్రాగునీటి చర్యలు, రోడ్ సేఫ్టీ పనుల పురోగతి, గ్రామ పంచాయతీ భవనల నిర్మాణాలు, జిల్లా అధికారుల హాజరు లపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ ఆసుపత్రులలో వసతులు మెరుగుపరచాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆసుపత్రిలో సిబ్బంది, వైద్యులు అందుబాటులో ఉండాలని అన్నారు. గైర్హాజరు, విధులందు నిర్లక్ష్యాన్ని సహించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.గ్రామాలలో గ్రామ పంచాయతీలకు భవనాలు, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. ఇజిఎస్ లో భవనాల నిర్మాణం చేపట్టవచ్చని, ఈ దిశగా మంజూరు పొందేందుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు.మిషన్ భగీరథ ద్వారా వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా కార్యాచరణ చేయాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని సమస్యలు పరిష్కరించాలని అన్నారు. హ్యాండ్ పంప్ ల మరమ్మత్తులు, నీటివనరుల గుర్తింపు పూర్తి చేయాలన్నారు.రబీ సీజన్ దిగుబడి అంచనాలకు తగ్గట్టు కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. గత అనుభవాలను దృష్టికి పెట్టుకొని, సమస్యలను అధిగమించాలన్నారు. గత ధాన్య సేకరణలో ఎదురైన సమస్యలు అధిగమించడానికి పరిష్కార చర్యలతో సిద్దంగా ఉండాలన్నారు. మిల్లర్లకు కొనుగోలుపై ముందే అవగాహన కల్పించాలని, సమస్యలుంటే ముందుగానే పరిష్కరించాలని అన్నారు. ధాన్య కొనుగోలు కేంద్రాలకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ప్రమాద ప్రాంతాల్లో



రోడ్డు భద్రతా పనులు వేగవంతం చేయాలని, ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటాబేస్ ఆధారంగా గుర్తించిన ప్రధాన 30 బ్లాక్ స్పాట్ లలో స్పీడ్ కంట్రోల్ కు రంబుల్ స్ట్రిప్స్, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని, రోడ్లపై లైన్ మార్కింగ్ తదితర పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష లో జడ్పీ సీఈఓ దీక్షా రైన, ఆర్&బీ ఎస్ఈ యాకుబ్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, జిల్లా డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, అదనపు జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. చందునాయక్, జిల్లా పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, డిపివో రాంబాబు, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మదీనాగూడ డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా

-ముందడుగు..మిద్దెల మల్లారెడ్డి



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ వెస్ట్ జోన్ స్టాఫ్ రిపోర్టర్ కృష్ణ): మదీనాగూడ డివిజన్ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని మిద్దెల మల్లారెడ్డి తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శశిరేఖను కలిసి డివిజన్ పరిధిలోని పలు కీలక సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. మదీనాగూడ డివిజన్ పరిధిలోని మంజీరా రోడ్డులో స్ప్రింగ్ వ్యాలీ స్కూల్ ముందు ఉన్న డ్రైనేజ్ సమస్య కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటూ, ఆ డ్రైనేజ్‌ను కల్వర్టుగా మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మైత్రి నగర్ ఫేజ్-3లో ఉన్న పార్కును అభివృద్ధి చేసి ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని కోరారు. డివిజన్ ప్రజల క్షేమమే తన ధ్యేయమని, భవిష్యత్తులో మదీనాగూడ డివిజన్‌కు సేవ చేసే అవకాశం కల్పిస్తే గ్రేటర్ హైదరాబాద్‌లోనే అత్యుత్తమ డివిజన్‌గా తీర్చిదిద్దుతానని మల్లారెడ్డి పేర్కొన్నారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో సమన్వయం చేసి పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. ప్రజలు ఆశీర్వదించి సహకరిస్తే అభివృద్ధి దిశగా మరింత ముందుకు సాగుతామని మిద్దెల మల్లారెడ్డి తెలిపారు.

## రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికైన.

## బీసీ మున్సిపల్ ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు.

### తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం.

### ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్.




మిర్యాలగూడ ఫిబ్రవరి 16 (లోకల్ గైడ్ తెలంగాణ )తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ గా వైస్ చైర్మన్గా కార్పొరేటర్లుగా మున్సిపాలిటీ చైర్పర్సన్ వైస్ చైర్ పర్సన్ కౌన్సిలర్లుగా నియమితులైన బిసి ప్రజా ప్రతినిధులుకు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణలో మొదలైన బీసీ ఉద్యమం తొలిమెట్టుగా ఈ విజయాలను స్వీకరించాలని ఇదే స్ఫూర్తితో రాజకీయ ఉద్యోగ రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు బీసీ సమాజంపై ప్రతిజ్ఞత భావంతో బీసీల అభివృద్ధికి తోడ్పడనివ్వాలని పిలుపునిచ్చారు ఏరు దాటాక తిప్పతగిలేసినట్టుగా ఎన్నికల తర్వాత బీసీలను విస్మరిస్తే ఊరుకోమన్నారు ప్రజా ప్రతినిధులు ఎంత పార్టీలకతీతంగా బీసీ గొంతుకై గర్జిస్తే రావలసిన బిసిల వాటా మనకు దక్కుతుందని గుర్తు చేశారు ఇప్పటినుంచి అయినా బీసీలు ఐక్యమత్యంతో కలిసికట్టుగా ఉంటే ఏ ఈ పార్టీలోనైనా ప్రజాప్రతినిధులైన అగ్రస్థానం దక్కుతుందని గుర్తు చేశారు.

## ఏదులాపురం మున్సిపాలిటీలో కొత్త నాయకత్వం



(ఖమ్మం: లోకల్ గైడ్) చైర్మన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్‌కు కాంగ్రెస్ నేత లింగాల రవికుమార్ అభినందనలురాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో ఏదులాపురం మున్సిపాలిటీ



చైర్మన్‌గా ఎన్నికైన పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్‌గా ఎన్నికైన తమ్మినేని నవీన్, నూతన కౌన్సిలర్లను కాంగ్రెస్ పార్టీ నాయకుడు లింగాల రవికుమార్ అభినందించారు.పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో ఏదులాపురం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని లింగాల ఆకాంక్ష వ్యక్తం చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలని సూచించారు.ఏదులాపురం ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించిన విప్ తుంబూరి దయాకర్ రెడ్డి సేవలను లింగాల ప్రత్యేకంగా అభినందించారు. మంత్రి పొంగులేటి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేసిన కార్యకర్తలు, నాయకులకు లింగాల కృతజ్ఞతలు తెలిపారు.

## పురపాలక ఎన్నికలలో విజయం సాధించిన

-నూతన కార్పొరేటర్లు, కౌన్సిలర్లకు శుభాకాంక్షలు

-తెలియజేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయుడు..పార్ నంది శ్రీకాంత్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రధినిధి కృష్ణ): చందానగర్ డివిజన్‌కు చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పార్ నంది శ్రీకాంత్ పురపాలక ఎన్నికలలో ఘనవిజయం సాధించిన నూతన కార్పొరేటర్లు, కౌన్సిలర్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల విశ్వాసం, ఆశలు నెరవేర్చే దిశగా విజేతలు కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఇటీవల జరిగిన 2026 మున్సిపల్ ఎన్నికలలో పట్టణ ఓటర్లు అభివృద్ధి, పారదర్శక పాలన, మౌలిక వసతుల మెరుగుదల వంటి అంశాలపై స్పష్టమైన తీర్పునిచ్చారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి ప్రాథమిక సదుపాయాల అభివృద్ధి కోసం కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పట్టణాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, ప్రతి డివిజన్‌లో సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని పార్ నంది శ్రీకాంత్ అన్నారు. యువత, మహిళలు, వృద్ధులు వంటి అన్ని వర్గాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగితేనే పట్టణాలు సుస్థిర అభివృద్ధి దిశగా పయనిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలు ఇచ్చిన ఈ బాధ్యతను గౌరవంగా స్వీకరించి, నూతన కార్పొరేటర్లు, కౌన్సిలర్లు సేవా భావంతో పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పట్టణాల రూపురేఖలు మారేలా, పారదర్శకతతో కూడిన పాలన అందించాలని ఆయన కోరారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో సమత విద్యార్థుల ప్రభంజనం



తొర్రూరు, (లోకల్ గైడ్) కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని ఫిబ్రవరి 13వ తేదీన విడుదల చేసిన డిగ్రీ 1,3,5వ సెమిస్టర్ ఫలితాలలో తొర్రూరు పట్టణ కేంద్రం లోని సమత డిగ్రీ విద్యార్థులు అత్యధిక డిస్టింక్షన్ లు యూనివర్సిటీ ర్యాంకులు సాధించి ప్రతిభ చూపారని కళాశాల కరెస్పాండెంట్ కోట.రఘునాథ రెడ్డి,కళాశాల ప్రిన్సిపల్ వి.వెంకన్న తెలిపారు,వారు మాట్లాడుతూ ఎం.పి.సి.ఎస్ మొదటి సెమీస్టర్ లో 8.88జి.పి. ఏ ,బి.జెడ్.సి. మొదటి సెమీస్టర్ లొ పీర్ల. దివ్య,గూగులోతు. అంజలి , 8.64జి.పి.ఏ , కొండ పల్లి.సంధ్య 8.44 జి.పి. ఎ,బి. జెడ్.సి 5వ సెమిస్టర్ లో ఏ.శ్రీజ 8.50జి.పి.ఎ, జి. హరిత 8.50, ఎ.శ్రేయ 8.29జి.పి.ఎ,బి. కాం లో బి.సుప్రియ, 8.40జి.పి.ఎ, జి. హారికా దేవీ 8.28జి.పి.ఎ, కె. జంపా రాజు, 7.88జి.పి. ఎ,బి. ఎ లో ఎస్. సాయిరాం 8.20జి.పి.ఎ,బి. నర్సింహ 7.40జి. పి. ఎ, డి. అశ్విని 7.20జి.పి.ఎ,బి.జెడ్. సి లో ఏం.గణేష్,7.90 జి. పి. ఎ, జి.నందిని 7.58జి. పి. ఎ , బి.సంగీత7.42జి.పి. ఎ తో, బి.కం ద్వితీయ సంవత్సరం లో జి.మణికృష్ణ 7.55జి.పి. ఎ,బి. మహేష్ 7.53జి.పి. ఎ, ఎన్.ధరణి 7.17జి.పి. ఎ, తో,పి. శ్రీజ7.69,జి. నవ్య 6.20, బి. గణేష్ 5.82, ఎం. పి.సి.ఎస్ ఫైనల్ ఇయర్ లో డి.నదియా7.6, బి. శ్రియ 6.90,బి.కం ఫైనల్ ఇయర్ లో 7.35,రాచమల్ల. పల్లవి 6.72, బి. ఎ ఫైనల్ ఇయర్ లో కడారి, రచన 7.15, ఎం. డి. ఆఫ్రోజ్ ,6.42తో పాటు 60శాతం రిజల్ట్ వచ్చిందని వారు తెలుపుతూ అభినందనలు తెలియచేశారు,ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చెరువు ముందు తండాలో ఘనంగా శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు




కొడకండ్ల (లోకల్ గైడ్)మండలం లోని చెరువు ముందు తండాలో ఆదివారం రోజు సేవాలాల్ ఉత్సవ కమిటీ మరియు స్థానిక సర్పంచ్ తుకారం ఆధ్వర్యంలో సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి భోగ్ బండార్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొడకండ్ల మండల అధ్యక్షులు సురేష్ నాయక్ హాజరై, మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,



సేవాలాల్ మహారాజ్ ఆశయాలు, బంజారా సమాజ అభ్యున్నతికి చేసిన సేవలు స్మరణీయమని, వారి మార్గదర్శకత్వం మనందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. సేవ, సత్యం, సమానత్వం, సామాజిక న్యాయం అనే విలువలను బోధిస్తూ బంజారా సమాజాన్ని ఐక్యత వైపు నడిపించిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళల గౌరవానికి, సంప్రదాయాల పరిరక్షణకు వారు చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు.అదేవిధంగా, జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆ మహనీయునికి ఘనంగా నివాళు లర్పించి, ఆయన బోధనలు సమాజానికి మార్గదర్శకమని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, తండా పెద్దలు, సేవాలాల్ ఉత్సవ కమిటీ సభ్యులు, ఆడపడుచులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఆంధ్రప్రదేశ్ నుంచి ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు
# రాష్ట్ర సరిహద్దుల్లో చెక్ పోస్టులు, 24 గంటల నిఘా



ఖమ్మం: లోకల్ గైడ్)ఖమ్మం, ఫిబ్రవరి 16: ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అడ్డుకునేందుకు కఠిన చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి అక్రమ రవాణాను నియంత్రించేందుకు సమగ్ర కార్యాచరణ అమలు చేయాలని టెలీకాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షలో సూచించారు.సరిహద్దు పోలీస్ స్టేషన్లు అప్రమత్తంగా ఉండాలని, అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలను వెంటనే సీజ్ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రవాణాకు అవకాశం ఉన్న అన్ని మార్గాల్లో చెక్‌పోస్టుల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని పేర్కొన్నారు. అక్రమంగా ఇసుక నిల్వ చేసినా, రవాణా చేసినా కేసులు నమోదు చేసి జరిమానాలు విధించాలని స్పష్టం చేశారు.ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఏర్పాటు చేసిన సరిహద్దు చెక్‌పోస్టుల్లో పోలీస్ సిబ్బంది మూడు షిఫ్టుల విధానంలో 24 గంటలు విధులు నిర్వహిస్తూ నిఘాను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు.స్థానిక వినియోగం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర మైనింగ్ నిబంధనలు అనుసరించిన అధికారిక ఇసుకను మాత్రమే వినియోగించాలని కాంట్రాక్టర్లు, స్థానికులకు సూచించారు.

# తానొవ్వక నొప్పించుకోక... మాజీ ఎమ్మెల్యే ఎస్ ఎస్ రెడ్డి చమత్కారం



నారాయణపేట ఫిబ్రవరి 16లోకల్ గైడ్) నారాయణపేట మున్సిపాలిటీ చైర్మన్ , వైస్ చైర్మన్ ఎన్నికల్లో తానొవ్వక నొప్పించక అన్న రీతిలో నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి చమత్కారం ప్రదర్శించా రు.కచ్చితంగా చైర్మెన్ , వైస్ ఛైర్మన్ ఎన్నికల్లో కీలకంగా మారిన బి ఆర్ ఎస్ ఇద్దరు కౌన్సిలర్లు ఉండగా వారి మద్దతు ఎవరికి ఇవ్వకుండా ఇద్దరూ కౌన్సిలర్లను గైర్హాజరు చేయించారు.నిన్నటి వరకు బి ఆర్ ఎస్ కౌన్సిలర్ల మద్దతు కాంగ్రెస్ కు ఉంటుందని పుకార్లు జరిగాయి.దాంతో కాంగ్రెస్ పార్టీ చైర్మెన్ పదవిపై ఆశలు పెంచుకున్నాయి.అదే ధీమాతో మున్సిపాలిటీకి హాజరయ్యారు.తీరా చూస్తే మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్, బిజెపి కి సమానదూయం పాటిస్తూ ఖంగు తినిపించా రు.రాబోవు ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రెండు పార్టీలకు ఆయన సమాన దూరం పాటించారు.

# నాగర్ కర్నూల్ మున్సిపాలిటీలో కొలువుదీరిన నూతన పాలకవర్గం

### నాగర్ కర్నూల్ మున్సిపల్ ఛైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన తీగల సునేంద్ర, వైస్ ఛైర్మన్ గా బాదం రమేష్,




లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా లోకల్ గైడ్)నాగర్ కర్నూల్ మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన 24 మంది సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించిన ప్రత్యేక అధికారి, నాగర్ కర్నూల్ ఆర్డీఓ సురేష్ బాబు. ఫిబ్రవరి 11న జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎన్నికైన 24 మంది నూతన సభ్యులను జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ మున్సిపాలిటీలో పరోక్ష విధానం ద్వారా చైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక కొరకు సోమవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో సభ్యుల ప్రమాణ స్వీకారం అనంతరం నూతన పాలకవర్గం కొలువుదీరింది. మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికల్లో విజయం సాధించిన కౌన్సిలర్లు అందరికి ప్రత్యేక అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఉదయం 11 గంటలకు ఆల్ఫాబెటికల్ ఆర్డర్లు ముందుగా కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల, అనంతరం బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం 12.30 గంటలకు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ కూడా ప్రశాంతంగా ముగిసింది. 24 మంది సభ్యులున్న నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ లో చైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికకు, సమావేశానికి 18 మంది కాంగ్రెస్ సభ్యులు, 6 మంది బిఆర్ఎస్ సభ్యులు హాజరయ్యారు. 100 % కోరం సభ్యుల ప్రతిపాదన మేరకు అధికారులు చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికను నిర్వహించారు. ఈ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ పురపాలిక చైర్ పర్సన్‌గా 23వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి తీగల సునేంద్ర పేరును 4వ వార్డు కౌన్సిలర్ సభ్యురాలు చింతలపల్లి వసంత ప్రతిపాదించగా 21వ వార్డు కౌన్సిలర్ పొగిడే శంకర్ బలపరిచారు.మరో



అభ్యర్థి పేరు ప్రతిపాదనకు రాకపోవడంతో తీగల సునేంద్ర ను చైర్ పర్సన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రత్యేక అధికారి ప్రకటించారు. అనంతరం వైస్ చైర్మన్ గా 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బాదం రమేష్ పేరును 11వ వార్డు కౌన్సిలర్ సభ్యురాలు ఆసిఫా బేగం ప్రతిపాదించగా, 6వ వార్డు కౌన్సిలర్ మక్కలపల్లి శ్రీనివాసులు బలపరిచారు. మరో పేరు ప్రతిపాదనకు రాకపోవడంతో వైస్ చైర్మన్ గా బాదం రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అనంతరం ప్రత్యేక అధికారి చైర్మన్, వైస్ చైర్మన్ లను ప్రమాణ స్వీకారం చేయించారు.నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లను నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మునిసిపల్ కమీషనర్ నాగిరెడ్డి, తహసీల్దార్ తాబితారాణీ, ఎంపీడీవో చేన్నమ్మ, ఎన్నికల అధికారులు, మున్సిపల్ అధికారులు, ఎన్నికైన కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల మున్సిపల్ పీఠంపై గులాబీ జెండా ఎగరడం ప్రజా విశ్వాసానికి నిదర్శనం

### -శేరిలింగంపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు..రోజా కలిదిండి



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ వెస్ట్ జోన్ స్టాఫ్ రిపోర్టర్ కృష్ణ): సిరిసిల్ల మున్సిపల్ పీఠంపై గులాబీ జెండా ఎగరడం ప్రజల నమ్మకం, ఆశీస్సుల ఫలితమని భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకురాలు రోజా కలిదిండి పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా బీఆర్ఎస్ బలాన్ని దెబ్బతీయలేక పోయాయని ఆమె స్పష్టం చేశారు. మియాపూర్, శేరిలింగంపల్లి ప్రాంతాలకు చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకురాలిగా రోజా కలిదిండి మాట్లాడుతూ. .సిరిసిల్ల ప్రజలు అభివృద్ధి, సంక్షేమం, స్థిరత్వానికి మద్దతు తెలుపుతూ గులాబీ జెండాకు మరోసారి పట్టం కట్టారని పేర్కొన్నారు. ఇది పార్టీపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి స్పష్టమైన ఉదాహరణ అని ఆమె విశ్లేషించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు రాజకీయ లాభాల కోసం కలిసివచ్చి అడ్డంకులు సృష్టించినప్పటికీ, బీఆర్ఎస్ కేడర్ ఐక్యంగా నిలబడి ప్రజా సమస్యలపై పోరాడిందని తెలిపారు. స్థానిక సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై బీఆర్ఎస్ కట్టుబడి పనిచేయడం వల్లే ఈ విజయం సాధ్యమైందని అన్నారు. సిరిసిల్లలో సాధించిన ఈ విజయంతో రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శక్తి మరింత బలపడిందని, భవిష్యత్తులో కూడా ప్రజా ఆశయాల సాధన కోసం బీఆర్ఎస్ కట్టుబడి ముందుకు సాగుతుందని రోజా కలిదిండి పేర్కొన్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా.... పద్మశ్రీ గరికపాటి ప్రవచనాలు

### శ్రీ ద్యుతి మ్యూజికల్ అకాడమీ ఇసాన్ ఫౌండేషన్ విజయ క్రియేషన్స్ & సహభావన
### ఉత్సవ సమితిల ఆధ్వర్యంలో మహాశివరాత్రి వేడుకలు.
### పద్మశ్రీ గరికపాటి ప్రవచనాలతో
### జన సంద్రంగా మారిన మహాశివరాత్రి వేడుకలు.




కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 16 (లోకల్ గైడ్ ప్రతినిధి) మహాశివరాత్రి శివ భక్తి ఉత్సవం: పద్మశ్రీ గ్రహీత శ్రీ గరికిపాటి నరసింహారావు ప్రసిద్ధ ప్రవచనం.శ్రీ ద్యుతి మ్యూజికల్ అకాడమీ, ఇసాన్ ఫౌండేషన్, విజయ క్రియేషన్స్ & సహభావన ఉత్సవ సమితి ఘనంగా నిర్వహించిన కార్యక్రమం.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం ఆరు నుండి ఎనిమిది గంటల వరకు పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ గరికిపాటి నరసింహారావు గారి ప్రసిద్ధ ప్రవచనం ఘనంగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమాన్ని శ్రీ ద్యుతి మ్యూజికల్ అకాడమీ, ఇసాన్ ఫౌండేషన్, విజయ




క్రియేషన్స్, మరియు సహభావన ఉత్సవ సమితి సంయుక్తంగా నిర్వహించగా, వేదిక రాజీవ్ స్వగృహ, బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్ లో భక్తుల భరిత హాజరు జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 3000 మందికి పైగా భక్తులు హాజరై, శివుని భక్తి, ఉపదేశం మరియు సాంస్కృతిక విలువలను ఆసక్తిగా విన్నారు.కార్యక్రమం ప్రారంభంలో సం.స్త అధ్యక్షులు లయన్ పేరి నాగేశ్వరరావు గారు స్వాగత ప్రసంగం చేశారు. ఆయన మాట్లాడుతూ, "ఈ కార్యక్రమం ఘనంగా జరగడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు. భవిష్యత్తులో మరిన్ని సేవా, సాహిత్య, మరియు సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగిస్తాం" అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గత నెలలో 'సమాజ దర్పణం' పుస్తకావిష్కరణ ద్వారా రచనా రంగంలో అడుగుపెట్టిన విషయాన్ని కూడా భక్తులకు వివరించారు. ఆయన రచనలు సామాజిక, సాంస్కృతిక అంశాలను ప్రతిబింబిస్తూ, యువతకు మరియు భక్తులకు ప్రత్యేక సందేశాన్ని అందిస్తున్నాయి.ప్రవచనంలో శ్రీ గరికిపాటి నరసింహారావు గారు మానవ జీవితంలో త్యాగం, భక్తి, మరియు సమాజ సేవ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతి వ్యక్తి తన జీవితాన్ని మాత్రమే కాక, పక్కవాళ్లకు సహాయంగా నిలిచి సమాజ అభివృద్ధిలో భాగస్వామ్యంగాఉండాల్సిందని ... ఆయన భక్తి కేవలం గీతలలో, పాటలలో లేదా ప్రార్థనల్లోనే కాక, దైనందిన జీవితంలోకూడా.ప్రదర్శించవలసిందని భక్తులకు చెప్పి మానవతా విలువలను గుర్తుచేశారు. ప్రవచనం అంతా భక్తులలో అద్భుతమైన ఉత్సాహాన్ని, స్ఫూర్తిని సృష్టించిది.కార్యక్రమంలో స్థానిక ప్రజలు, విద్యార్థులు, కళాకారులు, మరియు ప్రముఖులు హాజరై, వేదికను పూర్తిగా నింపారు. భక్తులు ప్రవచనాన్ని ఆసక్తిగా విన్నారే కాక, ఆయన చెప్పిన సందేశాన్ని జీవితంలో ఉపయోగించుకోవాలని సంకల్పించారు. వారు, "శ్రీ నరసింహారావు గారి ప్రసంగం మనసును తాకింది. భక్తి కేవలం ప్రార్థనల్లోనే కాక, మన జీవితం, కర్మలలో కూడా ఉండాలి" అని అన్నారు. ఇతరులు, "ఇలాంటి కార్యక్రమాలు యువతను సాంస్కృతిక, సాహిత్య మార్గంలో ప్రభావితం చేస్తాయి" అని అభిప్రాయపడ్డారు.ఈ మహాశివరాత్రి కార్యక్రమంలో భక్తి సంగీతం, సాహిత్య ప్రదర్శనలు, మరియు సాంస్కృతిక అంశాలు ఘనంగా ప్రదర్శించబడ్డాయి. వాలంటీర్లు, స్వచ్ఛంద కార్యకర్తలు, మరియు సమితి సభ్యులు నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమం ద్వారా భక్తులు, యువత, మరియు స్థానిక ప్రజలకు ఒక గొప్ప సాంస్కృతిక, సాహిత్య, మరియు భక్తి అనుభవం లభించిందని సమీక్షకులు పేర్కొన్నారు.ప్రవచనం ముగిసిన తర్వాత, సం.స్త అధ్యక్షులు లయన్ పేరి నాగేశ్వరరావు గారు, ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని సాహిత్య, సాంస్కృతిక మరియు సేవా కార్యక్రమాలు సహభావన ఉత్సవ సమితి తో కలిసి కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా భక్తులు మాత్రమే కాక, సమాజంలోని యువత, కళాకారులు, మరియు స్థానిక నాయకులు కూడా స్ఫూర్తి పొందారు. మహాశివరాత్రి వేడుకలు, ప్రవచనం, భక్తుల ఉత్సాహం, మరియు కార్యక్రమ నిర్వాహణ ఘన విజయం సాధించడంతో, భవిష్యత్తులో మరిన్ని సాంస్కృతిక, సాహిత్య, మరియు సేవా కార్యక్రమాలకు దోహదం చేస్తాయని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి సహ భావన ఉత్సవ కమిటీ అధ్యక్షులు శ్రీ సురేష్ రెడ్డి వారి కార్యవర్గ సభ్యులు పర్యవేక్షించారు.

# విధులు సక్రమంగా నిర్వహించడానికి ఐటీడీఏ కార్యాలయంలో బయోమెట్రిక్

### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బీ రాహుల్



భద్రాచలం : లోకల్ గైడ్ :ఐటిడిఏ కార్యాలయంలోని అన్ని విభాగాల్లో పని చేయుచున్న యూనిట్ అధికారులు, సిబ్బంది సమయాపాలన పాటించి విధులు సక్రమంగా నిర్వహించడానికి ఐటీడీఏ కార్యాలయంలో బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేసే మిషన్ ను కార్యాలయంలో ఏర్పాటు చేసారని, ఐటీడీఏ ప్రాజెక్టు బీ రాహుల్ తెలిపారు. సోమవారం ఐటిడిఏ కార్యాలయంలో బయోమెట్రిక్ ద్వారా హాజరు వేయడానికి నూతనంగా ఏర్పాటు చేసిన బయోమెట్రిక్ మిషన్ ను ఆయన పరిశీలించి సిబ్బంది హాజరు వేసే విధానాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ కార్యాలయంలో వివిధ విభాగాలలో పనిచేయుచున్న యూనిట్ అధికారులు, సిబ్బంది కార్యాలయమునకు రాగానే ఉదయం, సాయంత్రం బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు. ప్రతి శాఖ అధికారితో పాటు వారి సిబ్బంది తప్పకుండా బయోమెట్రిక్ యాప్ లో పేర్లు నమోదు చేసుకోవాలని, బయోమెట్రిక్ ద్వారా హాజరు వేయని అధికారులు మరియు సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏవో సున్నం రాంబాబు, ఏ పీ ఓ పవర్ వేణు, మేనేజర్ ఆదినారాయణ సిబ్బంది రాజేష్, రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిరీకాన్ ఆయిల్ హైదరాబాద్‌లో టిల్మీని ప్రారంభించింది, ఇది బ్లింకిట్‌లో ప్రీమియం జింజెల్లీ ఆయిల్ మరియు డిస్ట్రిబ్యూషన్ భాగస్వాములను ఆఫ్‌లైన్‌లో ఆహ్వానిస్తుంది

### బిఇప్పుడు బ్లింకిట్‌లో అందుబాటులో ఉంది, రీకాన్ ఆయిల్ ఆఫ్‌లైన్ కోసం భాగస్వాములను ఆహ్వానిస్తోంది




కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 16 లోకల్ గైడ్ ప్రతినిధి)భారతీయ ఇళ్లలోకి ప్రకృతి మంచితనాన్ని తీసుకువచ్చే వారసత్వంతో 30+ సంవత్సరాల ప్రీమియం సీడ్ ఆయిల్‌లో అగ్రగామిగా ఉన్న రీకాన్ ఆయిల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్‌లోని బ్లింకిట్ ద్వారా క్విక్-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లో అందుబాటులో ఉండే టిల్మీ జింజెల్లీ ఆయిల్‌ను ప్రారంభించినట్లు ప్రకటించడానికి ఉత్సాహంగా ఉంది. ఈ విస్తరణ హైదరాబాద్‌లోని పాక అవసరాలను తీర్చడానికి నిమిషాల్లోనే అధిక-నాణ్యత నూనె అందుబాటులో ఉండేలా చేస్తుంది. టిల్మీ జింజెల్లీ నూనెను ఎంచుకున్న విత్తనాల అత్యుత్తమ నాణ్యత నుండి తయారు చేస్తారు, వీటిని జాగ్రత్తగా శుభ్రం చేస్తారు, గరిష్ట మొత్తంలో పోషకాలు మరియు సహజ రుచిని నిలుపుకోవడానికి నూనె పొందబడుతుంది. బ్లింకిట్‌లో ఉండటమే కాకుండా, టిల్మీ ఆఫ్‌లైన్ ఉనికి కోసం భాగస్వాములను ఆహ్వానిస్తోంది, ఇది రెండు అనుకూలమైన ప్యాక్ పరిమాణాలలో అందుబాటులో ఉంది: 450 ఎంఎల్ మరియు 900 ఎమ్ ఎల్.టిల్మీ జింజెల్లీ నూనె అనేది ప్రీమియం నాణ్యత గల ఆరోగ్యకరమైన వంట నూనె, పోషకాలు & యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉంటుంది, నూనెను తాజాగా మరియు సహజంగా ఉంచుతుంది. ఇది ఎం యు ఎఫ్ ఏ పి యు ఎఫ్ ఏ: యొక్క సమతుల్య నిష్పత్తిని కలిగి ఉంటుంది, ఇవి ఆరోగ్యానికి మంచివి మరియు శరీరంలో సాధారణ కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్వహించడంలో సహాయపడతాయి. జింజెల్లీ నూనె దక్షిణ భారత వంటకాలకు మూలస్తంభం కాబట్టి ఇది సాంప్రదాయ దక్షిణ భారత వంటకాలకు సరైన ఎంపిక, ఇది దాని ప్రత్యేకమైన సువాసన మరియు ఆరోగ్య ప్రయోజనాలకు ప్రసిద్ధి చెందింది.ఉన్నతమైన సహజ విత్తన నూనెలతో వారి పోర్ట్‌ఫోలియోను బలోపేతం చేస్తూ, రీకాన్ చాలా కాలంగా నూనెలో దాని నైపుణ్యానికి గుర్తింపు పొందింది, టిల్సోనా గోల్డ్ మరియు తిలయ (హల్డ్ జింజెల్లీ ఆయిల్ - పప్పునునే) - ముఖ్యంగా ఏ పి లో ఊరగాయ సీజన్‌లో ఉన్నాయి.వాణిజ్య విచారణల కోసం +918369859016 నంబర్‌లో శ్రీ రాకేష్ సుర్వే / మిస్టర్ రోనాల్డ్ కోలిని సంప్రదించవచ్చు లేదా సజావుగా కస్టమర్ సేవ కోసం ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ పంపిణీని నిర్వహించడంలో సహాయపడటానికి

## అశ్వారావుపేట మున్సిపాలిటీపై జూపల్లి ముద్ర

### చైర్‌పర్సన్‌గా జూపల్లి శశికళ, వైస్ ఛైర్మన్‌గా జూపల్లి రమేష్ ఏకగ్రీవం!



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : అశ్వారావుపేట మున్సిపాలిటీ రాజకీయ చరిత్రలో కొత్త అధ్యాయం మొదలైంది. మేజర్ గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా రూపాంతరం చెందిన తర్వాత జరిగిన మొట్టమొదటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జైత్రయాత్రను కొనసాగించింది. అత్యంత ప్రతిష్టాత్మకమైన చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ పదవులను జూపల్లి దంపతులు కైవసం చేసుకోవడం విశేషం. మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం సోమవారం జరిగిన ప్రమాణ స్వీకార మహోత్సవం అట్టహాసంగా సాగింది. చైర్‌పర్సన్‌గా జూపల్లి శశికళ, వైస్ చైర్మన్‌గా జూపల్లి రమేష్ వీరిద్దరూ ఏకగ్రీవంగా ఎన్నికై, పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఒకే కుటుంబానికి రెండు ప్రధాన పదవులు దక్కడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. జై జూపల్లి జై కాంగ్రెస్ నినాదాలతో మున్సిపల్ ప్రాంగణం మారు మోగిపోయింది. అశ్వారావుపేట మున్సిపాలిటీలోని మొత్తం 22 డివిజన్లకు గాను, కాంగ్రెస్ పార్టీ ఏకంగా 17 స్థానాలను గెలుచుకుని తన ఆధిపత్యాన్ని చాటుకుంది. ఈ విజయంలో కాంగ్రెస్ ప్రధాన నాయకుడు జూపల్లి రమేష్ కీలక పాత్ర పోషించారు. గెలిచిన కౌన్సిలర్ల వివరాలు ఇలా ఉన్నాయి కాంగ్రెస్ 17 మంది, బిఆర్ఎస్ 2, బిజెపి ఒక్కరు, స్వతంత్రులు 2 మొత్తం




22 మంది కౌన్సిలర్లువైభవంగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సబ్ కలెక్టర్ జె. కార్తీక్ సీతారామ ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి సమక్షంలో నూతన కౌన్సిలర్లు, చైర్‌పర్సన్ మరియు వైస్ చైర్మన్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ వేడుకకు స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ హాజరై నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను అభినందించారు. అశ్వారావుపేట మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని, ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి పథంలో నడిపిస్తామని చైర్ పర్సన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ లు ప్రజలకు హామీ ఇచ్చారు.ప్రమాణ స్వీకారం అనంతరం కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు సిపిఎం, బిఆర్ఎస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు. మున్సిపాలిటీగా మారిన తర్వాత జరుగుతున్న తొలి పాలన కావడంతో పట్టణ అభివృద్ధిపై ప్రజల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

## పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి కలెక్టర్ సిక్తా పట్నాయక్




నారాయణపేట ఫిబ్రవరి 16:(లోకల్ గైడ్)ఈ నెల 25 నుండి మార్చి 16వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలనీ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు.ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా పరీక్షల నిర్వహణ చేపట్టాలని అన్నారు. సోమ వారం ఆమె కలెక్టర్ కార్యా లయం లో వి.సి. సమావేశ మందిరం లో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ విషయమై అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఫిబ్రవరి 25 నుండి మార్చి 16 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నాయని తెలిపారు. ఫిబ్రవరి 25వ తేదీ నుండి మార్చి 16వరకు 15 కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకుప్రవశీతీఎ పరీక్షలు నిర్వహించటం జరుగుతుందని ఆమె తెలిపారు.ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం పరీక్షల కోసం పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో , ప్రైవేట్ అన్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. మొదటి సంవత్సరం 4409, రెండవ సంవత్సరం 3783 మొత్తం 8192 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. మొత్తం పరీక్షా కేంద్రాలు 15 చీఫ్ సూపర్డెంట్లు 15 డిపార్ట్మెంటల్ అధికారులు 15 అడిషనల్ చీఫ్ సూపర్డెంట్లు నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్ టీం ఒకటి సిట్టింగ్స్ స్క్వాడ్ ఇద్దరు కస్టడియన్ అధికారులు పని చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు పలు సూచనలను, ఆదేశాలను జారీ చేస్తూ పరీక్షల సందర్భంగా 144 వ సెక్షన్ విధించాలని, ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేయాలని,పరీక్షా కేంద్రం చుట్టూ జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్షలు నిర్వహించే ఫిబ్రవరి 25 నుండి మార్చి 16వరకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఇవ్వాలని, సీసీ కెమెరాల మధ్య పరీక్షలు నిర్వహించనున్నందున విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం ఉండకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. అదేవిధంగా పరీక్షల సమయంలో పరీక్ష కేంద్రాల లో తాగునీరు, లైటింగ్, ఫర్నిచర్, ఫ్యాన్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో నగర, పట్టణ ప్రాంతాలలో, మండలం లలో పారిశుధ్యం నిర్వహణకు చర్యలు తీసుకోవాలనిమున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు ఫస్ట్ ఎయిడ్, ఏఎన్ఎం లను, మందులు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. ఆర్టీసీ అధికారులు గ్రామీణ ప్రాంతం నుండి అలాగే పట్టణ ప్రాంతాలలో సరైన బస్సులు నడపాలని, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. పోస్టల్ అధికారులు ప్రశ్నపత్రాలు భద్రంగా డిపాజిట్ చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.ఇంటర్ పరీక్షల నిర్వహణ ప్రశాంతంగా నిర్వహించేలా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సంబంధిత శాఖల అధికారులను కోరారు. ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పరీక్షలను సవ్యంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. పరీక్షా కేంద్రం లోకి ఎవరికి సెల్ ఫోన్ లు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ఈసమావేశం లో అదనపు కలెక్టర్ శ్రీను, డిఇసి కన్వీనర్ సుదర్శన్ రావు సభ్యులు శ్రీనివాసులు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప దైవజనులు బిషప్ సి. హెచ్. జయరాజు ఇక సెలవు

సి.ఎఫ్. జి. చర్చ్ – నార్కట్ పల్లి

ఘన వీడ్కోలు పలికిన వేలాది క్రైస్తవులు

బిషప్ దుర్గం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 16. (లోకల్ గైడ్): నార్కట్ పల్లి మండల కేంద్రంలో సి. ఎఫ్. జి. చర్చ్ వ్యవస్థాపకులు గొప్ప దైవజనులు సీనియర్ పాస్టర్ బిషప్ సి. హెచ్. జయరాజు ( 62) గత కొంతకాలంగా ఆనారోగ్యం తో బసవతారక హాస్పిటల్ హైదరాబాద్ చికిత్స పొందుతూ నిన్న మధ్యాహ్నం మృతి చెందిన విషయం ఉమ్మడి నల్గొండ జిల్లాను కలిసివేసిందని వారి ప్రార్థివ దేహానికి పూల మాల వేసి వారి కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్, చార్లెట్ చారిటబుల్ ఫౌండేషన్ సూర్యాపేట వ్యవస్థాపకులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ వారికి భార్య రెచల్ ఇద్దరు కుమార్తెలు వున్నారని వేల మంది ఆత్మీయ బిడ్డలను సంపాదించారాని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ పాస్టర్ చింత మనిషే, నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ క్రైస్తవ నాయకులు పోకల అశోక్, సీనియర్ నాయకులు మర్రి రాజు, నకిరేకల్ నియోజకవర్గ పెలోషిప్ పాస్టర్స్ అధ్యక్షులు రెవ. వేముల హనోక్, బిషప్ వై. సమర్పణ కుమార్ జాన్సీ రాణి ,తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు బాకీ పరంజ్యోతి,చింత సుధాకర్,పాస్టర్ రావుల అబ్రామ్, పాస్టర్ ఏసురత్నం,పాస్టర్ జిల్లా సంసన్ పాస్టర్ జీవప్రకాష్ బల్లెం, పాస్టర్ నామ మోజెష్, కత్తుల యెహోవా దాసు తదితరులు పాల్గొన్నారు

## చెరువు ముందు తండాలో ఘనంగా శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు



కొడకండ్ల (లోకల్ గైడ్)మండలం లోని చెరువు ముందు తండాలో ఆదివారం రోజు సేవాలాల్ ఉత్సవ కమిటీ మరియు స్థానిక సర్పంచ్ తుకారం ఆధ్వర్యంలో సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి భోగ్ బండార్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొడకండ్ల మండల అధ్యక్షులు సురేష్ నాయక్ హాజరై, మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సేవాలాల్ మహారాజ్ ఆశయాలు, బంజారా సమాజ అభ్యున్నతికి చేసిన సేవలు స్మరణీయమని, వారి మార్గదర్శకత్వం మనందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. సేవ, సత్యం, సమానత్వం, సామాజిక న్యాయం అనే విలువలను బోధిస్తూ బంజారా సమాజాన్ని ఐక్యత వైపు నడిపించిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళల గౌరవానికి, సంప్రదాయాల పరిరక్షణకు వారు చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. అదేవిధంగా, జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించి, ఆయన బోధనలు సమాజానికి మార్గదర్శకమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, తండా పెద్దలు, సేవాలాల్ ఉత్సవ కమిటీ సభ్యులు, ఆడపడుచులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## గొప్ప దైవజనులు బిషప్ సి. హెచ్. జయరాజు ఇక సెలవు

సి.ఎఫ్. జి. చర్చ్ – నార్కట్ పల్లి ఘన వీడ్కోలు పలికిన వేలాది క్రైస్తవులు బిషప్ దుర్గం ప్రభాకర్

తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 16. (లోకల్ గైడ్): నార్కట్ పల్లి మండల కేంద్రంలో సి. ఎఫ్. జి. చర్చ్ వ్యవస్థాపకులు గొప్ప దైవజనులు సీనియర్ పాస్టర్ బిషప్ సి. హెచ్. జయరాజు ( 62) గత కొంతకాలంగా ఆనారోగ్యం తో బసవతారక హాస్పిటల్ హైదరాబాద్ చికిత్స పొందుతూ నిన్న మధ్యాహ్నం మృతి చెందిన విషయం ఉమ్మడి నల్గొండ జిల్లాను కలిసివేసిందని వారి ప్రార్థివ దేహానికి పూల మాల వేసి వారి కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్, చార్లెట్ చారిటబుల్ ఫౌండేషన్ సూర్యాపేట వ్యవస్థాపకులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ వారికి భార్య రెచల్ ఇద్దరు కుమార్తెలు వున్నారని వేల మంది ఆత్మీయ బిడ్డలను సంపాదించారాని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ పాస్టర్ చింత మనిషే, నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ క్రైస్తవ నాయకులు పోకల అశోక్, సీనియర్ నాయకులు మర్రి రాజు, నకిరేకల్ నియోజకవర్గ పెలోషిప్ పాస్టర్స్ అధ్యక్షులు రెవ. వేముల హనోక్, బిషప్ వై. సమర్పణ కుమార్ జాన్సీ రాణి ,తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు బాకీ పరంజ్యోతి,చింత సుధాకర్,పాస్టర్ రావుల అబ్రామ్, పాస్టర్ ఏసురత్నం,పాస్టర్ జిల్లా సంసన్ పాస్టర్ జీవప్రకాష్ బల్లెం, పాస్టర్ నామ మోజెష్, కత్తుల యెహోవా దాసు తదితరులు పాల్గొన్నారు

## ఏదులాపురం మున్సిపాలిటీ నూతనంగా ఎన్నికై



(ఖమ్మం లోకల్ గైడ్ ) ప్రమాణస్వీకారం,చేసిన చైర్మన్, వైస్ చైర్మన్ మరియుకౌన్సిలర్లుకు శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటిశ్రీనివాస రెడ్డి గారిక్యాంప్ కార్యాలయంలి ఇంచార్జి తుంబూరు దయాకర్రెడ్డి గారువారితో పాటు పాల్గొన్న పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ గారు

# పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేట ఫిబ్రవరి 16:(లోకల్ గైడ్)ఈ నెల 25 నుండి మార్చి 16వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలనీ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా పరీక్షల నిర్వహణ చేపట్టాలని అన్నారు. సోమ వారం ఆమె కలెక్టర్ కార్యా లయం లో వి.సి. సమావేశ మందిరం లో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ విషయమై అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఫిబ్రవరి 25 నుండి మార్చి 16 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నాయని తెలిపారు. ఫిబ్రవరి 25వ తేదీ నుండి మార్చి 16వరకు 15 కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకుప్రవశీఏ పరీక్షలు నిర్వహించటం జరుగుతుందని ఆమె తెలిపారు. ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం పరీక్షల కోసం పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో , ప్రైవేట్ అన్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. మొదటి సంవత్సరం 4409, రెండవ సంవత్సరం 3783 మొత్తం 8192 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. మొత్తం పరీక్షా కేంద్రాలు 15 చీఫ్ సూపర్డెంట్లు 15 డిపార్ట్మెంటల్ అధికారులు 15 అడిషనల్ చీఫ్ సూపర్డెంట్లు నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్ టీం ఒకటి సిట్టింగ్స్ స్క్వాడ్ ఇద్దరు కస్టడియన్ అధికారులు పని చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు పలు సూచనలను, ఆదేశాలను జారీ చేస్తూ పరీక్షల సందర్భంగా 144 వ సెక్షన్ విధించాలని, ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేయాలని,పరీక్షా కేంద్రం చుట్టూ జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్షలు నిర్వహించే ఫిబ్రవరి 25 నుండి మార్చి 16వరకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఇవ్వాలని, సీసీ కెమెరాల మధ్య పరీక్షలు నిర్వహించనున్నందున విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం ఉండకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. అదేవిధంగా పరీక్షల సమయంలో పరీక్ష కేంద్రాల లో తాగునీరు, లైటింగ్, ఫర్నిచర్, ఫ్యాన్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో నగర, పట్టణ ప్రాంతాలలో, మండలం లలో పారిశుధ్యం నిర్వహణకు చర్యలు తీసుకోవాలనిమున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు ఫస్ట్ ఎయిడ్, ఏఎన్ఎం లను, మందులు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. ఆర్టీసీ అధికారులు గ్రామీణ ప్రాంతం నుండి అలాగే పట్టణ ప్రాంతాలలో సరైన బస్సులు నడపాలని, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. పోస్టల్ అధికారులు ప్రశ్నపత్రాలు భద్రంగా డిపాజిట్ చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఇంటర్ పరీక్షల నిర్వహణ ప్రశాంతంగా నిర్వహించేలా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సంబంధిత శాఖల అధికారులను కోరారు. ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పరీక్షలను సవ్యంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. పరీక్షా కేంద్రం లోకి ఎవరికి సెల్ ఫోన్ లు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ఈసమావేశం లో అదనపు కలెక్టర్ శ్రీను, డిఇసి కన్వీనర్ సుదర్శన్ రావు సభ్యులు శ్రీనివాసులు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్లు అంకితభావంతో పనిచేయాలి.

పార్టీలకతీతంగా అభివృద్ధి.

కార్పొరేటర్లు పేదల సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలి.

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి ఎన్ని నిధులైన తీసకోస్తా

రాష్ట్ర రోడ్డు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.

మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న మంత్రి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 16. (లోకల్ గైడ్.) నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కు మేయర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం నగర అభివృద్ధికి మంచి సంకేతమని, శుభ సూచికమని రాష్ట్ర రోడ్డు, భవనాలు సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు .సోమవారం నల్గొండ నగర మేయర్ కార్యాలయ సమావేశ మందిరంలో నగర మేయర్, డిప్యూటీ మేయర్ ,కార్పొరేట్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నల్గొండ కార్పొరేషన్ పరిధిలోని 48 మంది కార్పొరేటర్లకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. అధికారంలో ఉన్నంత కాలం కార్పొరేటర్లు ప్రజలకు అంకితభావంతో సేవ చేయాలని మంత్రి సూచించారు. ఏ సమస్య వచ్చినా ముందుగా మేయర్ దృష్టికి, అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం 5 వేల కోట్ల రూపాయల ఫ్రీ కరెంటు బిల్లు చెల్లించిందని, ఒక్కో కుటుంబానికి సుమారు 50 వేల రూపాయల వరకు కరెంటు బిల్లు భారం తగ్గించామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. గతంలో ఎంపీగా తనకు ఉన్న పరిచయాలతో ఢిల్లీ నుంచి నిధులు తీసుకువస్తానని హామీ ఇచ్చారు. 700 కోట్ల రూపాయలతో బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి ఇప్పుడు మీ చేతుల్లో ఉందని కార్పొరేటర్లకు స్పష్టం చేశారు. మేయర్‌తో సమన్వయం చేసుకుని నల్గొండ నగర అభివృద్ధికి కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. రాజకీయ విభేదాలు పక్కనపెట్టి అన్ని పార్టీల కార్పొరేటర్లు అభివృద్ధి కోసం ఏకమవ్వాలని సూచించారు. . మూడేళ్లపాటు రాజకీయాలకు దూరంగా ఉండి, పూర్తిగా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అన్నారు. తనకు పదవులు ముఖ్యమేమీ కావని, అభివృద్ధే ముఖ్యమని స్పష్టం చేశారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. గెలిచిన ప్రతి ఒక్కరూ అభివృద్ధి కోసం కృషి చేయాలని, మూడేళ్లలో నల్గొండ కార్పొరేషన్ జాతీయ స్థాయి అవార్డు సాధించాలని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. నగరంలో శానిటేషన్ వ్యవస్థ సరిగా లేదని, వెంటనే మెరుగుపరచాలని అధికారులకు ఆదేశించారు. ఈ మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, ఎంఐఎం ఎమ్మెల్సీ ఆఫన అలీ , నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్, జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ డాక్టర్ ఎంఏ హఫీజ్ ఖాన్ , మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, పలువురు కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం.

బిహుజురాబాద్ మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుని, చైర్మన్ మరియు వైస్ చైర్మన్ పదవులను దక్కించుకున్న

అధికార ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం

బినూతన పాలకవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్



హైదరాబాద్ ఫిబ్రవరి 16( లోకల్ గైడ్ ప్రతినిధి)హుజురాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించిన సందర్భంగా భారీ కాన్వయ్‌తో మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని, నూతన పాలకవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వొడిదల ప్రణవ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నూతన పాలకవర్గ సభ్యులు ఎన్నికల ఇన్‌చార్జ్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ కి, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వొడిదల ప్రవీణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు



తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యనమల రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం సకల సౌభాగ్యాలతో వర్ధిల్లుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఏవైనా గెలుపు కాంగ్రెస్ దే అన్నారు. సర్పంచ్ మరియు మున్సిపల్ ఎన్నికల్లో అభివృద్ధికి పట్టం కట్టిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాపాలన ప్రభుత్వం నుంచి అందే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు చేరవేస్తూ, నిత్యం వారి పట్ల బాధ్యతతో వ్యవహరించాలని నూతన పాలకవర్గ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బిహుజురాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం.

బిహుజురాబాద్ మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుని, చైర్మన్ మరియు వైస్ చైర్మన్ పదవులను దక్కించుకున్న

అధికార ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం

బినూతన పాలకవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్

హైదరాబాద్ ఫిబ్రవరి 16( లోకల్ గైడ్ ప్రతినిధి)హుజురాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించిన సందర్భంగా భారీ కాన్వయ్‌తో మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని, నూతన పాలకవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వొడిదల ప్రణవ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నూతన పాలకవర్గ సభ్యులు ఎన్నికల ఇన్‌చార్జ్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ కి, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వొడిదల ప్రవీణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యనమల రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం సకల సౌభాగ్యాలతో వర్ధిల్లుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఏవైనా గెలుపు కాంగ్రెస్ దే అన్నారు. సర్పంచ్ మరియు మున్సిపల్ ఎన్నికల్లో అభివృద్ధికి పట్టం కట్టిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాపాలన ప్రభుత్వం నుంచి అందే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు చేరవేస్తూ, నిత్యం వారి పట్ల బాధ్యతతో వ్యవహరించాలని నూతన పాలకవర్గ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు తీరిన చిరకాల వాంఛ..!

– జన నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్న యువ నాయకుడు గుండా సంతోష్

– ప్రజలకు ఏదో చేద్దామన్న ఆలోచన ఉంది కానీ సరైన ప్లాట్ఫారం లేదన్న బాధ

– ఎట్టకేలకు కార్పొరేటర్ గా గెలుపొందడంతో తీరిన కోరిక



మహబూబ్ నగర్ ఫిబ్రవరి 16 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)మహబూబ్ నగర్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీనివాస కాలనీ 21 వ డివిజన్ కు చెందిన యువ



బిజెపి నాయకుడు గూండా సంతోష్ గత రెండు దశాబ్దాలుగా భారతీయ జనతా పార్టీలో ఎనలేని సేవలను అందిస్తున్నారు. సేవలు అందించడంతోపాటు ఎన్నో సామాజిక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారు. ప్రజాక్షేత్రంలో పోటీ చేస్తే మాత్రం ప్రజల నుండి తిరస్కారమే ఎదురవుతుంది. రెండు పర్యాయాలు పట్టు వదలని విక్రమార్కుడిలా పోరాడారు. అయినప్పటికీ కూడా నిరాశ ఎదురయింది. కానీ ఈ దఫా కార్పొరేషన్ ఏర్పడిన తర్వాత మాత్రం వెనుతిరిగి చూడాల్సిన పరిస్థితి లేకపోయింది. 21వ డివిజన్ ప్రజలు మొత్తంగా 3096 మంది ఓటర్లంతా కూడా గూండా సంతోష్ వైపు మొగ్గారు. ఎలక్షన్ వస్తుంది అన్నప్పటినుండి డివిజన్ పరిధిలో ఆయనపై పాజిటివ్ వేవ్స్ ప్రారంభమయ్యాయి. అంతటితో ఆగిపోలేదు క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి తిరుగుతూ తన బలాన్ని చూపిస్తూ తాను ఏం చేయదలచుకున్నానో ప్రజలకు సవివరంగా విన్నవించే ప్రయత్నం చేశారు. పెద్దలకు నమస్కరిస్తూ చిన్న లను ఆప్యాయంగా దగ్గరకు తీసుకుంటూ ముందుకు సాగారు. ఎట్టకేలకు విజయం వరించింది. ఇక క్షేత్రస్థాయిలోకి బలంగా వెళ్లే అవకాశం లభించింది. ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాజకీయ క్షేత్రంలో సవినయంగా సగౌరవంగా ముందుకు సాగాలని సగటు డివిజన్ ప్రజలు కోరుతున్నారు. గెలిచిన తర్వాత కూడా ప్రజలను విస్మరించకుండా ప్రతి ఇంటికి తిరుగుతూ వారి ఆశీర్వాదం తీసుకుంటూ ముందుకు వెళ్లడం ఆయన గొప్ప గుణాన్ని చాటుతోంది.

## శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న -తుమ్మల పాండురంగారెడ్డి దంపతులు





పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అమీన్పూర్ డివిజన్ పరిధిలోని శ్రీ దుర్గ భవాని మాత సహిత శ్రీ నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు ఆలయ ప్రాంగణంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. అలాగే నల్ల సత్యనారాయణ రెడ్డి దంపతులు, ఎర్రొల జగన్నాథం దంపతులు కూడా పాల్గొన్నారు. పండితుల మంత్రోచ్చారణల మధ్య భక్తుల సమక్షంలో శివపార్వతుల కళ్యాణం ఘనంగా జరిగింది. అనంతరం భక్తులందరికీ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. హరి సంఖ్యలో భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి, కృష్ణ, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, ఆర్కల మాణిక్ రెడ్డి, నర్సింలు, నల్ల మాధవ్ రెడ్డి, తుమ్మల ప్రభాకర్ రెడ్డి, మహేంద్ర రెడ్డి, కొండకళ్ల శ్రీనివాస్, తుమ్మల ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి మున్సిపాలిటీ లో చైర్మన్, వైస్ చైర్మన్ కాంగ్రెస్ కైవసం



లోకల్ గైడ్ /సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మునిసిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్, వైస్ చైర్మన్ షఫీ హఫీజ్ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది సంగారెడ్డిలో 38 వార్డులకు 22 కాంగ్రెస్, 10 బి ఆర్ ఎస్, ఇండిపెండెన్స్ 3, బిజెపి 2, ఎంఐఎం 1, గెలవడం జరిగింది పూర్తి మెజారిటీ ఉండడంతో కాంగ్రెస్ చైర్మన్, వైస్ చైర్మన్, పదవులకు ప్రమాణస్వీకారం చేయడం తోపాటు మిగతా కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది, చైర్మన్, వైస్ చైర్మన్లు టీజీఐఐసీ నిర్మలా జగ్గారెడ్డి ఆశీస్సులు తీసుకొని సంబరాలు భారీగా చేసుకోవడం జరిగింది.

# మేయర్ పదవి ఒక హోదా కాదు..ఒక బాధ్యత

- మహబూబ్ నగర్ నూతన మేయర్ గుమ్మాల్ మమత శ్రీనివాస్
- అనూహ్య పరిణామాల మధ్య దక్కిన మేయర్ పీఠం
- మొట్టమొదటిసారిగా ఎటువంటి అనుభవం లేకపోయినా దక్కిన మేయర్ పీఠం
- వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానంటున్న మమతా శ్రీనివాస్



మహబూబ్ నగర్ ఫిబ్రవరి 16 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)మేయర్ పదవి ఒక హోదా కాదు ఒక బాధ్యత అని మహబూబ్ నగర్ కార్పొరేషన్ నూతన మేయర్ గుమ్మాల్ మమత శ్రీను ముదిరాజ్ అన్నారు. సోమవారం మహబూబ్నగర్ కార్పొరేషన్ కి నూతన మొట్టమొదటి మేయర్ గా వారు బాధ్యతలు తీసుకుని ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు సహకరించిన కార్పొరేషన్ పరిధిలోని ప్రజలందరికీ నా భర్త శ్రీనివాస్ కి కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డికి సహచర కార్పొరేటర్లు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని వెల్లడించారు. తనకు ఇచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజలకు కోసం పనిచేస్తానని వెల్లడించారు. మేయర్ పీఠం అనేది ఒక బాధ్యత అని దానిని నిర్వర్తించే బాధ్యత తనకు దక్కడం ఒక గౌరవంగా భావిస్తున్నారని అన్నారు. అధికారులు ప్రజలు కార్పొరేటర్లు తనకు అండగా నిలబడాలని ఈ సందర్భంగా కోరారు. మొట్టమొదటిసారిగా మహబూబ్నగర్ మేయర్ పీఠంపై తాను కూర్చోవడం ఒక గర్వకారణంగా భావిస్తున్నానని అన్నారు. మహబూబ్నగర్ కార్పొరేషన్ పరిధిలో ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు. ప్రతి కార్పొరేటర్ సమస్యలను సావధానంగా వింటానని వారి సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని విల్లడించారు. అందుకు ప్రభుత్వంతో మాట్లాడి నిధులు తీసుకువచ్చేందుకు తన సిద్ధంగా ఉన్నానని వెల్లడించారు.



# ప్రజాసేవే పరమావధిగా పదవీ ప్రమాణం

## అశ్వారావుపేట రాజకీయాల్లో మిండా హరి నవశకం!

అశ్వారావుపేట, లోకల్ గైడ్ :పదవులు శాశ్వతం కాదు ప్రజలకు చేసే సేవ మాత్రమే చరిత్రలో నిలిచిపోతుందని నమ్మే నాయకుడు, ప్రజా క్షేత్రంలో అజేయుడు మిండా హరి అశ్వారావుపేట మున్సిపాలిటీలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించారు. ఏఎస్ఆర్ నగర్ 10వ వార్డు కౌన్సిలర్గా ఆయన చేసిన పదవీ ప్రమాణం కేవలం ఒక పదవిని స్వీకరించడం కాదు, ఆ ప్రాంత అభివృద్ధికి అంకితమవ్వడమేనని నిరూపించారు. మిండా హరి అంటే అశ్వారావుపేట రాజకీయాల్లో ఒక సుదీర్ఘ అనుభవం. గతంలో రెండుసార్లు ఎంపీటీసీగా పనిచేసి, తనదైన ముద్ర వేసిన ఆయన, ఇప్పుడు నూతన మున్సిపాలిటీలో కౌన్సిలర్గా అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన నాయకుడి వెన్నంటే ఉంటూ, నిబద్ధత గల అనుచరుడిగా పేరు తెచ్చుకున్న హరి, క్షేత్రస్థాయిలో ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా ఈ విజయాన్ని అందుకున్నారు.పదవీ ప్రమాణం అనంతరం మిండా హరి మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. మున్సిపల్ చైర్పర్సన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ సారథ్యంలో అశ్వారావుపేట పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. వారి అడుగుజాడల్లో నడుస్తూ, వార్డు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. నాపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ఏఎస్ఆర్ నగర్ ప్రజలకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. నాకు దక్కిన ఈ బాధ్యతను ప్రజల సమస్యల పరిష్కారానికే అంకితం చేస్తాను. పట్టణ అభివృద్ధిలో భాగస్వామినై, ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలను అందిస్తానని మిండా హరి స్పష్టం చేశారు. మిండా హరి ప్రమాణ స్వీకారంతో ఏఎస్ఆర్ నగర్ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది. సామాన్య కార్యకర్త నుంచి కౌన్సిలర్ స్థాయికి ఎదిగిన ఆయన ప్రస్థానం అందరికీ స్ఫూర్తిదాయకమని స్థానికులు కొనియాడుతున్నారు. హరి నాయకత్వంలో తమ వార్డు రూపురేఖలు మారుతాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఒక్క ఓటు విజయం నాలో బాధ్యతను మరింత పెంచింది..!

- 53వ డివిజన్ భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్ రమేష్ కుమార్



- మహబూబ్ నగర్ ఫిబ్రవరి 16 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)మహబూబ్ నగర్ కార్పొరేషన్ పరిధిలోని 53వ డివిజన్లో ఒక్క ఓటుతో తాను గెలుపొందడం నాలో మరింత బాధ్యతను పెంచిందని డివిజన్ కార్పొరేటర్ రమేష్ కుమార్ అన్నారు. భారతీయ జనతా పార్టీ తరఫున తాను కార్పొరేటర్ గా నిలబడినందుకు తాను గర్విస్తున్నారని వెల్లడించారు. తనకు ఓటు వేసిన ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేటర్ గా ప్రమాణ స్వీకారం చేసినట్టు వెల్లడించారు. ప్రజల అభీష్టానికి అనుగుణంగా నడుచుకుంటానని వెల్లడించారు. ప్రజలు ఏ సమస్య ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యతను ఇస్తానని వెల్లడించారు. పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ సహకారంతో ఎక్కువ మొత్తంలో నిధులు తీసుకువచ్చి డివిజన్ ను అభివృద్ధి చేస్తానని వెల్లడించారు.

# వికారాబాద్ మున్సిపల్ చైర్మన్ ఏకగ్రీవం గడ్డం అనన్య

## వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి

వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సుదీర్



లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లాప్రతినిధి :వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గా ఏకగ్రీవంగా ఎన్నికై, ప్రమాణ స్వీకారం చేసి, పదవీ బాధ్యతలు స్వీకరించిన 17 వ వార్డు కౌన్సిలర్, గడ్డం అనన్య. (వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కుమార్తె ).ముందుగా నూతనంగా ఎన్నికైన 34 మంది వార్డు కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించిన ఇంచార్జి ఎన్నికల అధికారి, జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్.అనంతరం వైస్ చైర్మన్ గా 10 వ వార్డు కౌన్సిలర్ అర్ధ సుధాకర్ రెడ్డి ని ఎన్నుకున్న కౌన్సిలర్లు.ఎక్స్ అఫీషియో మెంబర్ హోదాలో సమావేశానికి హాజరైన వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్.ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ గడ్డం అనన్య, వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.

# అత్తాపూర్ న్యాయవాది ఖదీర్ అత్యాశేసన్ నిందితులను వెంటనే అరెస్టు చేయాలి .

ఐఎల్ పి ఏ రాష్ట్ర నాయకులు కట్టెల శివకుమార్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 ( లోకల్ గైడ్)అత్తాపూర్ న్యాయవాది ఖాదిర్ హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని ,ఐ ఎల్ పి ఏ రాష్ట్ర నాయకులు,ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ డిమాండ్ చేశారు సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అత్తాపూర్ లో న్యాయవాది ఖదీర్ హత్యను తీవ్రంగా ఖండించారు .నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు న్యాయవాదులపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణ న్యాయవాదుల భద్రతా చట్టం అమలు చేయాలని కోరారు రాష్ట్రంలో ఎంతోమంది న్యాయవాదులపై దాడులు జరుగుతున్న ప్రభుత్వం ఇంతవరకు న్యాయవాదల చట్టం తేకపోవడం దుర్మార్గమని న్యాయవాదుల రక్షణ కల్పించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని తెలపడం జరిగింది

# ప్రశాంతంగా గద్వాల పురపాలక చైర్పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక.

- ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఓటు వినియోగించుకున్న ఎంపీ మల్లు రవి.
- ఎన్నికైన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించిన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగరావు.




గద్వాల, లోకల్ గైడ్:గద్వాల పురపాలక సంఘం చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికను రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించినట్లు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగరావు తెలిపారు. సోమవారం గద్వాల పురపాలక సంఘం కార్యాలయంలో కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహించి 37 వార్డుల సభ్యులుగా ఎన్నికైన కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం, చైర్ పర్సన్, వైస్ చైర్మన్ పదవుల ఎన్నిక కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్



నర్సింగరావు అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా ఎన్నికైన సభ్యులతో అదనపు కలెక్టర్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్నం 12:30 గంటలకు చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ తరపున 33వ వార్డు నుంచి కౌన్సిలర్ గా ఎన్నికైన జయలక్ష్మిని చైర్ పర్సన్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపున 35వ వార్డు నుంచి ఎన్నికైన ఎండి బాబర్ ప్రతిపాదించగా, 28వ వార్డు నుంచి కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన చంద్రశేఖర్ బలపరిచారు. బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసి 23వ వార్డు సభ్యురాలిగా గెలుపొందిన అనిత కుమారిని అదే పార్టీ నుంచి ఏడవ వార్డు సభ్యుడిగా గెలుపొందిన జగదీష్ చైర్ పర్సన్ అభ్యర్థిగా ప్రకటించగా, 20వ వార్డు సభ్యులు నరసింహులు ఆమె అభ్యర్థిత్వాన్ని బలపరిచారు. చేతులెత్తే విధానంలో ఇరు పార్టీల నుంచి చైర్పర్సన్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారిలో మొదట అనిత కుమారికి చేతులెత్తే విధానంలో ఓటు వేయాల్సిందిగా అదనపు కలెక్టర్ నర్సింగరావు కోరారు. బిఆర్ఎస్ నుంచి గెలుపొందిన 11మంది సభ్యులు అనిత కుమారికి మద్దతుగా చేతులెత్తే విధానం ద్వారా మద్దతు ప్రకటించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ తరపున చైర్పర్సన్ అభ్యర్థిగా బరిలో నిలిచిన జయలక్ష్మికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికైన 16 మంది, స్వతంత్ర అభ్యర్థులుగా గెలుపొందిన ఇరువురు, ఎంఐఎం నుంచి గెలుపొందిన ఒకరు మొత్తం 19 మంది కౌన్సిల్ సభ్యులు, ఎక్స్ అఫీషియో సభ్యులుగా చేతులెత్తే విధానంలో నాగర్కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు మల్లు రవి చెయ్యి ఎత్తు విధానం ద్వారా ఓటు వేయడంతో మొత్తం కోరంకు కావలసిన 20 మంది మద్దతు ఉండడంతో జయలక్ష్మిని గద్వాల పురపాలక సంఘం చైర్పర్సన్ గా ఎన్నికైనట్లు అదనపు కలెక్టర్ నర్సింగరావు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి మాత్రమే విప్ జారీ చేయడం జరిగిందని, ఇతర పార్టీల నుంచి విప్ జారీ చేయబడలేదని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నర్సింగరావు పేర్కొన్నారు. అనంతరం వైస్ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ నుంచి 14వ వార్డు సభ్యుడు శంకర్ ను 9వ వార్డు నుంచి కాంగ్రెస్ సభ్యులుగా గెలుపొందిన రామలింగేశ్వర కామ్లే ప్రతిపాదించగా, 3వ వార్డు నుంచి అదే పార్టీ అభ్యర్థిగా గెలుపొందిన నాగులు బలపరిచారు. బిఆర్ఎస్ పార్టీ వైస్ చైర్మన్ అభ్యర్థిగా 21 వార్డు నుంచి గెలుపొందిన పులిపాటి వెంకటేష్ ను 20వ వార్డు సభ్యులు నరసింహులు ప్రతిపాదించగా, ఐదవ వార్డ్ సభ్యులు చిన్నసంటన్న బలపరిచారు. మొదట పులిపాటి వెంకటేశు కు చేతులెత్తే విధానంలో ఓటు వేయాల్సిందిగా అదనపు కలెక్టర్ నర్సింగరావు కోరగా 11 మంది సభ్యులు అతనికి మద్దతు పలికారు. కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలో నిలిచిన శంకర్ కు 16 మంది కాంగ్రెస్ సభ్యులతోపాటు, స్వతంత్ర అభ్యర్థులుగా గెలుపొందిన ఇరువురు,



ఎంఐఎం నుంచి గెలుపొందిన ఒకరు మొత్తం 19 మంది కౌన్సిల్ సభ్యులు, ఎక్స్ అఫీషియో సభ్యులుగా చేతులెత్తే విధానంలో నాగర్కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు మల్లు రవి చేతులెత్తే విధానం ద్వారా ఓటు వేయడంతో మొత్తం కోరంకు కావలసిన 20 మంది మద్దతు ఉండడంతో శంకర్ ను వైస్ చైర్మన్ గా ఎన్నికైనట్లు అదనపు కలెక్టర్ నర్సింగరావు ప్రకటించారు. అనంతరం చైర్పర్సన్ గా ఎన్నికైన జయలక్ష్మి తో, వైస్ చైర్మన్ గా ఎన్నికైన శంకర్ తో అదనపు కలెక్టర్ నర్సింగరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, ఇతర ఎన్నికల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని కలిసిన నూతన కౌన్సిలర్లు

## నూతన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్) షాద్ నగర్ మున్సిపల్ కౌన్సిలర్ లుగా ఎన్నికైన నందారం అశోక్,వాని పాండురంగ రెడ్డి,అరిఫా బేగం (అడ్డుఅజాజ్) మరియు బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఎమ్మెల్సీ నవీన్



రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తాండ్ర వెంకట్ రెడ్డి,పోమాల్ పల్లి సర్పంచ్ భూపాల్ రెడ్డి,భాను శర్మ,దినేష్ సాగర్, రామ్ నగర్ లడ్డు తదితరులు పాల్గొన్నారు.

# ఏదులాపురంలో కాంగ్రెస్ జయకేతనం



(ఖమ్మం లోకల్ గైడ్ )ఏదులాపురం నూతన మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన పోకబత్తిని అనిత గారిని మరియు వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ గారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన పొంగులేటి ప్రసాద్ రెడ్డి గారు

# ప్రశాంతంగా వికారాబాద్ మున్సిపల్ ప్రత్యేక సమావేశాలు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దిశానిర్దేశం కట్టుదిట్టమైన ఏర్పాట్లు




లోకల్ గైడ్,వికారాబాద్: సభ్యులతో ప్రమాణ స్వీకారం చే సిన వికారాబాద్ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల ప్రత్యేక సమావేశాలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. నూతనంగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారం, చైర్ పర్సన్/వైస్ చైర్ పర్సన్ ల ఎన్నిక కోసం నిర్వహించిన ఈ ప్రత్యేక సమావేశాలకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్ మార్గనిర్దేశంలో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. వికారాబాద్ మున్సిపల్ సమావేశానికి అదనపు కలెక్టర్ సుధీర్ ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించగా, కొడంగల్ మున్సిపాలిటీకి అదనపు కలెక్టర్ రాజేశ్వరి,తాండూర్ మున్సిపాలిటీ కి డి ఆర్ ఓ మంగీ లాల్, పరిగి మున్సిపాలిటీ కి ఆర్ డి ఓ వాసు చంద్ర బాధ్యతలు నిర్వర్తించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన మేరకు ఉదయం 11.00 గంటలకు ప్రత్యేక సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఆయా పార్టీల వారీగా సభ్యులు సమావేశ మందిరాలలోకి చేరుకోగా, తెలుగు అక్షరమాలను అనుసరిస్తూ వరుస క్రమంలో నూతనంగా ఎన్నికైన సభ్యులతో ప్రిసైడింగ్ అధికారులు ముందుగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఎక్స్ అఫీషియో సభ్యులుగా హోదా కలిగిన ఎమ్మెల్యేలు సైతం స్పెషల్ మీటింగ్ లకు చైర్ పర్సన్/ వైస్ చైర్ పర్సన్ ఎన్నికలో పాల్గొన్నారు.మద్యాహ్నం 12.30 గంటలకు సరిపడా కోరం ఉందని నిర్ధారించుకున్న మీదట ఎన్నిక ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. వికారాబాద్ చైర్మన్ పదవి కోసం కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం అనన్య ను బలపర్చారు. దీంతో అధికారులు చేతులెత్తే విధానం ద్వారా ఎన్నిక జరిపించారు. ప్రిసైడింగ్ అధికారి ప్రకటించి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి క్షేత్రస్థాయిలో స్వీయ పర్యవేక్షణ జరుపుతూ, ఎలాంటి గందరగోళానికి తావులేకుండా ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ, వీడియో చిత్రీకరణ నడుమ పూర్తి పారదర్శకంగా ఈ ఎన్నికల ప్రక్రియను జరిపించారు.ఇదే తరహాలో కొడంగల్ మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్ ఎం ప్రశాంత్ కుమార్,వైస్ చైర్ పర్సన్ గా మూడవత్ శంకర్,, పరిగి లో మున్సిపల్ చైర్ పర్సన్ గా కుడుముల రజిత , వైస్ చైర్ పర్సన్ గా హనుమంతు, తాండూర్ లో మున్సిపల్ చైర్ పర్సన్ గా పట్లోళ్ల నీరజ,వైస్ చైర్ పర్సన్ గా అబ్దుల్ రాజాక్ లను ఎన్నుకున్నారు. చైర్ పర్సన్ ల ఎన్నికను పురస్కరించుకుని ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా మున్సిపల్ కార్యాలయాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. వికారాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద పోలీసు అధికారులు బందోబస్తును పర్యవేక్షించారు.

# కౌన్సిలర్ ఎస్పి శివను సన్మానించిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికలలో 26వ వార్డు నుండి బీఆర్ఎస్ పార్టీ నుండి నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ ఎస్పీ శివ ప్రమాణ స్వీకారం అనంతరం ఈరోజు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కౌన్సిలర్ ఎస్పీ శివను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వేదపండితులు భాను శర్మ తదితరులు పాల్గొన్నారు.

# తప్పు చేయనప్పుడు తల దాచుకోవడం ఎందుకు?

- ఓటమిని జీర్ణించుకోలేక పోలీసులపై దాడి!

- ఆగ్రహం వ్యక్తం చేసిన పార్టీ ముఖ్య నాయకులు.



లోకల్ గైడ్/ తాండూర్: బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఏ తప్పు చేయనప్పుడు ఎందుకు పరారీలో ఉన్నారని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు రోహిత్ రెడ్డిని ప్రశ్నించారు. సోమవారం మున్సిపల్ చైర్పర్సన్ నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి మాట్లాడుతూ...కుట్రలు కుతంత్రాలు చేసి ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసిన కూడా తాండూర్ ప్రజలు ఓటుతో రోహిత్ రెడ్డికి బుద్ధి చెప్పారని ఆగ్రహించారు.ఈ క్రమంలో ఓటమిని జీర్ణించుకోలేక ఉన్మాదంతో కౌంటింగ్ సెంటర్ వద్ద ఎన్నికల విధులలో ఉన్న పోలీసు అధికారుల మీద దాడి చేసి పరారీలో ఉన్నారని వ్యాఖ్యానించారు.ఒక వేళ దాడి చేయనప్పుడు, తప్పు చేయనప్పుడు బహిరంగంగా చర్చకు రావాలని సవాల్ చేశారు. పైగా చేసిందంతా చేసి సమర్థించుకోవడం సిగ్గుచేటు అని ఎద్దేవా చేశారు. ఇలాంటి దాడులు, దౌర్జన్యాలు రోహిత్ రెడ్డి రౌడీయిజానికి నిదర్శనమని పునరుద్ఘాటించారు.చట్టాన్ని కాపాడే పోలీసుల మీద దాడి చేసిన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పైన చట్టరీత్య కఠినమైన చర్యలు తీసుకోవాలని తాండూరు ప్రజలు కోరుకుంటున్నారన్నారు.అదే విధంగా చేసిన తప్పును కప్పిపుచ్చుకోవాడనికీ అధికార పార్టీపై నిందలు మోపడం నీ పిరికితనం, దొంగ పనులకు నిదర్శనం అని విమర్శించారు.కౌటింగ్ రోజు నీ పార్టీ నీ అభ్యర్థులు ఓడిపోయారనే ఫ్రాస్టేషన్ లో డ్రగ్స్ తీసుకొని ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులపై చేయ్యి చేసుకోవడం అనేది నీకు ఎంత వరకు సమంజసం? అక్కడ ఉన్న వారిని రెచ్చగొట్టి శాంతి భద్రతలకు భంగం కలిగించిన నీపై కేసులు కాకపోతే మరేం ఔతుంది అని ప్రశ్నించారు.కాబట్టి చట్టం తనపని తాను చేసుకుంటుందని, దీనిలో ఎలాంటి రాజకీయ ప్రమేయం లేదని గుర్తు చేశారు.

# అయ్యో! పాపం కండువా కరువాయే!

- పార్టీ మారిన డాక్టర్ కు కండువా దొరకపాయె.

- డాక్టర్ సంపత్ కుమార్ పై కాంగ్రెస్ నాయకుల వ్యంగ్య అస్త్రాలు.



లోకల్ గైడ్/తాండూర్: అయ్యో! పాపం పార్టీ మారిన డాక్టర్ సంపత్ కుమార్ కు బిఆర్ఎస్ కండువా దొరకక పాయె అని కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు వ్యంగ్యాస్త్రాలు విసురుతున్నారు. ఈ వార్త సోమవారం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. వివరాల్లోకి వెళితే... కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం పనిచేసిన వ్యక్తి, తాండూర్ పట్టణంలోని బాలాజీ హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్ ఇటీవల ముగిసిన మున్సిపల్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరిన విషయం విదితమే. అయితే బిఆర్ఎస్ పార్టీలో చేరి దాదాపు నెల రోజులు గడుస్తున్న ఇప్పటివరకు, ఏ వేదిక పైన కనీసం ఆయనకు కండువా కప్పలేరు. ఇంతకు డాక్టర్ సంపత్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ నాయకులేనా? ఒకవేళ బిఆర్ఎస్ నాయకులయితే కండువా ఎందుకు ధరిస్తలేరనే గుసగుసలు సోషల్ మీడియా వేదికగా వినిపిస్తున్నాయి.ఇది ఎక్కడి వరకు వెళ్తుందో, ముందు ముందు ఏం జరుగుతుందో వేచి చూడాలి మరి.

# ఘనంగా డాక్టర్ సంపత్ జయంతి వేడుకలు.

- శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ శ్రేణులు.



లోకల్ గైడ్/తాండూర్: బివిజి ఫౌండేషన్ చైర్మన్, బాలాజీ హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్ జయంతి వేడుకలను, రోహిత్ రెడ్డి నివాసంలో బిఆర్ఎస్ శ్రేణులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో కేక్ తినిపిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విట్టల్ రెడ్డి, ఎన్నికల ఇన్చార్జ్ శ్రీశైల్ రెడ్డి మాట్లాడుతూ... డాక్టర్ సంపత్ కుమార్ భవిష్యత్తులో ఉన్నతంగా రాణించాలని, వారి జీవితం శోభాయమానంగా ఉండాలని, రాజకీయంలో ఉన్నత పదవులను అధిరోహించాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# బంజారా సమాజానికి ఆధ్యాత్మిక మార్గదర్శి సంతు సేవాలాల్.

- ఆయన బోధనలతో బంజారా ప్రజల జీవనశైలిలో మార్పులు.
- ఈ నెల 20న సేవాలాల్ 316 అవతరణ మహోత్సవ వేడుకలు.
- బంజారాలు, భక్తులు బారి సంఖ్యలో పాల్గొనాలి.
- నిర్వాహకులు రామావత్ సురేందర్ నాయక్ మహారాజ్.
- శ్రీ శ్రీ సంతోష్ సేవాలాల్ మహారాజ్ కరపత్రం విడుదల.




లోకల్ గైడ్/ తాండూర్: సంతు సేవాలాల్ మహారాజ్ బంజారా (లంబాడీ) సమాజానికి ఆధ్యాత్మిక మార్గదర్శి.ఆయన బోధనలు బంజారా ప్రజల జీవనశైలిలో, ఆచారాలలో, సామాజిక చైతన్యంలో ముఖ్యమైన మార్పులు తీసుకొచ్చాయి అని యాడి బాపుగడ్ దేవస్థాన నిర్వాహకులు రామావత్ సురేందర్ నాయక్ మహారాజ్ తెలిపారు. సంతు సేవాలాల్ మహారాజ్ 316 అవతరణ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా సురేందర్ నాయక్ మాట్లాడుతూ... సంతు సేవాలాల్ బోధనలు బంజారా జాతి జీవిత విధానంలో అనేక మార్పులు తీసుకొచ్చాయని అన్నారు. ముఖ్యంగా సేవాలాల్ బోధనలు..ఏకదైవ భక్తి ఒకే పరమాత్మను ఆరాధించడం.మద్యపానం, చెడు అలవాట్లకు దూరం, శుభ్రమైన జీవనం.సమానత్వం, కుల, వర్గ భేదాలకు వ్యతిరేకం.నైతిక విలువలు... నిజాయితీ, క్రమశిక్షణ, పరస్పర గౌరవం.సంస్కృతి పరిరక్షణ బంజారా సంప్రదాయాలను కాపాడుకోవడం అనేవి ప్రధానమైనవి.అదేవిధంగా బంజారా సమాజంలో వచ్చిన మార్పులు...మద్యపానం తగ్గించే ఉద్యమాలు,విద్యపై అవగాహన పెరగడం,సామాజిక ఐక్యత బలపడటంపండుగలు, జాతరలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించడంమహిళల పాత్రకు గౌరవం పెరగడం వంటి మార్పులు నేటి బంజారా సమాజంలో స్పష్టంగా కనిపిస్తున్నాయని స్పష్టం చేశారు. కావున ఈనెల 20న నిర్వహించబోయే సంతు సేవాలాల్ అవతరణ దినోత్సవ బోగ్ పూజ, ఆధ్యాత్మిక, సాంస్కృతిక వేడుకలకు బంజారా సమాజం, ఆయన భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. వేడుకల నిర్వహణ స్థలం పెద్దేముల్ మండల పరిధిలోని కందనెల్లి తండా సమీపంలో గల జహీరాబాద్ రోడ్డు మార్గంలో ఉంటుందని తెలిపారు.

## బండలాగుడు పోటీలను ప్రారంభించిన మాజీ జెడ్పీటిసి విశాల శ్రావణ్ రెడ్డి





( లోకల్ గైడ్ షాద్ నగర్)కేశంపేట మండలంలోని అల్వాల గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా బండలాగుడు పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేశంపేట మాజీ జెడ్పీటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సురేష్ రెడ్డి, డిప్యూటీ సర్పంచ్ మల్లేష్, కమిటీ ప్రెసిడెంట్ మెంబర్స్, శ్రీనివాస్ మాధపురం మల్లేష్, తిరుమల రెడ్డి వెంకటేష్, చేగురి శ్రీశైలం పాండు = శంకరయ్య,ూా చంద్ర శేఖర్, నరేష్ కుమార్. కుమ్మరి రాజు, మహేందర్ తదితరులు, మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిరకాల వాంఛ నెరవేరిన వేళ

# - మున్సిపల్ చైర్పర్సన్ గా పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి.

- వైస్ చైర్మన్ గా అబ్దుల్ రజాక్.



లోకల్ గైడ్/తాండూర్: కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆశీస్సులతో తాండూరు మున్సిపల్ చైర్మన్ గా పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ క్రమంలో నీరజ బాల్ ప్రమాణం శ్రీకారం చేశారు. ఈ నేపథ్యంలో చైర్మన్, వైస్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన నీరజ, అబ్దుల్ రజాక్, కౌన్సిలర్లకు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...తాండూర్ మున్సిపల్ అభివృద్ధికీ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ లు అందరూ సమన్వయంతో పని చేసి పట్టణ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలన్నారు. పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యేగా నా సహాయ, సహాకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి మాట్లాడుతూ... 15 సంవత్సరాల చైర్మన్ కళా నేడు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆశీస్సులతో నెరవేరేందని అన్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి మా కుటుంబం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా నాకు ఓటేసి గెలిపించిన నా వార్డు ప్రజలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ... రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే సహకారంతో పార్టీలకతీతంగా తాండూర్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని స్పష్టం చేశారు.

# శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలలో పాల్గొన్న

-మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ పరిధిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించ బడ్డాయి. ఈ సందర్భంగా కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ శ్రీరామ్ నగర్ కాలనీ ఏ-బ్లాక్, ప్రేమ్ నగర్ కాలనీ ఏ-బ్లాక్ ప్రాంతాల్లోని ఆలయాలలో జరిగిన ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి ఒక్కరికి దేవాదిదేవుడు శివయ్య ఆశీస్సులు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో పాటు సీనియర్ నాయకులు జే. బలరాం యాదవ్, ఎల్లారెడ్డి, అశోక్, చెంగయ్య, ఉజ్జిని శ్రీనివాస్, చలపతి, నర్సింహా రెడ్డి, రమేష్ యాదవ్, శారద, ఉజ్జిని శ్రీరామ్, నరేందర్ రెడ్డి, నాగరాజు యాదవ్, రంగారెడ్డి, వెంకటేష్, అభి అక్షయ్, మొహ్మద్ వసీం, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో బీసీ లు మున్సిపల్ చైర్మెన్ గా ఎన్నికపట్ల హర్షం



మిర్యాలగూడ ఫిబ్రవరి 16 (లోకల్ గైడ్ తెలంగాణ )జిల్లాలో ఇటీవల జరిగిన మూడు మున్సిపల్ ఒక కార్పొరేషన్ ఎన్నికల్లో ముగ్గురు బీసీలు మిర్యాలగూడ,చండూరు,దేవరకొండ లలో మున్సిపల్ చిలుకూరి సుధ, పున్న.శైలజ,కోడి శ్రీనివాస్ లు చైర్మన్ లు గా ఎన్నిక కావడం పట్ల బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాపోలు పరమేష్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మిర్యాలగూడలో ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా బీసీలకు 50 శాతం పదవులు దక్కినట్టు అయిందన్నారు జనరల్ స్థానాల్లో కూడా బీసీలు పోటీపడి గెలుపొందడం శుభ పరిణామం అన్నారు. భవిష్యత్తు ఎన్నికల్లో కూడా బీసీ లు పోటి చేసిన బీసీ లను గెలిపించి ఐక్యతను చాటాలన్నారు.హక్కుల సాధన కొరకు బీసీ లంత ఏకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఉద్యోగుల సంఘం నాయకులు పసుల కాశీ యాదవ్ అంబటి శ్రీనివాస్ మెండ వెంకట్ వడ్డేపల్లి వెంకటేష్ సోమలింగం రాంబాబు శ్రీనివాస్ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ న్యూస్): హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలను స్వీకరించిన కలెక్టర్, హనుమకొండ, ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశపు హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ ఎన్. రవి వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 89 అర్జీలను అందజేసినట్లుఅధికారులుతెలిపారు.ఈసమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణి అర్జీలను సంబంధిత శాఖల అధికారులు, తహసిల్దార్లను తక్షణమే పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈకార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్,డి ఆర్ డి ఓ మేన శ్రీను,సిపిఓ సత్యనారాయణరెడ్డి,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించాలి కలెక్టర్ కు మాజీ సర్పంచ్ లు వినతి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16. (లోకల్ గైడ్). గ్రామాల్లో తాము చేసిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని మాజీ సర్పంచ్ లు కోరారు. నల్లగొండ కలెక్టరేట్ లోని ప్రజావాణిలో పెండింగ్ బిల్లులు చెల్లించాలని సోమవారం ఆ మండలంలోని 29 గ్రామాల సర్పంచ్ లు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 నుంచి 2024 వరకూ తమ గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. ఇటీవల కేంద్ర విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి తమ బిల్లులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. నిడమనూరు మండలంలో రూ.1.26 కోట్ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. రాష్ట్రం ప్రభుత్వం స్పందించి వెంటనే తమ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కేశ శంకర్, పీ. సంధ్యారాణి, ఎన్. రామలింగమ్మ, ఏ. నర్మద, తదితరులు పాల్గొన్నారు.

## భారత సైన్యంలో అగ్నివీర్‌గా చేరండి

# దరఖాస్తులు ప్రారంభం

రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): భారత సైన్యంలో అగ్నివీర్‌గా చేరేందుకు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమయ్యాయి. జనన తేదీలు: 01 జూలై 2005 నుంచి 01 జూలై 2009 వరకు (రెండు తేదీలు కలుపుకొని) జన్మించిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని భారత సైన్యంలో చేరి దేశ సేవలో భాగస్వాములు అయ్యే అవకాశం ఉంది. ఆసక్తి గల వారు 01 ఏప్రిల్ 2026 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. యువత తమ భవిష్యత్తును నిర్మించుకోవడంతో పాటు దేశ భద్రతలో భాగస్వాములు కావడానికి ఇది గొప్ప అవకాశం. మరిన్ని వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించి, నిర్ణీత గడువులోపు దరఖాస్తు చేయగలరు.

## కొలువుదీరిన పురపాలక 'పాలకులు':

## నూతన మేయర్, చైర్మన్లకు మంత్రి పొంగులేటి శుభాకాంక్షలు



ఖమ్మం:లోకల్ గైడ్:ఖమ్మం : ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలకు నూతనంగా ఎన్నికైన మేయర్, చైర్మన్లతో పాటు, డిప్యూటీ మేయర్, వైస్ చైర్మన్లు , నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఈ నూతన సారథులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పట్టణాల అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు.కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ తొలి మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన మూడ్ గణేష్ (సీపీఐ), డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన సిరిపురపు లలిత (కాంగ్రెస్)లకు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. వీరితో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లను ఆయన అభినందించారు. మధిర మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కోట ధనమూర్తి, సత్తుపల్లి చైర్మన్ రెహానా బేగం, వైస్ చైర్మన్ బొంతు సుమలత, వైరా చైర్మన్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, అశ్వారావుపేట చైర్మన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, ఏదులాపురం చైర్మన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరిలకు మంత్రి పొంగులేటి శుభాకాంక్షలు తెలుపుతూ.. వారంతా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆదర్శవంతమైన పాలన అందించాలని సూచించారు.పట్టణాల్లోని ప్రతి వార్డు, డివిజన్ అభివృద్ధి చెందాలంటే కౌన్సిలర్లు, కార్పొరేటర్లతో కూడిన పూర్తి పాలకవర్గం పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వార్డులు, డివిజన్లలోని మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నూతన పాలకవర్గాలు పనిచేయాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పట్టణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.

# గుండె ఆపరేషన్ నిమిత్తమై చిన్నారికి మూడు యూనిట్ల రక్తం అందజేత

మానవత్వాన్ని చాటిన రక్తదాతలు సంతోష్ రెడ్డి,రోహిత్, విక్రమ్



లోకల్ గైడ్ తెలంగాణ కామారెడ్డి ప్రతినిధి కామారెడ్డి జిల్లా సదాశినగర్ మండలం మల్లుపేట్ గ్రామానికి చెందిన ఏడు సంవత్సరాల చిన్నారి కళ్యాణికి గుండె ఆపరేషన్ నిమిత్తమై సికింద్రాబాద్ లోని కిమ్స్ వైద్యశాలలో ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు సామల సంతోష్ రెడ్డి, రోహిత్,విక్రమ్ లు మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి రక్తదానం చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ధర్మారావుపేట గ్రామానికి చెందిన సామల సంతోష్ రెడ్డి 47 వ సారి రక్తదానం చేయడమే కాకుండా తన తోటి సాఫ్వేర్ ఉద్యోగులను కూడా రక్తదానంలో భాగస్వాములుగా చేయడం చిన్నారి ప్రాణాలను కాపాడడం కోసం ముందుకు రావడం అభినందనీయమని అన్నారు,రక్తదాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం కోసం నిరంతరాయంగా పనిచేస్తున్నామని రక్త దానం చేయడానికి యువత ముందుకు రావాలని రక్త కొరత లేని సమాజం కోసం కృషి చేస్తామని అన్నారు.

## కాటేదాన్ లో రూ. 15.34 లక్షలతో

## డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన.



రాజేంద్ర నగర్ ఫిబ్రవరి 16, ( లోకల్ గైడ్ ): రాజేంద్ర నగర్ నియోజకవర్గంలోని ప్రతి కాలనీ, బస్తీ లో శాశ్వత భూ గర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు జలమండలి అధికారులు ప్రణాళికలు రూపొందించాలని రాజేంద్రనగర్ నఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ఆదేశించారు. సోమవారం కాటేదాన్ టిఎన్జిఓస్ సాయి కాలనీలో సుమారు రూ. 15.34 లక్షలతో చేపట్టనున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు అధికారులు, స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ ఆధ్వర్యంలో చేపట్టే ఈ డ్రైనేజీ పనులను సాయి కాలనీలోని బాప్టిస్ట్ చర్చి సమీపంలోని ఇంటి నెంబర్ 8-7-13/1007 నుంచి ఇ నెంబర్ 8-7-13/851/1 వరకు 250ఎం ఎం దయా ఎస్ డబ్ల్యూ జీ పైప్‌లైన్ నిర్మాణం జాయింటింగ్ పనులను చేపట్టానున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూనియోజకవర్గంలోని ప్రతి కాలనీలో డ్రైనేజీ సమస్యలు లేకుండా శాశ్వత పరిష్కారం చూపడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీ పడే ప్రసక్తే లేదని, నాణ్యతా ప్రమాణాలతో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, జలమండలి అధికారులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో సొంతింటి కల సహకారం.



లోకల్ గైడ్/బంట్వారం: ప్రజా పాలనలో భాగంగా పేదల సొంతింటి కలలను నిజం చేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం గ్రామీణ ప్రాంతాల్లో మంచి స్పందన పొందుతోంది. ఈ క్రమంలో బంట్వారం గ్రామానికి చెందిన మైసగళ్ల అపర్ణకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో ఇంటి నిర్మాణానికి శుభారంభంగా ముగ్గు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కె. గోపాల్, ఫీల్డ్ అసిస్టెంట్ ఎం. రమేష్, ఇంద్రమ్మ కమిటీ సభ్యుడు దొరేటి సుధాకర్, వార్డు సభ్యుడు రాజ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు అల్లంపల్లి శ్రీనివాస్, సిద్ధిరాములు, ప్రభాకర్, నర్సింలు పాల్గొన్నారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో ముగ్గు వేయడంతో అపర్ణ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ..ప్రభుత్వం అందిస్తున్న గృహ పథకాల వల్ల పేద కుటుంబాలు సురక్షిత నివాసాన్ని పొందుతున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్ల మంజూరు జరిగేలా చర్యలు కొనసాగుతాయని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు.

## పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి.....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ న్యూస్):కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నాది:సోమవారం రోజున హనుమకొండవరంగల్ పశ్చిమ నియోజకర్గంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది, బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు ప్రజాపాలనకి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాజీపేట కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుంటి కుమారస్వామిఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బాలసముద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు,అనంతరం పార్టీలో చేరినవారిని ఉద్దేశించి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ కండువా ఒంటి మీద ఉండడం ఒక గౌరవప్రదం అని అ గౌరవాన్ని అలాగే కాపాడాలని కోరారు, ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత తనదేనని అన్నారు,ప్రతి నిమిషం అందుబాటులో ఉంటానని ఎవరికి ఏ సమస్య ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు.ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు అబూబకర్, రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి,తదితరులు ఉన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరినవారిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సర్వర్, షేక్ గులాం రసూల్, యూసుఫ్, రాజు,విఘ్నేశ్, రవి తో పాటు గాసుమారు 40 మంది నాయకులు కార్యకర్తలు చేరినట్లు తెలియజేశారు.

## వనపర్తి మున్సిపాలిటీ లో కొలువుదీరిన నూతన పాలకవర్గం

**వనపర్తి మున్సిపల్ ఛైర్ పర్సన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన మాధవి మిడిదొడ్డి, వైస్ ఛైర్ పర్సన్ గా గురకొండ మధుసూదన్ గౌడ్వనపర్తి మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన 33 మంది సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించిన ప్రత్యేక అధికారి ఆర్డీఓ సుబ్రమణ్యం**





వనపర్తి జిల్లా ఫిబ్రవరి 16 ( లోకల్ గైడ్ )వనపర్తి పట్టణం లో ఫిబ్రవరి 11న జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎన్నికైన 33 మంది సభ్యులను జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాల మేరకు వనపర్తి మున్సిపాలిటీలో పరోక్ష విధానం ద్వారా ఛైర్ పర్సన్, వైస్ ఛైర్ పర్సన్ ఎన్నిక కొరకు సోమవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో సభ్యుల ప్రమాణ స్వీకారం అనంతరం నూతన పాలకవర్గం కొలువుదీరింది. మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికల్లో విజయం సాధించిన కౌన్సిలర్లు అందరికి ప్రత్యేక అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఉదయం 11 గంటలకు కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం 12.30 గంటలకు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ కూడా ప్రశాంతంగా ముగిసింది. 33 మంది సభ్యులున్న వనపర్తి మున్సిపాలిటీ లో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు చట్ట ప్రకారం 17 మంది సభ్యుల కోరం అవసరం ఉండగా, సమావేశానికి 22 మంది(20 మంది కాంగ్రెస్+ ఇద్దరు స్వతంత్రులు) సభ్యులు హాజరయ్యారు. కోరం సభ్యుల ప్రతిపాదన మేరకు అధికారులు ఛైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికను నిర్వహించారు. ఈ ఎన్నికల్లో వనపర్తి పురపాలిక ఛైర్ పర్సన్గా కాంగ్రెస్ అభ్యర్థి మాధవి మిడి దొడ్డి పేరును 13వ వార్డు కౌన్సిలర్ బొడ్డుపల్లి పరుశురాం ప్రతిపాదించగా 4వ వార్డు కౌన్సిలర్ గంధం శరవంద బలపరిచారు. మరో అభ్యర్థి పేరు ప్రతిపాదనకు రాకపోవడంతో మాధవి మిడిదొడ్డి ను ఛైర్ పర్సన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రత్యేక అధికారి ప్రకటించారు. అనంతరం వైస్ ఛైర్ పర్సన్ గా గురకొండ మధుసూదన్ గౌడ్ పేరును 5వ వార్డు కౌన్సిలర్ బాపన్ పల్లి వెంకటేశ్వర్లు ప్రతిపాదించగా, 31వ వార్డు కౌన్సిలర్ బి. విజయలక్ష్మి బలపరిచారు. మరో పేరు ప్రతిపాదనకు రాకపోవడంతో వైస్ ఛైర్ పర్సన్ గా గురుకొండ మధుసూదన్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అనంతరం ప్రత్యేక అధికారి ఛైర్ పర్సన్, వైస్ ఛైర్ పర్సన్ లను ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ రమేష్ రెడ్డి, ఎన్నికల అధికారులు, మున్సిపల్ అధికారులు, ఎన్నికైన కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు....

## హనుమకొండ జేఎన్ఎస్ లో

## ఈ నెల 20 నుండి 23వరకు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్

**హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి....వెల్లడి**



హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16 (లోకల్ గైడ్ న్యూస్):అథ్లెటిక్స్ పోటీల నిర్వహణ, ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం,హనుమకొండ:సీఎం కప్ రెండో ఎడిషన్ రాష్ట్రస్థాయి పోటీలలో భాగంగా అథ్లెటిక్స్ కు సంబంధించిన పోటీలు హనుమకొండ జిల్లాలో ఈ నెల 20 నుండి 23 వ తేదీ వరకు జరగనున్నాయని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు వివిధ శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈసమావేశంలో అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ హనుమకొండ జేఎన్ఎస్ లో నిర్వహించే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి దాదాపుగా పదిహేను వందల మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.క్రీడాకారులకు ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.ఈసమావేశంలో జిల్లా యువజన క్రీడల అధికారి అశోక్ కుమార్, డీఈవో గిరిరాజ్ గౌడ్, హనుమకొండ ఏసీపీ నరసింహారావు, డిఏఈఓ గోపాల్, డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, ఇతర శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## కామారెడ్డి ఛైర్పర్సన్గా ఇప్ప ఉమారాణి



లోకల్ గైడ్ తెలంగాణ కామరెడ్డి ప్రతినిధి :కామారెడ్డి మున్సిపల్ ఛైర్పర్సన్ ఎన్నిక ప్రక్రియ పూర్తయింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటై స్వతంత్ర అభ్యర్థి ఇప్ప ఉమారాణిని ఎన్నుకున్నాయి.కామారెడ్డి మున్సిపల్ కార్యాలయానికి ఉదయం 10:30 గంటలకు కాంగ్రెస్ కౌన్సిలర్లు ప్రత్యేక బస్సులో చేరుకున్నారు. 11:20 గంటలకు బీఆర్ఎస్ కౌన్సిలర్లు, 12:00 గంటలకు ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డితో పాటు బీజేపీ కౌన్సిలర్లు కార్లలో వచ్చారు. జిల్లా ఎన్నికల పరిశీలకుడు ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ మధు మోహన్ ఎన్నికైన కౌన్సిలర్లతో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఛైర్ పర్సన్, వైస్ ఛైర్పర్సన్ ఎన్నిక నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి 49వ వార్డు కౌన్సిలర్గా గెలుపొందిన మహమ్మద్ ఇసాక్ షేరు మున్సిపల్ ఛైర్పర్సన్గా స్వతంత్ర అభ్యర్థి ఇప్ప ఉమారాణి పేరును ప్రతిపాదించారు. 29వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ అంజాద్ బలపరిచారు. బీజేపీ నుంచి 44వ వార్డు కౌన్సిలర్ ప్రీతి జైన్ ఛైర్పర్సన్ అభ్యర్థిగా గాండ్ల సుజిత పేరును ప్రతిపాదించగా 11వ వార్డు కౌన్సిలర్ కాసర్ల రాణి బలపరిచారు. స్వతంత్ర



అభ్యర్థికి కాంగ్రెస్ నుంచి 19 మంది కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నుంచి 11 మంది, స్వతంత్ర అభ్యర్థులు ముగ్గురు చేయి లేపి ఓటు వేశారు. బీజేపీ అభ్యర్థికి ఎమ్మెల్యే సహా బీజేపీకి చెందిన 17 మంది కౌన్సిలర్లు మద్దతు ప్రకటించారు. దాంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థుల మద్దతుతో ఇప్ప ఉమారాణి ఛైర్పర్సన్గా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్గా బీఆర్ఎస్ పార్టీకి చెందిన 12 వ వార్డు కౌన్సిలర్ కాసర్ల గోదావరిని 45వ వార్డు కౌన్సిలర్ పిట్ల వేణుగోపాల్ ప్రతిపాదించగా 18 వ వార్డు కౌన్సిలర్ బలపరిచారు. బీజేపీ నుంచి 39వ వార్డు కౌన్సిలర్ మోటూరి శ్రీకాంత్ను ఆ పార్టీ అభ్యర్థులు ప్రతిపాదించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, స్వతంత్ర కౌన్సిలర్ల మద్దతుతో కాసర్ల గోదావరి ఛైర్పర్సన్గా ఎన్నికయ్యారు. అనంతరం ఛైర్ పర్సన్, వైస్ ఛైర్ పర్సన్లతో ప్రమాణస్వీకారం చేయించారు.

## అవినీతిలో ఎమ్మెల్యేనే కింగ్: ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



లోకల్ గైడ్ తెలంగాణ కామారెడ్డి ప్రతినిధి:అవినీతిపై ఎమ్మెల్యే ఊకదంపుడు మాటలు వద్దని, ఎమ్మెల్యేనే పెద్ద అవినీతి కింగ్ అని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. పట్టణంలోని తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. షబ్బీర్అలీ మాట్లాడుతూ.. కామారెడ్డి అభివృద్ధి కోసం 22మంది కాంగ్రెస్ కౌన్సిలర్లతో పాటు 11మంది బీఆర్ఎస్ కౌన్సిలర్ల మద్దతు తీసుకున్నామన్నారు. అనంతరం ఉమారాణి ఛైర్పర్సన్గా ఎన్నికయ్యారని, వైస్ ఛైర్మన్ బీఆర్ఎస్కు వెళ్లిందన్నారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డిని కలిసినప్పుడు నిజామాబాద్ స్మార్ట్ సిటీ కోసం రూ.వెయ్యి కోట్లు ఇస్తున్నామని చెప్తే కామారెడ్డికి కూడా రూ.500 కోట్లు ఇవ్వాలని అడిగినట్టు చెప్పారు. ప్రత్యేక నిధుల కింద కామారెడ్డికి రూ.300 కోట్లు ఇస్తానని సీఎం హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఇప్పటికే కామారెడ్డిలో రూ.200 కోట్లతో పలు పనులు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. కామారెడ్డిలో తాగునీటి సమస్య లేకుండా శాశ్వత ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయని, మార్చి చివరి నాటికి పూర్తిస్థాయిలో కామారెడ్డి పట్టణంలో తాగునీటి సమస్య తీరుతుందన్నారు. పట్టణంలో 8 కిలోమీటర్ల అంతర్గత పైప్లైన్ పనులు కొనసాగుతున్నాయన్నారు. ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి మాటిమాటికి అవినీతి గురించి మాట్లాడుతున్నాడని, ఆయనే అవినీతి కింగ్ అని షబ్బీర్ అలీ ఆరోపించారు. రైతుల కష్టార్జితంతో డిగ్రీ కళాశాల కోసం భూములు కొనుగోలు చేస్తే వాటిని అరోరా కళాశాలకు అమ్ముకున్నారని, దాని విలువ రూ.18 కోట్లు ఉంటుందని.. ఇది అవినీతి కాదా అని ప్రశ్నించారు. 2015లో తన చేతితో ఎమ్మెల్సీ బీఫారం ఇచ్చి నామినేషన్ వేయిస్తే టికెట్ అమ్ముకుని పారిపోయాడని విమర్శించారు. 45ఏళ్ల తన రాజకీయ జీవితంలో తనపై ఒక్క మరకలేదని, ఒక్క పెట్టి కేసు కూడా లేదని, తన జీవితం తెరిచిన పుస్తకమని చెప్పారు. ఆకాశం మీద ఉమ్మితే మనమీదే పడుతుందని గుర్తుంచుకోవాలని ఎమ్మెల్యేకు సూచించారు. అభివృద్ధిలో తమతో కలిసి రావాలని, పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా కామారెడ్డిని అభివృద్ధి చేసుకుందామని సూచించారు. కామారెడ్డిని అవినీతి రహిత మున్సిపాలిటీగా తీర్చి దిద్దుకుందామని, కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కామారెడ్డి ప్రజలు హర్షించే విధంగా పని చేసి చూపించాలని, మంచి పాలకవర్గాన్ని అందించానని తనకు పేరు తేవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ ఇచ్చిన పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఇప్ప ఉమారాణి, నూతన కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధుల ఒత్తిడికి అధికారులు తలొగ్గొద్దు: ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి



లోకల్ గైడ్ తెలంగాణ కామారెడ్డి ప్రతినిధి :అధికారులు జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని, ప్రజాప్రతినిధుల ఒత్తిడికి తలొగ్గి తప్పుడు సంతకాలు చేయవద్దని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. కామారెడ్డిలో పాలవర్గం ప్రమాణస్వీకారం అనంతరం మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక ఎలా జరిగిందో ప్రజలు ఆలోచించాలని ఎమ్మెల్యే అన్నారు. తాను ఎమ్మెల్యేగా అయిన తర్వాత మున్సిపాలిటీలో అవినీతి లేకుండా చేశానన్నారు. మరో మూడేళ్లు కూడా ఇదే రీతిలో ఉంటుందని స్పష్టం చేశారు. మున్సిపాలిటీలో అవినీతికి పాల్పడితే సహించేది లేదన్నారు. ఎక్కడైనా అవినీతి కనిపిస్తే తనకు ఫిర్యాదు చేయాలని సూచించారు.ప్రజాప్రతినిధుల ఒత్తిడికి తలొగ్గి అధికారులు తప్పుడు సంతకాలు చేస్తే ఊరుకునేది లేదని కేవీఆర్ హెచ్చరించారు. అధికారులు నిబంధనల ప్రకారమే పనిచేయాలని సూచించారు. ప్రజాతీర్పును తాము శిరసావహిస్తామని, భవిష్యత్తులో అవతల పార్టీ వాళ్లు ఎలా ఉంటారో తెలియదన్నారు. మున్సిపాలిటీలో అవినీతికి ఆస్కారం లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు.

## ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్



లోకల్ గైడ్: తెలంగాణ కామరెడ్డి ప్రతినిధి:ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీలను అర్జీదారుల నుండి స్వీకరించి సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే స్పందించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రతీ రోజూ సాయంత్రం టెలికాన్ఫరెన్స్ నిర్వహించడం జరుగుతుందని భూభారతి, రెవెన్యు సదస్సులు, ప్రజావాణి లో ఉన్న టెండింగ్ దరఖాస్తులు పై చర్చించడం జరుగుతుందని తెలిపారు.ప్రజావాణి లో 32 దరఖాస్తులు వచ్చాయని అన్నారు.ఈ గ్రీవెన్స్ లో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్ డి ఓ వీణ, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ ఎన్నికలు , మేయా ర్ ,డిప్యూటీ మేయర్ ఎన్నికలు సజావుగా నిర్వహించి నందుకు అభినందనలు.

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి . కలెక్టర్ బి .చంద్రశేఖర్




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 ( లోకల్ గైడ్)నల్గొండ నగర పాలక సంస్థ పరిధిలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా పూర్తైనది. పోలింగ్ ప్రక్రియ నుండి కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారం, అలాగే మేయర్ మరియు డిప్యూటీ మేయర్ పరోక్ష ఎన్నికల వరకు అన్ని దశలు విజయవంతంగా నిర్వహించబడినందుకు నల్లగొండ నగరపాలక సంస్థ, మున్సిపల్ కమిషనర్ బి శరత్ చంద్ర ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ అభినందనలు తెలియజేశారు.ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బంది, పోలీస్ విభాగం, మరియు మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టి ప్రజాస్వామ్య ప్రక్రియను విజయవంతం చేసినందుకు వారు ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలియజేసి, భవిష్యత్తులో కూడా ఇదే విధమైన నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.

## ప్రజాసేన అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీలో చేరిక

బొమ్మ కంటి రమేష్....వెల్లడి



జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16 (లోకల్ గైడ్ న్యూస్):సోమవారం రోజున తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి.అనసూయ(సీతక్క) ఆధ్వర్యంలో డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో భాగంగా,,తెలంగాణా రాష్ట్ర ప్రజసేనా వ్యవస్థాపక అధ్యక్షులు-బొమ్మకంటి.రమేష్ వర్మ ని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.గత పది సంవత్సరాలుగా జరగని అభివృద్ధి,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ములుగు అభివృద్ధిపథంలో నడుస్తుండగా,,ఆ పనులకు మంత్రముగ్ధులం అయి పార్టీలో చేరమని రమేష్ వర్మ అన్నారు... నాకు సహకరించిన గొల్లపల్లి రాజేంద్ర, వినయ్, వేల్పుల సత్యం, బొచ్చు సమన్న కీ ధన్యవాదాలు తెలిపారు.

## సీ ఆర్ పీ ఎఫ్ 81 బెటాలియన్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్ల పై ఉచిత శిక్షణ - పంపిణీ



చర్ల : లోకల్ గైడ్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధి అటవీ ప్రాంత పూసుగుప్ప గ్రామంలో సీ ఆర్ పీ ఎఫ్ 81 బెటాలియన్ ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఆర్పిఎఫ్ 81 బెటాలియన్ సెకండ్ ఇన్ కమాండెడ్ హిమానుష్ ప్రసాద్, పూసుకుప్ప సర్పంచ్ సావిత్రి పాల్గొన్నారు. సెకండ్ హ్యాండ్ కమాండర్ హిమాన్ను ప్రసాద్ రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూసుగుప్ప గ్రామంలోని నిరుపేద మహిళలకు కుట్టు మిషన్ల పై ఉచిత శిక్షణ, పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించామని, సిఆర్పిఎఫ్ ఎఫ్ / 81 బెటాలియన్ సివిక్ యాక్షన్ ప్రోగ్రాంలో భాగంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని, నిరు పేద ప్రజలకు అండగా ఉండేందుకు ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం స్కీంలో భాగంగా కేంద్రహోమ్ శాఖ ఆదేశాల ప్రకారం సిఆర్పిఎఫ్ 81ఎఫ్ బెటాలియన్ సివిక్ యాక్షన్ కార్యక్రమాలను నిర్వహిస్తుందని, దానిలో భాగంగా గతవారం భీమారం గ్రామంలో నిరుపేద విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారని, నిరుపేద మహిళలు 34 మందిని గుర్తించి, వారికి కుట్టు మిషన్ పై శిక్షణ కల్పించి, వారి జీవనోపాధికి ఆసరాగా, వారు అభివృద్ధి చెందేందుకు కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ విధంగా ఆదివాసి ప్రాంతాల్లోని పేద ప్రజలకు సిఆర్పిఎఫ్ ఎఫ్ 81ఎఫ్ బెటాలియన్ సివిక్ యాక్షన్ ప్రోగ్రాములు నిర్వహిస్తూ వారి అభివృద్ధికి ప్రోత్సాహకరంగా ఉండేందుకు దోహదపడతాయని తెలిపారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలు ఈ నెల ఫిబ్రవరి 25 వ తేదీ నుండి మార్చి 18వ తేదీ వరకు

జిల్లాలో 37 కేంద్రాలు

పరీక్షా సమయం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు

పరీక్షా కేంద్రాలు 21 ప్రభుత్వ కళాశాలలో 6 ప్రభుత్వ సెక్టార్ లో 10 ప్రైవేట్ కళాశాల లో మొదటి సంవత్సరం విద్యార్థులు 9013 రెండవ సంవత్సరం విద్యార్థులు 8940 మొత్తం విద్యార్థులు 17953

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.**

లోకల్ గైడ్ తెలంగాణ కామారెడ్డి ప్రతినిధి :కామారెడ్డి జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు2026 (థియరీ) నిర్వహణ పై సోమవారం మినీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్ల పై సమగ్ర చర్చించి, అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు

**.పరీక్షల వివరాలుపరీక్షల తేదీలు:**

**25.02.2026 నుండి 18.03.2026 వరకు**

సమయం: ఉదయం 9.00 నుండి మధ్యాహ్నం 12.00 వరకుకేంద్రాల సంఖ్య: 37విద్యార్థుల సంఖ్య:1వ సంవత్సరం (జనరల్ & వృత్తి): 90132వ సంవత్సరం: 8940మొత్తం: 17,953 మంది విద్యార్థులు జిల్లా పరీక్షా కమిటీ తెలంగాణ స్టేట్



బోర్డు అఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కార్యదర్శి మార్గదర్శకాల ప్రకారం జిల్లా పరీక్షా కమిటీ ఏర్పాటు చేయబడింది.

**సభ్యులు:**

శ్రీ షేక్ సలాం నోడల్ అధికారి (కన్వీనర్)
ఎం.డి. యాకీనుద్దీన్ ప్రిన్సిపాల్, ప్రభుత్వ జూనియర్ కాలేజీ, మాచారెడ్డి (సభ్యుడు)
ఇర్ఫానా ఫర్వీన్ జూనియర్ లెక్చరర్, ప్రభుత్వ జూనియర్ కాలేజీ, కామారెడ్డి (సభ్యురాలు)

మార్చి-2026 ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మరియు మే/జూన్-2026 సప్లిమెంటరీ పరీక్షల ప్రశ్నాపత్రాల భద్రపరచుటకు ఙూ (స్ట్రాంగ్ రూమ్ భవనం) వినియోగించుసుకోవాలనినిర్వహణ చర్యలలో భాగంగ ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటుప్రతి 25 కేంద్రాలకు ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ నిష్పత్తిలో క్రింది సభ్యులతో స్క్వాడ్ ఏర్పాటు,విద్యా శాఖ నుండి ఒక జూనియర్ లెక్చరర్ రెవెన్యూ శాఖ నుండి డిప్యూటీ తహశీల్దార్ స్థాయి అధికారిపోలీస్ శాఖ నుండి అధికారి, భద్రతా ఏర్పాట్లుపోలీస్ సిబ్బందిని ఫ్లయింగ్ స్క్వాడ్ విధులు, బందోబస్తును పకడ్బందీగా అమలు చేయాలని,పరీక్షా సమయంలో అన్ని కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమలు తో పాటు,రవాణా సౌకర్యం ఉదయం 7.00 నుండి 9.00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 12.00 నుండి 2.00 గంటల వరకు ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించాలని,అవసరమైతే బస్సుల ఫ్రీక్వెన్సీ పెంచాలని, ,విద్యుత్ సరఫరా పరీక్షా కాలంలో నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు అన్ని చర్యలు చేపట్టాలని,ఇన్విజిలేషన్ విధుల సక్రమంగా నిర్వహించాలని,వైద్య సదుపాయాలు ప్రతి పరీక్షా కేంద్రంలో ఒక ఏఎన్ఎం ను నియమించి అవసరమైన వైద్య సహాయం అందించాలని, పారిశుధ్య చర్యలుమున్సిపల్ కమిషనర్లు , డిపిఓ లు అన్ని పరీక్షా కేంద్రాల లోపల , వెలుపల పరిశుభ్రత నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయాలి, పోస్టల్ సదుపాయంఅన్ని సంబంధిత పోస్టాఫీసుల్లో బి ఎన్ పి ఎల్ వ్యవస్థ ద్వారా పరీక్ష సమాధాన పత్రాల పార్సిల్లను స్వీకరించేందుకు చర్యలు తీసుకోవాలని పోస్టల్ అధికారులకు సూచించబడింది.జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు2026ను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# మంచిర్యాల మేయర్ గా ధర్ని మధుకర్.





మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా మంచిర్యాల కార్పొరేషన్ మేయర్ గా కాంగ్రెస్ అభ్యర్థి ధర్ని మధుకర్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు.ఈనెల11న జరిగిన మున్సిపల్ ఎన్నికలలో మెజారిటీ సభ్యుల విజయంతో కాంగ్రెస్ కార్పొరేషన్ ను హస్తగతం చేసుకుంది.మొత్తం 60 డివిజన్లు ఉండగా కాంగ్రెస్ 44 డివిజన్ లలో ఘన విజయం సాధించింది.భారీ మెజారిటీతో కాంగ్రెస్ గెలుపొందడంతో కార్యకర్తలు అభిమానులు మంచిర్యాలలో పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు.కాంగ్రెస్ 44,బిజెపి 5,బిఆర్ఎస్ 8,ఎఐఎమ్బి 2,జనసేన1స్థానాల్లో గెలుపొందారు.మంచిర్యాల కార్పొరేషన్ అవతరించిన తర్వాత మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నేతృత్వంలో తొలిసారి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది.మంచిర్యాల కార్పొరేషన్ ఓట్ల లెక్కింపును ఇంజనీరింగ్ కళాశాలలో లెక్కించారు.ఈ సందర్భంగా ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన మేయర్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు కోరం అధికంగా ఉండడంతో మేయర్ గా ధర్ని మధుకర్ ఎంపికయ్యారు.

# పట్టుదలతో దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించాలి...... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలకు ప్రాధాన్యత



ఖమ్మం :లోకల్ గైడ్:పట్టుదలతో ముందడుగు వేసి దివ్యాంగ విద్యార్థులు అన్ని క్రీడా విభాగాలలో రాణించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.దివ్యాంగ చిన్నారుల రాష్ట్రస్థాయి ఆటల పోటీల్లో పాల్గొనేందుకు ఖమ్మం జిల్లా నుండి వివిధ క్రీడా విభాగాలలో ఎంపికైన దివ్యాంగ విద్యార్థుల బృందానికి సోమవారం కలెక్టర్ లో జిల్లా కలెక్టర్ అభినందించారు. వారి బస్సు ప్రయాణానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం నింపడానికి క్రీడా పోటీలు దోహదపడతాయని, ఎందులోను మేము ఎవరికి తక్కువ కాదని, ఎల్లప్పుడూ అన్ని రకాల ఆటల పోటీలలో పాల్గొంటూ ఉండాలని అన్నారు.హైదరాబాదులో జరుగుతున్న రాష్ట్రస్థాయి దివ్యాంగ చిన్నారుల ఆటల పోటీలకు ఖమ్మం జిల్లా తరుపున అండర్14, అండర్ 16 విభాగంలో 20 మంది వివిధ పోటీలకు హాజరవుతున్నారని తెలిపారు.రాష్ట్ర స్థాయిలో మానసిక వైకల్యం, అంధత్వం, బధిరత్వం, శారీరక అంగవైకల్యం మొదలగు కేటగిరీలలో విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహిస్తారని వివరించారు.జిల్లా కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ బాజోజు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో 20 మంది దివ్యాంగ చిన్నారుల బృందానికి సహాయకులుగా ఐదుగురు ఐఆర్పిలు, ఇద్దరూ స్పెషల్ ఎడ్యుకేటర్లు, ఇద్దరు కేర్ గివర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు వెళుతున్నారని వెల్లడించారు. క్రీడా పోటీలలో పథకాలు సాధించి విజేతలుగా నిలవాలని, ఖమ్మం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు కలెక్టర్ మనోధైర్యం కల్పించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి భవిష్యత్తులో మరింత మంచి నైపుణ్యాన్ని కనబర్చి కష్టపడి ఆడితే క్రీడల్లో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. క్రీడలతో పాటు విద్యలో రాణించాలని, పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని సూచించారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడ ముఖ్యమేనని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో దీక్షా రైనా, ఇన్చార్జి డిఈవో శ్రీనివాసరావు, ఎఎస్పి భాను ప్రకాష్, డిఎస్ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా వసతులుమెరుగుపరచాలి: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా పకడ్బందీ కార్యాచరణ చేపట్టాలి

### రబీ సీజన్ ధాన్య సేకరణకు పూర్తి ఏర్పాట్లు చేయాలి



ఖమ్మం :లోకల్ గైడ్:జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలందిస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా వసతులు మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజలకు అందించే వైద్యసేవలు, రబీ ధాన్యం సేకరణ, వేసవిలో త్రాగునీటి చర్యలు, రోడ్ సేఫ్టీ పనుల పురోగతి, గ్రామ పంచాయతీ భవనల నిర్మాణాలు, జిల్లా అధికారుల హాజరు లపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ ఆసుపత్రులలో వసతులు మెరుగుపరచాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆసుపత్రిలో సిబ్బంది, వైద్యులు అందుబాటులో ఉండాలని అన్నారు. గైర్హాజరు, విధులందు నిర్లక్ష్యాన్ని సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. గ్రామాలలో గ్రామ పంచాయతీలకు భవనాలు, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. ఇజిఎస్ లో భవనాల నిర్మాణం చేపట్టవచ్చని, ఈ దిశగా మంజూరు పొందేందుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు.మిషన్ భగీరథ ద్వారా వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా కార్యాచరణ చేయాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని సమస్యలు పరిష్కరించాలని అన్నారు. హ్యాండ్ పంప్ ల మరమ్మత్తులు, నీటివనరుల గుర్తింపు పూర్తి చేయాలన్నారు.రబీ సీజన్ దిగుబడి అంచనాలకు తగ్గట్టు కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. గత అనుభవాలను దృష్టికి పెట్టుకొని, సమస్యలను అధిగమించాలన్నారు. గత ధాన్య సేకరణలో ఎదురైన సమస్యలు అధిగమించడానికి



పరిష్కార చర్యలతో సిద్ధంగా ఉండాలన్నారు. మిల్లర్లకు కొనుగోలుపై ముందే అవగాహన కల్పించాలని, సమస్యలుంటే ముందుగానే పరిష్కరించాలని అన్నారు. ధాన్య కొనుగోలు కేంద్రాలకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ప్రమాద ప్రాంతాల్లో రోడ్డు భద్రతా పనులు వేగవంతం చేయాలని, ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటాబేస్ ఆధారంగా గుర్తించిన ప్రధాన 30 బ్లాక్ స్పాట్ లలో స్పీడ్ కంట్రోల్ కు రంబుల్ స్ట్రిప్స్, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని, రోడ్లపై లైన్ మార్కింగ్ తదితర పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. లిఈ సమీక్ష లో జడ్పీ సీఈఓ దీక్షా రైన, ఆర్&బీ ఎస్ఈ యాకుబ్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, జిల్లా డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, అదనపు జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. చందునాయక్, జిల్లా పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, డిపివో రాంబాబు, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సుడిగుండంలో విద్యా వ్యవస్థ విద్యార్థుల సమస్యలపై ఎఐఎస్ఎఫ్ సమరశీల ఉద్యమాలు




జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16 (లోకల్ గైడ్ న్యూస్):ఎఐఎస్ఎఫ్ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి,ఎఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్..వెల్లడిమహాసభల గోడ పత్రికలు ఆవిష్కరణ,వరంగల్ జిల్లా లో,తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలపై నిరంతర ఉద్యమిస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని, సమస్యల సుడిగుండంలో, సకల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న విద్యారంగాన్నికాపాడలేని నిస్సహాయక స్థితిలో పాలక వర్గాలున్నాయని,విద్యార్థులు మత రాజకీయాలను తరిమి కొట్టాలని, విద్య వ్యతిరేక విధానాలపై విద్యార్థులు ఉద్యమించాలని, ఫిబ్రవరి 18 నుండి 20 వరకు, మూడు రోజుల పాటు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే ఎఐఎస్ఎఫ్ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఎఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్ పిలుపునిచ్చారు.సోమవారం వరంగల్ జిల్లా కేంద్రంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ జంక్షన్ లోఎఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఎఐఎస్ఎఫ్ 4వ రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్ మాట్లాడుతూ అందరికీ విద్య పేరుతో కొందరికే (కొనగలిగే వారికే) విద్యను పరిమితం చేసిన ఘనత మన పాలకులదని ఎద్దేవా చేశారు. తెలంగాణ, రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకుండా కొత్త సమస్యలను సృష్టిస్తున్నారనిఆరోపించారు. భారత దేశంలో 90 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏకైక విద్యార్థి సంఘం ఎఐఎస్ఎఫ్ అని, దేశంలో, రాష్ట్రంలో పాలక ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై నిరంతర విద్యార్థుల పక్షాన నిలుస్తూ ఉద్యమాలు చేస్తున్న సంఘం ఎఐఎస్ఎఫ్ అని, కేంద్రంలో అధికారంలో బిజెపి ప్రభుత్వం విద్యార్థుల తరగతి గదుల్లో మత విద్వేషాలు రెచ్చగొడుతూ విద్యార్థులను రాజకీయంగా ఓట్ల కొరకు వాడుకుంటున్నారని, తెలంగాణ నుండి ఇద్దరు కేంద్ర మంత్రులున్న తెలంగాణ విద్యార్థులకు కేంద్రం నుండి తీసుకు వచ్చిందేమీ లేదని మండిపడ్డారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పాలక వర్గాలకు ఎలాంటి చిత్తశుద్ధి లేదనే విషయం వారి పాలనలోనే అర్థం అవుతుందని అన్నారు. ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి పేద, మధ్య తరగతి వర్గాలకు విద్యను పూర్తిగా దూరం చేసే కుట్ర అమలు చేస్తున్నారని దానిలో కేంద్రంలో నూతన జాతీయ విద్యావిధానం-2020 పేరుతో విద్య కార్పొరేటికరణ, విద్య కేంద్రీకరణ, కాషాయికరణ చేయాలని చూస్తుందని, విద్యారంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు కేంద్ర ప్రభుత్వం స్వాగతం పలుకుతోందని, పాలకులు ప్రపంచ బ్యాంక్ సలహాలపై ఆధారపడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం' అనే పద్ధతిలో విద్యావ్యాపారానికి పచ్చ జెండా ఊపయాని అన్నారు. రాష్ట్రంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, విద్యాశాఖ మంత్రిని కూడా నియమించలేని దుస్థితి ఏర్పడిందని అన్నారు. రాష్ట్రంలో విద్యా సంవత్సరం ముగింపు దశకు వచ్చిన కూడా ఇంత వరకు విద్యా శాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేయలేదని, జూనియర్ కళాశాలలలో అమలు కానీ మధ్యాహ్న భోజన పథకమని, సమస్యల సుడిగుండంలో ప్రభుత్వ హాస్టళ్లు ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రియాంబర్స్ మెంట్ 9,300 కోట్ల రూపాయలు బకాయిల విడుదల విషయంలో, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ విద్యార్థులకు బకాయిలు ఇంత వరకు చెల్లించకుండా ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర మానసిక వేదనకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిధులు విడుదలపై ఉప ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకి కూడా గ్యారంటీ లేకపోవడం విద్యారంగంపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని అన్నారు. ఈ తరుణంలో ఫిబ్రవరి 18, 19, 20 తేదీలలో నిజామాబాదు జిల్లా కేంద్రంలో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలు జరగనున్నాయని, విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాటాలకు దిశానిర్దేశం చేసే విధంగా ఈమహాసభలునిలవనున్నాయని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాం అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై చర్చించి, పోరాటాలకు సన్నద్ధమవ్వడానికి, రాష్ట్రంలో పెరుగుతున్న ఫీజులు, పెండింగ్ స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు, నిరుద్యోగ సమస్య, హాస్టల్ సౌకర్యాల లోపాలు, ప్రభుత్వ విద్యాసంస్థల నిర్లక్ష్యం వంటి అంశాలపై మహాసభల్లో సమగ్ర చర్చ జరగనుందని, అదేవిధంగా విద్యను కార్పొరేట్ల చేతుల్లోకి అప్పగించే విధానాలకు వ్యతిరేకంగా బలమైన పోరాట కార్యాచరణనురూపొందించేందుకు, రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్నసమస్యలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందించేందుకు ఈ మహాసభలు వేదిక కానున్నాయని తెలిపారు. ఈమహాసభలకు తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి ఎంపిక చేయబడిన 750 మంది విద్యార్థి ప్రతి నిధులు హాజరు కానున్నారని, మహాసభల విజయవంతానికి విద్యార్థి లోకం కృషి చేయాలని ఎన్ ఎ స్టాలిన్ పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదల్ల శరత్ కుమార్, జిల్లా నాయకులు మేకల అభిరామ్, మాదరపు శ్రేయాస్, పోలబోయిన కార్తీక్,ఒగ్గు సాయికుమార్, ఇనుగాల రాజ్ కుమార్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి.. సంక్షేమం.. ప్రజల అచంచల విశ్వాసం!

### మున్సిపల్ తీర్పుతో విపక్షాల నోళ్లు మూత

### మున్సిపల్ పోరులో కాంగ్రెస్ 'క్లీన్ స్వీప్'..

### ఇది ప్రజా తీర్పునకు నిదర్శనం!

### మధిర విలేకరుల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి




ఖమ్మం/మధిర:లోకల్ గైడ్:"రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక పాలన, చేపడుతున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు ఉంచిన నమ్మకమే ఈ మున్సిపల్ ఎన్నికల విజయం" అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సోమవారం మధిరలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు."కాంగ్రెస్ కేవలం గ్రామీణ పార్టీయేనని బురద చల్లిన వారికి ఈ ఎన్నికల ఫలితాలు చెంపపెట్టు" అని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90 నుంచి 95 మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం చారిత్రాత్మక విజయమని కొనియాడారు. అసెంబ్లీ, పార్లమెంటు, పంచాయతీ ఎన్నికల తరహాలోనే మున్సిపల్ ఎన్నికల్లోనూ ఓటర్లు భారీ మెజారిటీని కట్టబెట్టారని, విజయం అందించిన ప్రతి ఓటరుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం ప్రజలు ప్రభుత్వంపై ఉంచిన నమ్మకానికి నిదర్శనమన్నారు. గడిచిన రెండు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర మంత్రిమండలి సమిష్టిగా పనిచేస్తూ.. అటు అభివృద్ధిని, ఇటు సంక్షేమాన్ని సమతూకంతో ముందుకు తీసుకెళ్ళి, అర్బన్ సెంటర్లను అభివృద్ధి బాట పట్టించారని భట్టి పేర్కొన్నారు.2047 విజన్.. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీతెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదిగేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. "మా పోటీ దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాదు, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతోనే. 2047 విజన్ డాక్యుమెంట్ ద్వారా తెలంగాణను గ్లోబల్ హబ్‌గా మారుస్తాం" అని ధీమా వ్యక్తం చేశారు.ఉద్యోగాల కల్పనే లక్ష్యంపట్టణీకరణకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, పారిశ్రామికీకరణ ద్వారా భారీగా ఉద్యోగ అవకాశాలు సృష్టించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన వివరించారు. విస్తరిస్తున్న పట్టణాలను అభివృద్ధి చేయడానికిమున్సిపల్ శాఖ బాధ్యతలను స్వయంగా పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పట్టణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం "ప్యూర్ - క్యూర్ - రేర్" విధానంతో ముందుకు సాగుతున్నారు. మున్సిపల్ పరిపాలనలో జవాబుదారీతనం పెంచడానికి మరియు పౌరులకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే ప్యూర్ - క్యూర్ - రేర్" అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వర్ రావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రామనాథం, మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కోన దని కుమార్ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ, నూతనంగా గెల్చిన కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం :లోకల్ గైడ్:ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. వైరా మండలం గన్నవరం గ్రామం నుండి కిన్నెర రాణి, తనకు ఇందిరమ్మ ఇంటికి సంబంధించి మొదటి విడత డబ్బులు జమ అయినట్లు, తదుపరి విడతల డబ్బులు జమకాలేదని, ఇప్పించుటకు కోరగా, హౌజింగ్ పిడి ని పరిశీలించి, తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.మంచుకొండ, కోయచిలక గ్రామ రైతులు, తమకు రఘునాధపాలెం మండలం, మంచుకొండ, కోయచిలక రెవెన్యూ శివాయిగూడెం పరిధిలోగల సర్వే నెంబర్లు 174, 175, 362, 364/92 లలో గల స్వంత వ్యవసాయ భూములకు, వైకుంఠదామం, డంపింగ్ యార్డు లకు వెళ్లే దారిని, అట్టి భూమితో సంబంధం లేని వ్యక్తి నిరోధిస్తున్నట్లు, తమకు న్యాయం చేయాలని కోరగా, తహశీల్దార్ ను తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. కొనిజర్ల నుండి సయ్యద్ లాల్ బి కొనిజర్ల మండలం, గుంద్రాతిమడుగు రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబర్ 421/1/లూ లో 2 ఎకరాల భూమి తన పేరున ఉన్నట్లు, అట్టి భూమిలో 1 ఎకరం తన పెద్ద అమ్మాయికి బహుమానంగా రిజిస్ట్రేషన్ చేయించినట్లు, మిగిలిన ఎకరం భూమిని తన చిన్న అమ్మాయికి బహుమానంగా రిజిస్ట్రేషన్ చేయాలని మీ సేవ కేంద్రానికి వెళ్ళగా, అట్టి భూమి అసైన్డ్ భూమిగా చూపిస్తుందని, అట్టి దానిని పిఓపి నుండి తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహశీల్దార్ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం అర్బన్ గోపాలపురం గ్రామం నుండి ఎస్ కె. రజియా, తనకు ఇల్లు లేదని, భర్త ఆక్సిడెంట్ అయి, ఇబ్బందుల్లో ఉన్నానని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కు దరఖాస్తు చేయగా, హౌజింగ్ పిడి కి పరిశీలించి, చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాన దీప్తి వెలుగుల్లో ప్రకాశించిన విద్యా సంబరం

### బిసెయింట్ ఆన్స్ గర్ల్ హైస్కూల్ వార్షికోత్సవం రవీంద్రభారతిలో ఘనంగా విద్య, సంస్కృతి, సేవల సమ్మేళనం




కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 16 (లోకల్ గైడ్ ప్రతినిధి)విజయనగర్ కాలనీలోని సెయింట్ యాన్స్ బాలికల ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు "అన్ మెలాంజ్" పేరుతో రవీంద్రభారతి వేదికగా సోమవారం ఉదయం అత్యంత వైభవంగా, సాంస్కృతికంగానిర్వహించబడ్డాయి.



"దేవుడు మనకొరకు గొప్ప కార్యాలు చేశాడు, మేము ఆనందంతో నిండిపోయాము" అనే బైబిల్ వాక్యాన్ని ప్రతిబింబించేలా ఈ కార్యక్రమం జరిగింది. ప్రకృతికి ప్రణామం పర్యావరణ రక్షణ పిలుపువిద్యార్థినులు "ప్రకృతికి ప్రణామం" అనే అంశంపై అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చారు. చెట్ల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ అవసరాన్ని హృదయాన్ని తాకేలా తెలియజేశారు. కాలుష్యం తగ్గించటం, ప్రకృతిని కాపాడటం మన బాధ్యత అని భావోద్వేగంగా సందేశం ఇచ్చారు.డ్రగ్స్‌కు నో యువతకు చైతన్యంమాదక ద్రవ్యాల ప్రమాదాలపై విద్యార్థినులు ఆలోచనాత్మక నాటికను ప్రదర్శించారు. మత్తు పదార్థాలు జీవితం నాశనం చేస్తాయని, ఆరోగ్యకరమైన జీవన విధానం మాత్రమే నిజమైన ఆనందంఇస్తుందనిచైతన్యపూర్వకంగా వివరించారు.కుటుంబ బంధాల సౌందర్యంతల్లిదండ్రుల పట్ల గౌరవం, కుటుంబ బంధాల ప్రాధాన్యతను చూపించిన సంగీత రూపకం ప్రతి ఒక్కరినీ కదిలించింది. కుటుంబమే జీవన పాఠశాల అని విద్యార్థినులు స్పష్టమైన సందేశాన్ని అందించారు.స్థాపకురాలు మదర్ జ్ఞానమ్మకు నివాళిపాఠశాల స్థాపకురాలు మదర్ జ్ఞానమ్మ చేసిన సేవలను స్మరించుకుంటూ విద్యార్థినులు ప్రత్యేక ప్రదర్శన చేశారు. బాలిక విద్యాభివృద్ధి, మహిళా సాధికారత దిశగా ఆమె చూపిన మార్గం సమాజానికి స్ఫూర్తిదాయకమని గుర్తు చేశారు.వైవిధ్యంలో ఐకమత్యం జాతీయ సమైక్యత ప్రతిబింబంభారతదేశంలోని రాష్ట్రాల సంస్కృతులను ప్రతిబింబించే నృత్యరూపకాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. దేశం ఒక్కటే, మన హృదయాలు ఒక్కటే అనే భావనను విద్యార్థినులు చక్కగాప్రతిబింబించారు.ప్రతిభావంతుల సత్కారంవిద్యలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను వేదికపై సత్కరించారు. ఇది ఇతరులకు ప్రేరణగా నిలిచింది.ప్రధాన అతిథుల ఆశీర్వచనాలు ఈ కార్యక్రమానికి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ హరి చందన దాసరి, తెలంగాణ ప్రభుత్వం విద్యా విభాగం డైరెక్టర్ ఇ నవీన్ నికోలస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ విద్య అనేది పుస్తకాల వరకే పరిమితం కాకుండా జీవన విలువలతో నిండి ఉండాలని సూచించారు.వేదికపై మదర్ ఆంథొనమ్మ అధ్యక్షత వహించారు.ప్రత్యేక అతిథులుగా సిస్టర్ ఆన్ రోస్, అపర్ణ మల్లాడి పాల్గొని విద్యార్థినులకు ప్రేరణాత్మక సందేశాలు అందించారు.ఈ వేడుకను సిస్టర్ దివ్య మేరి, సిస్టర్ రోజీ ఫ్రాన్సిస్ సమన్వయంతో అత్యంత విజయవంతంగా నిర్వహించారు.ఈ "అన్ మెలాంజ్ 2026" వేడుక విద్య, సేవ, సంస్కృతి, స్ఫూర్తి కలగలిసిన విద్యా వేడుకగా నిలిచి, సెయింట్ యాన్స్ విద్యార్థినుల ప్రతిభను వెలుగులోనికి తెచ్చింది.

## విద్యార్థులు మొదటి బోర్డు పరీక్షలకు హాజరు కావడం తప్పనిసరి



న్యూఢిల్లీ : పదవ తరగతి విద్యార్థులు మొదటి బోర్డు పరీక్షలకు హాజరు కావడం తప్పనిసరని 'సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ)' సోమవారం స్పష్టం చేసింది. మొదటి బోర్డు పరీక్షల్లో కనీసం మూడు సబ్జెక్టులను కూడా రాయని వారిని 'ఎసెన్షియల్ రిపీట్' కేటగిరీలో ఉంచుతామని అధికారులు తెలిపారు. పదవతరగతి విద్యార్థులకు 2026 నుండి రెండు బోర్డు పరీక్షలను నిర్వహించనున్నట్లు సిబిఎస్ఇ ప్రకటించిన సంగతి తెలిసిందే. కొన్ని ప్రత్యేక కారణాలతో మొదటి బోర్డు పరీక్ష రాయలేని విద్యార్థులను రెండవ బోర్డు పరీక్ష రాసేందుకు అనుమతించాలంటూ వచ్చిన అభ్యర్థనలపై సిబిఎస్ఇ పై విధంగా స్పందించింది. "మొదటి బోర్డు పరీక్షకు విద్యార్థులంతా హాజరుకావడం తప్పనిసరి. ఉత్తీర్ణులైన మరియు అర్హత కలిగిన విద్యార్థులందరూ సైన్స్, మ్యాథ్స్, సోషల్, లాంగ్వేజెస్‌లోని మూడు సబ్జెక్టుల్లో దేనిలోనైనా తమ పనితీరును మెరుగుపరుచుకోవడానికి అనుమతి ఉంటుంది" అని సిబిఎస్ఇ పరీక్షల అధికారి సంయమ్ భరద్వాజ్ పేర్కొన్నారు. ఒక విద్యార్థి మొదటి బోర్డు పరీక్షల్లో మూడు లేదా అంతకంటే ఎక్కువ సబ్జెక్టుల్లో హాజరుకాకపోతే, ఆ విద్యార్థిని రెండవ బోర్డు పరీక్షకు హాజరయ్యేందుకు అనుమతించమని, వారిని 'ఎసెన్షియల్ రిపీట్' విభాగంలో ఉంచుతామని పేర్కొన్నారు. ఆ విద్యార్థులు వచ్చే ఏడాది (2027 ఫిబ్రవరి) నిర్వహించే ప్రధాన బోర్డు పరీక్షల్లో మాత్రమే పరీక్షలు రాయగలరని అన్నారు.

## ఏప్రిల్ 7న సమీక్ష, విచారణ చేపట్టనున్న రాజ్యాంగ ధర్మాసనం



న్యూఢిల్లీ : కేరళలోని శబరిమల ఆలయంలోకి 10-50 మధ్య వయస్సు గల మహిళలు ప్రవేశించడానికి అనుమతిస్తూ ఇచ్చిన తీర్పుపై సమీక్ష, రిట్ పిటిషన్‌ల విచారణను సుప్రీంకోర్టు సోమవారం తొమ్మిదిమంది జడ్జీల రాజ్యాంగ ధర్మాసనానికి బదిలీ చేసింది. రాజ్యాంగ ధర్మాసనం ఏప్రిల్ 7న వాటిపై విచారణ చేపట్టనుంది. 10-50మధ్య వయస్సు గల మహిళలను ప్రవేశానికి అనుమతిస్తూ 2018 సెప్టెంబర్‌లో సుప్రీంకోర్టు సంచలనాత్మక తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. 2019లో అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) జస్టిస్ ఎస్.ఎ.బాబ్డే నియమించిన తొమ్మిది మంది జడ్జీల ధర్మాసనం సమీక్ష పిటిషన్‌ల విచారణను నిర్ణయించిందని ప్రస్తుత సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. కొవిడ్ మహమ్మారి కారణంగా ధర్మాసనం ఎదుట జాబితా చేసిన విచారణలను అకస్మాత్తుగా రద్దు చేయాల్సి వచ్చిందని తెలిపింది. దాదాపు ఐదేళ్ల విరామం తర్వాత, శబరిమల కేసు మొదటిసారి విచారణకు వచ్చింది. అప్పటిరాజ్యాంగ ధర్మాసనంలో తొమ్మిది మంది జడ్జీలతో కూడిన అప్పటి ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్ మాత్రమే మిగిలి ఉన్నారు. ఈ కేసు విచారణకు సుప్రీంకోర్టు 2026 ఏప్రిల్‌లో కొంత సమయాన్ని ఇచ్చింది. 2018 తీర్పును సవాలు చేస్తూ దాఖలు చేసిన రివ్యూ పిటిషన్‌లను ఏప్రిల్ 7 నుండి 9 వరకు విచారిస్తుంది. వాటిని వ్యతిరేకించే వారి వాదనలను ఏప్రిల్ 14-16 వరకు విచారిస్తుంది. 2019 నవంబర్‌లో అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి రంజన్‌గొగోరు నేతృత్వంలోని ఐదుగురు జడ్జీల రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన మెజారిటీ తీర్పు, శబరిమల సమీక్ష మరియు రిట్ పిటిషన్లను ఏడుగురు జడ్జీల ధర్మాసనానికి నివేదించింది.

## ప్రజల జీవితాల్లో ఆర్టీజీఎస్ ప్రత్యక్ష మార్పు తీసుకొస్తోంది



ఉండవల్లి (గుంటూరు) : పరిపాలనలో వేగాన్ని, వ్యాపార సౌలభ్యాన్ని ఆర్టీజీఎస్ అందిస్తోందని, ప్రత్యక్షంగా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తోందని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. మానవ జీవనాన్ని మెరుగుపరిచేందుకు సేవ చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వచ్చిన గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ బిల్‌గేట్స్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి సచివాలయంలోని రియల్‌టైమ్ గవర్నెన్స్ కమాండ్ సెంటర్‌ను సోమవారం సందర్శించిన విషయం తెలిసిందే. ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని ఆయన పరిశీలించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలను వేగంగా అందిస్తున్న తీరు, ఫలితాలను గేట్స్‌కు చంద్రబాబు వివరించారు. ఈ మేరకు చంద్రబాబు ఎక్స్‌లో పోస్టు చేశారు. " 1990లో బిల్ గేట్స్‌ను కలిసినప్పుడు సాంకేతికత ద్వారా పౌరసాధికారత సాధ్యమనే స్ఫూర్తి వచ్చింది. నాటి ఆలోచనలే ఇవాళ టెక్నాలజీ ఆధారిత పరిపాలనకు బాటలు వేశాయి. ఆర్టీజీఎస్ ద్వారా ఇవాళ పలు కార్యక్రమాల ప్రదర్శన సంతోషంగా ఉంది" అని చంద్రబాబు పేర్కొన్నారు. బిల్‌గేట్స్ పర్యటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందిస్తూ .... ఎపి ప్రభుత్వంతో భాగస్వామ్యానికి గేట్స్ ఫౌండేషన్ చూపుతున్న నిబద్ధతకు అభినందనలు తెలిపారు. విద్య, ఆరోగ్యం, వ్యవసాయ రంగాల బలోపేతానికి గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యం సంతోషంగా ఉందన్నారు. సమగ్ర స్థిర అభివఅద్ధి కోసం ఫౌండేషన్ సహకారానికి రాష్ట్ర ప్రభుత్వం ఎదురు చూస్తోందని పవన్ తెలిపారు. సీఎం చంద్రబాబుతో కలిసి బిల్ గేట్స్‌కు ఆత్మీయ స్వాగతం పలకడం ఆనందంగా ఉందన్నారు.

## కరీంనగర్ మేయర్ అభ్యర్థిని ప్రకటించిన బిజెపి



తెలంగాణ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల సందడి ముగింపుకు చేరుకుంది. రాష్ట్రంలోని 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీల్లో నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు, కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం ఉదయం 11 గంటలకు ఘనంగా ప్రారంభమయ్యింది. అనంతరం మధ్యాహ్నం 12 గంటల 30 నిముషాల నుండి అత్యంత కీలకమైన మేయర్లు, ఛైర్మన్ల ఎన్నిక ప్రక్రియను 'చేతులెత్తే' పద్ధతిలో నిర్వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ రేపుతున్న కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిని బిజెపి అధిష్ఠానం ఖరారు చేసింది. మేయర్ అభ్యర్థిగా కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ అభ్యర్థిగా సునీల్‌రావు పేర్లను పార్టీ ప్రతిపాదించింది. ఈ మేరకు ఇప్పటికే ఎన్నికల అధికారికి సమాచారం అందించారు. మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ పార్టీ తన పట్టును నిరూపించుకుంది. మున్సిపల్ ఛైర్‌పర్సన్ అభ్యర్థిగా వాకిటి మానస, వైస్ ఛైర్మన్‌గా బాయికాటి శైవిరెడ్డి పేర్లను పార్టీ అధికారికంగా ప్రకటించింది. ఉదయం 11:00 గంటలకు.... కార్పొరేటర్లు, కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం జరగనుంది. మధ్యాహ్నం 12:30 గంటలకు... మేయర్లు, ఛైర్మన్ల ఎంపిక కోసం ప్రత్యేక సమావేశం జరగనుంది. ఆ తరువాత ఎన్నికైన ప్రతినిధులతో బాధ్యతల స్వీకరణ జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ తమ అభ్యర్థులను ఖరారు చేస్తూ ఎన్నికల అధికారులకు బి-ఫారాలను అందజేస్తున్నాయి. కొన్ని చోట్ల స్వతంత్ర అభ్యర్థులు కింగ్ మేకర్లుగా మారే అవకాశం ఉండటంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది.

# డబ్బుఉందా? డెబిట్! లేదా క్రెడిట్!

### స్వైప్ ఒకటే.. స్టైల్ రెండు
### భారత్‌లో డెబిట్-కమ్-క్రెడిట్ కార్డు చెల్లింపుల్లో కొత్త ట్రెండు
### ఒకే 16 అంకెల నంబర్‌తో డెబిట్, క్రెడిట్ రెండూ
### డిజిటల్ పేమెంట్స్‌లో 'ఫ్లెక్సిబుల్' అడుగు-వీసా కార్డు గేమ్‌చేంజర్

భారత్‌లో డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ మరో కీలక మలుపు తీసుకుంటోంది. అంతర్జాతీయ చెల్లింపుల దిగ్గజం వీసా త్వరలో భారత్‌లో ఒకే కార్డుతో అటు డెబిట్‌కి, ఇటు క్రెడిట్‌కి రెండు విధాలుగా ఉపయోగపడేలా 'డెబిట్--కమ్--క్రెడిట్ కార్డు'ను ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. ఈ కొత్త విధానం వినియోగదారులకు సౌకర్యాన్ని పెంచడమే కాకుండా, దేశంలో క్రెడిట్ వినియోగాన్ని విస్తరించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

### యూపీఐ, డెబిట్, క్రెడిట్ కార్డులతో పోలిస్తే

ప్రస్తుతం భారత్‌లో యూపీఐ వేగంగా విస్తరిస్తున్నప్పటికీ, అది ప్రధానంగా బ్యాంక్ సేవింగ్స్ ఖాతా నుంచి నేరుగా డబ్బు కట్ అయ్యే విధానమే. డెబిట్ కార్డులు కూడా ఖాతాలో డబ్బు ఉంటేనే పనిచేస్తాయి. మరోవైపు, క్రెడిట్ కార్డులు సౌకర్యవంతమే అయినా వాటి వినియోగం డిజిటల్ రూపంలో,యూపీఐ చెల్లింపుల విషయంలో ఇంకా పరిమితంగానే ఉంది. ఈ నేపథ్యంలో వీసా తీసుకొస్తున్న కొత్త కార్డు యూపీఐతో అందే సౌలభ్యం, డెబిట్ కార్డుతో చేయగల నియంత్రణ, క్రెడిట్ కార్డు ఫ్లెక్సిబిలిటీ ఈ మూడింటినీ కలిపిన ఉపయోగకరమైన సాధనంగా మారనుందని విశ్లేషకులు అంటున్నారు.




### బ్యాంకులు, వినియోగదారులకు లాభాలు

ఈ కొత్త విధానం ద్వారా బ్యాంకులు తమ రిస్క్ పాలసీలకు అనుగుణంగా క్రెడిట్ వినియోగాన్ని నియంత్రించగలుగుతాయి. వినియోగదారులకు మాత్రం ఒకటి కంటే ఎక్కువ కార్డులని ప్రతిచోటుకూ మోసుకెళ్లాల్సిన అవసరం ఉండదు. ముఖ్యంగా స్థిర ఆదాయం ఉన్నా క్రెడిట్ కార్డు లేని మధ్య తరగతి వర్గానికి ఇది ఉపయోగకరంగా మారే అవకాశం ఉంది.

### ఆర్థిక వ్యవస్థపై ప్రభావం

నిపుణుల అంచనాల ప్రకారం, ఈ విధానం నగదు వినియోగాన్ని తగ్గించడంలో, టైర్--2, టైర్--3 నగరాల్లో కార్డు వినియోగాన్ని పెంచడంలో, ఫార్మల్ ఎకానమీని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. అయితే, అతిగా క్రెడిట్ వినియోగం వల్ల వినియోగదారుడు అప్పుల ఊబిలో కూరుకునే ప్రమాదం కూడా ఉందని, అందుకే ప్రజల్లో ఆర్థిక అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. వీసా ప్రతిపాదిస్తున్న ఈ డెబిట్--కమ్--క్రెడిట్ కార్డు భారత్ చెల్లింపుల వ్యవస్థను మరింత స్మార్ట్‌గా, ఫ్లెక్సిబుల్‌గా మార్చే విధానంగా పరిగణించవచ్చు. ఇది వినియోగదారుల సౌకర్యం, బ్యాంకులకు భద్రత ఈ రెండింటికీ మధ్య సమతుల్యత తీసుకురావచ్చని విశ్లేషకుల అభిప్రాయం.

### కార్డు కాదు కాంబోప్యాక్

వీసా అభివృద్ధి చేసిన 'ఫ్లెక్సిబుల్ క్రెడెన్షియల్ (వీసా ఫ్లెక్స్)' టెక్నాలజీ ఆధారంగా ఈ కార్డు పనిచేస్తుంది. 16 అంకెల ఒకే కార్డు నంబర్ ద్వారా కస్టమర్ లావాదేవీ చేసే సమయంలో అది అవసరాన్ని బట్టి డెబిట్‌గా లేదా క్రెడిట్‌గా వాడుకోవచ్చు. చెల్లింపు ఎలా జరగాలన్నది కస్టమర్ కొనుగోలు చేసే విలువ మొత్తం, లేదా వినియోగదారు ముందుగా ఎంచుకున్న సెట్టింగ్స్ ఆధారంగా ఆటోమేటిక్‌గా నిర్ణయమవుతుంది.ఉదాహరణకు, రోజువారీ చిన్న ఖర్చులు డెబిట్‌గా, పెద్ద కొనుగోళ్లు క్రెడిట్‌లో జరిగేలా ఈ కార్డును సెట్ చేసుకోవచ్చు.

### భారత్ ఎందుకు కీలక మార్కెట్?

భారత్‌లో క్రెడిట్ కార్డు వినియోగం అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే తక్కువ. అదే సమయంలో నగదు లావాదేవీల వాటా చాలా పెద్దది. ఈ పరిస్థితిలో ఒకే కార్డు ద్వారా డెబిట్--క్రెడిట్ సౌకర్యం ఇవ్వడం వల్ల డిజిటల్ చెల్లింపులు మరింత విస్తరించవచ్చని వీసా భావిస్తోంది.

# కొన్ని క్యాన్సర్లను నివారించొచ్చు

### 38% కేసులకు ముందస్తుగా అడ్డుకట్ట
### ఏటా 71 లక్షల మందిని కాపాడవచ్చు
### ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక వెల్లడి

స్పెషల్ డెస్క్: క్యాన్సర్.. ప్రపంచాన్ని వణికిస్తున్న అత్యంత భయంకరమైన వ్యాధి. ఏటా ఒక కోటి మంది ఈ వ్యాధి బారినపడి కన్నుమూస్తున్నారంటే ముప్పు ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. వాస్తవానికి కొత్త క్యాన్సర్ కేసుల్లో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ నివారించదగినవే. అంటే ఏటా 71 లక్షల మందిని ఈ మహమ్మారి బారిన పడకుండా కాపాడవచ్చన్నమాట. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) శాస్త్రవేత్తల నివేదిక ప్రకారం.. 2022లో 1.87 కోట్ల మందికి కొత్తగా క్యాన్సర్ సోకింది. ఇందులో సుమారు 38% కేసులు ఇన్ఫెక్షన్లు (అంటువ్యాధులు), జీవనశైలి అలవాట్లు, పర్యావరణ కాలుష్య కారకాల వల్ల సంభవించాయని అంచనా. ఇవన్నీ నివారించదగినవే. హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) ఇన్ఫెక్షన్ల వల్ల కలిగే గర్భాశయ క్యాన్సర్లను సకాలంలో టీకాలు వేయడం ద్వారా అడ్డుకోవచ్చు. అలాగే స్మోకింగ్ వల్ల కలిగే అనేక కణితులను ధూమపానం మాన్పించడం ద్వారా చెక్ పెట్టవచ్చు. ఇలా లక్షలాది మంది ప్రజల జీవితాలను మార్చడానికి 'శక్తివంతమైన అవకాశం'ఉందని పరిశోధకులు అంటున్నారు.

### కొన్ని క్యాన్సర్లు అనివార్యం..

వయసు పెరిగే కొద్దీ మన డీఎన్ఏలో అనివార్యంగా జరిగే నష్టం లేదా వ్యాధి వచ్చే ప్రమాదాన్ని పెంచే జన్యువులు వారసత్వంగా రావడం వల్ల కొన్ని క్యాన్సర్లు అనివార్యం. అయితే 10లో దాదాపు నాలుగు కేసులను నివారించవచ్చన్న అంశం జనంలో ఆసక్తి రేకెత్తిస్తోందని పరిశోధకులు చెబుతున్నారు. క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచే 30 నివారించగల కారకాలను డబ్ల్యూహెచ్ఓలో భాగమైన ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్ అనే సంస్థ విశ్లేషించింది. ధూమపానం, అతినీలలోహిత (అల్ట్రావయోలెట్) కిరణాలు వీటిలో ఉన్నాయి. ఇవి మన డీఎన్ఏను నేరుగా దెబ్బతీస్తాయి. ఊబకాయం, శరీరంలో వాపు, హార్మోన్లను మార్చే అతి తక్కువ శారీరక శ్రమ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతోంది. వాయు కాలుష్యం వల్ల నిద్రాణమైన క్యాన్సర్ కణాలు మేల్కొంటాయని ఏజెన్సీ వెల్లడించింది.

### ధూమపానం ప్రధాన కారణం

క్యాన్సర్‌కు దారితీసే తొమ్మిది ఇన్ఫెక్షన్లను కూడా ఏజెన్సీ నివేదించింది. వీటిలో హెచ్‌పీవీ, కాలేయ క్యాన్సర్‌కు దారితీసే హెపటైటిస్ వైరస్‌లు, కడుపు నొప్పి, అల్సర్స్, తీవ్రమైన గ్యాస్ సమస్యలకు కారణం అయ్యే హెలికోబాక్టర్ పైలోరి బ్యాక్టీరియా ఉన్నాయి. పరిశోధన బృందం 2022 నుండి 36 రకాల క్యాన్సర్ కేసుల డేటాను.. అలాగే 185 దేశాలలో 2012--22 మధ్య ఈ వ్యాధికి మూలమైన 30 ప్రమాద కారకాల సమాచారాన్ని విశ్లేషించి నివేదికను రూపొందించింది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక క్యాన్సర్ కేసులకు ధూమపానం ప్రధాన కారణమని వెల్లడించింది. ఆ తరువాతి స్థానాల్లో ఇన్ఫెక్షన్లు, మద్యపానం ఉన్నాయి. భవిష్యత్తులో క్యాన్సర్ భారాన్ని తగ్గించుకోవడానికి ప్రమాద కారకాలను నివారించడం అత్యంత శక్తివంతమైన మార్గాలలో ఒకటి అని పరిశోధన వెల్లడించింది.

### దేశాలకు అనుగుణంగా..

పురుషుల క్యాన్సర్లలో 45% నివారించదగినవిగా ఉండగా.. మహిళల్లో ఇది 30% ఉంది. నివారణ స్థాయి పురుషులలో అధిక స్థాయిలో ఉండడానికి కారణం.. ధూమపాన ప్రియులు పురుషుల్లో ఎక్కువగా ఉండడమే. యూరప్‌లో నివసించే మహిళల్లో క్యాన్సర్ దరి చేరకుండా ఫుల్‌స్టాప్ పెట్టే మొదటి మూడు కారణాల్లో ధూమపానం, ఇన్ఫెక్షన్లు, ఊబకాయం ఉన్నాయి. సబ్--సహారా ఆఫ్రికాలో మహిళల్లో నివారించగల క్యాన్సర్లలో ఇన్ఫెక్షన్ల వాటా దాదాపు 80% ఉంది. అంటే ఈ క్యాన్సర్లను పరిష్కరించడానికి ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు తీసుకునే చర్యలు ప్రతి ప్రాంతం లేదా దేశానికి అనుగుణంగా ఉండాలని నివేదిక వివరించింది.

### సగం వాటా వాటిదే..

నేచర్ మెడిసిన్ జర్నల్‌లో ప్రచురితమైన ఈ నివేదిక ప్రకారం ధూమపానం, వాయు కాలుష్యంతో ఊపిరితిత్తుల క్యాన్సర్, హెలికోబాక్టర్ పైలోరి ఇన్ఫెక్షన్‌తో ముడిపడి కడుపు క్యాన్సర్, హ్యూమన్ పాపిలోమా వైరస్‌తో గర్భాశయ క్యాన్సర్.. నివారించగల మొత్తం క్యాన్సర్ కేసుల్లో ఇవి దాదాపు సగం ఉంటాయి. ధూమపానం నియంత్రణ, హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ చేపట్టిన

# ఏపీ సీఎం చంద్రబాబుతో మంత్రి తుమ్మల భేటీ

(ఖమ్మం: లోకల్ గైడ్ )పునర్విభజనలో ఆంధ్రాలో కలిసిన 5 గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపడానికి సహకరించాలని కోరిన మంత్రి తుమ్మల- తిరుమలలో తెలంగాణ రాష్టానికి 5 ఎకరాల స్థలం కేటాయింపుకు విజ్ఞప్తి -ఖమ్మంలో టీటీడీ దేవస్థానం నిర్మాణానికి సహకరించండి-తెలుగు రాష్ట్రాల మధ్య సమన్వయంతో సాగుదాం- ఖమ్మం జిల్లా పెద్దవాగు మరమ్మత్తుల కోసం అయ్యే ఖర్చులో 85% నిధులను విడుదల చేయాలని మంత్రి అభ్యర్థనసత్తుపల్లి కొవ్వూరు రైల్వే లైన్, పెనుబల్లి అమరావతి రైల్వే లైన్ నిర్మాణానికి కృషి చేయండి- భద్రాచలం ముంపు బారిన పడకుండా నిర్మించిన కరకట్టకి సంబంధించి ఆంధ్రప్రదేశ్ లో కలిసిన భాగానికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ముఖ్యమంత్రిని కోరిన మంత్రి తుమ్మల.తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, హ్యాండ్‌లూమ్స్ & టెక్స్టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని కలిసి ఖమ్మం జిల్లాకు సంబంధిచిన సాగునీటి వసతులు, భక్తులు మరియు ప్రజల సౌకర్యానికి సంబంధించిన పలు కీలక విజ్ఞప్తులు చేసారు.రాష్ట్ర





పునర్విభనలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం మండలానికి ఆనుకుని ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అయిదు గ్రామపంచాయతీలను తెలంగాణలో విలీనం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి వివరించారు. యేటపాక, కన్నాయిగూడెం, పిచ్చికలపాడు, పురుషోత్తపట్నం, గుండాల గ్రామపంచాయతీలు భౌగోళికంగా తెలంగాణ ప్రాంతాల మధ్యలో ఉండటం వల్ల ప్రజలు పరిపాలనా పరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ గ్రామాలు గోదావరి నది, అటవీ ప్రాంతాల మధ్య ఉండటంతో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎంక్లేవ్‌లా మారిపోయాయని, జిల్లా కేంద్రాలకు చేరుకోవడానికి ప్రజలు దాదాపు 8 గంటలు ప్రయాణించాల్సి వస్తోందని మంత్రి పేర్కొన్నారు. అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు, పన్నులు, పరిపాలనా అనుసంధానం లోపం, భద్రతా సమస్యలు వంటి అంశాలు స్థానిక గిరిజన ప్రజల జీవన విధానాన్ని ప్రభావితం చేస్తున్నాయని వివరించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయానికి సంబంధించిన భూభాగాల్లో కొంత భాగం ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ పరిధిలో ఉండటం వల్ల దేవస్థానం పరిపాలనలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, భక్తులకు మెరుగైన సేవలు అందించాలంటే ఈ గ్రామాల విలీనం అవసరమని మంత్రి అభిప్రాయపడ్డారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా ఈ చర్య కీలకమని తెలిపారు.అదే విధంగా, ఖమ్మం జిల్లాలోని పెద్దవాగు సాగునీటి ప్రాజెక్ట్ శాశ్వత మరమ్మత్తులు అత్యవసరంగా చేపట్టాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మొత్తం 16,000 ఎకరాలకు సాగునీరు అందుతుండగా, అందులో సుమారు 13,640 ఎకరాలు (85.25%) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, 2,360 ఎకరాలు (14.75%) తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయి అని తెలిపారు. ప్రాజెక్ట్ శాశ్వత పునరుద్ధరణకు సుమారు రూ.92.20 కోట్ల వ్యయం అంచనా వేయబడిందని, రెండు రాష్ట్రాలకు లబ్ధి చేకూరుతున్న నేపథ్యంలో ఖర్చును 85:15 నిష్పత్తిలో భరించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరారు. రైతుల సాగు, జీవనాధారం ఈ ప్రాజెక్ట్‌పై ఆధారపడి ఉన్నందున తక్షణ ఆర్థిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఇటీవల ఆంధ్రప్రదేశ్ పరిధిలో గోదావరి వరద రక్షణ కరకట్టలోని 3వ స్లూయిస్ వద్ద గోడ దెబ్బతిన్న విషయం కూడా మంత్రి ప్రస్తావించారు. భద్రాచలం పట్టణాన్ని వరదల నుంచి రక్షించేందుకు నిర్మించిన ఈ రక్షణ గోడలో జరిగిన ఈ నష్టం భవిష్యత్తులో భారీ ప్రమాదానికి దారితీయొచ్చని పేర్కొన్నారు. కరకట్టలోని ఆ భాగం విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వెళ్లడంతో నిర్వహణలో సమస్యలు ఏర్పడ్డాయని తెలిపారు. ఈ విషయాన్ని ఇప్పటికే తెలంగాణ ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని మంత్రి తెలిపారు. తక్షణ సాంకేతిక పరిశీలన చేసి తాత్కాలిక రక్షణ చర్యలు చేపట్టడంతో పాటు, రెండు రాష్ట్రాల సమన్వయంతో శాశ్వత పునరుద్ధరణ చర్యలు ప్రారంభించాలని కోరారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఖమ్మం పట్టణంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి అవసరమైన భూమి గుర్తింపు పూర్తైందని, తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో పనులు ప్రారంభించేందుకు అనుమతి ఇవ్వాలని మంత్రి కోరారు. స్థానిక భక్తుల దీర్ఘకాలిక ఆశయాన్ని నెరవేర్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. తిరుమలలో తెలంగాణ భక్తుల కోసం ప్రత్యేక యాత్రికుల భవనం నిర్మాణానికి సుమారు 5 ఎకరాల భూమి కేటాయించాలని మంత్రి ప్రతిపాదించారు. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో వసతి కొరతను తగ్గించి భక్తులకు సౌకర్యవంతమైన దర్శన అనుభవం కల్పించేందుకు ఈ ప్రాజెక్ట్ ఉపయోగపడుతుందని తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం, సమన్వయం పెంపొందిస్తే సాగునీరు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి, భక్తుల సౌకర్యాలు మరియు మౌలిక వసతుల విస్తరణలో వేగవంతమైన పురోగతి సాధ్యమవుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు పేర్కొన్నారు. సత్తుపల్లి కొవ్వూరు రైల్వే లైన్, పెనుబల్లి అమరావతి రైల్వే లైన్ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ ప్రతిపాదనలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సేకరణ: ఐ-హబ్

# రోదసిలో నిఘా యుద్ధం!

## అంతరిక్షంలో ఉపగ్రహాలతో దేశాల నిఘా యుద్ధం
## వైరి దేశాల శాటిలైట్లపై దృష్టి సారించిన వైనం



జేమ్స్‌బాండ్ సినిమాల్లో హీరో అలవోకగా ఖండాలన్నీ చుట్టేస్తుంటాడు. చట్టవ్యతిరేక, విద్రోహ సంస్థల గుట్టుమట్లు రట్టుచేసి భారీ ఉపద్రవాలను అడ్డుకుంటాడు. శత్రువుల రహస్య స్థావరాలను నేలమట్టం చేస్తుంటాడు. ఈ నిఘా పోరు 21వ శతాబ్దపు వాస్తవిక ప్రపంచంలో భూమిని దాటేసి ఏకంగా అంతరిక్షానికి చేరింది! ఇంతకాలం నేలల తేమ శాతం, అతివృష్టి, అనావృష్టి, భూకంపాలు తదితరాలపై అధ్యయం చేస్తూ వచ్చిన ఉపగ్రహాలు నిఘా కార్యకలాపాల్లో తలమునకలు అవుతున్నాయి. వైరి దేశాల ఉపగ్రహాలపై కన్నేస్తున్నాయి. ఏ సమయంలో ఏ దేశంపై ఎందుకు తిరగాడుతున్నాయో కూపీ లాగుతున్నాయి. ప్రధాన దేశాలన్నీ దాదాపుగా ఇదే బాటపట్టడంతో ఇప్పుడు అంతరిక్షంలో సరికొత్త శాటిలైట్ నిఘా యుద్ధానికి తెర లేచింది. బెంగళూరుకు చెందిన దిగంతర సంస్థ ఒకటి ఇటీవల ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ శాటిలైట్ల జాడను విజయవంతంగా కనిపెట్టడం తెలిసిందే. హైదరాబాద్‌కు చెందిన అజిస్టా స్పేస్ సంస్థ ఏకంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్) ఎప్పుడు, ఎక్కడ తిరుగుతోందో కనిపెట్టి ఔరా అనిపించింది. వీటిని ఒకరకంగా ఇతర ఉపగ్రహాలపై నిఘా ఘటనలుగానే చెప్పొచ్చు. శత్రు ఉపగ్రహాల జాడను కనిపెట్టేందుకు సరికొత్త 'స్పేస్ సిచ్యువేషనల్ అవేర్‌నెస్' (ఎస్ఎస్ఏ) పరిజ్ఞానం ఇప్పుడు కీలకంగా మారింది. రెండు ఉపగ్రహాలు పొరపాటున ఢీకొనే ఆస్కారాన్ని తప్పించడమే గాక వాటి సిగ్నళ్లను జామ్ చేయడం, శాటిలైట్‌ను ధ్వంసం చేయడాన్ని నిలువరించడం కోసం ముందు ప్రత్యర్థి ఉపగ్రహాలు ఎక్కడున్నాయో కనీసం పక్కాగా తెలిసి ఉండాలి. ఈ కారణంగా కూడా నింగిలో నిఘా నేత్రాన్ని తెరవాల్సిన అనివార్యత దేశాలకు ఏర్పడిందని ఇండియన్ స్పేస్ అసోసియేషన్ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) ఏకే భట్ అన్నారు. ఈ నేపథ్యంలో 'స్పైయింగ్ ఇన్ స్కై' ఇప్పుడిక ఎంతమాత్రమూ సైన్స్‌ఫిక్షన్ స్థాయికి పరిమితం కాలేదు. భూమిపై జేమ్స్‌బాండ్ చేసే పనినే ఇప్పుడు ఆకాశంలో కృత్రిమ ఉపగ్రహాలు విస్తృతస్థాయిలో చేయబోతున్నాయి. ఇందులో ఆధిపత్యం ఎవరితో భవిష్యత్తులో తేలిపోనుంది.

### ఎవరు గమనిస్తున్నారో తెలిసుండాలి

"కమ్యూనికేషన్, సైనిక, పౌర, పరిశోధనావసరాల కోసం ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నా అవి రహస్య పనులనూ చేస్తున్నాయి. ఇతర దేశాల ఉపగ్రహాలు భారత్‌లోని ఏఏ భూభాగాలపై ఎందుకు తిరుగుతున్నాయో కచ్చితంగా మనకు తెల్సి ఉండాల్సిందే. ఇది నిఘా, వ్యూహాత్మక ఆపరేషన్లకు అత్యంత కీలకం. అందుకే శత్రు దేశాల ఉపగ్రహాలపై నిఘా పెట్టాల్సిన అవసరం ఏర్పడింది" అని అజిస్టా స్పేస్‌లో స్పేస్‌క్రాఫ్ట్ ఇంజనీరింగ్ విభాగ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ భరత్ సింహా రెడ్డి చెప్పారు.

"ఉక్రెయిన్--రష్యా యుద్ధం మొదలు ఆపరేషన్ సిందూర్‌దాకా ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధాలకు కీలక సమాచారం ఉపగ్రహాల నుంచే అందింది. కమ్యూనికేషన్స్, ఇంటెలిజెన్స్, నేవిగేషన్, టార్గెట్ ఇలా అన్ని విభాగాలను పటిష్టంచేయడంలో శాటిలైట్లే కీలక పాత్ర పోషించాయి" అని దిగంతర సీఈఓ, వ్యవస్థాపకులు అనిరుధ్ శర్మ అన్నారు.

### సామర్థ్యాన్ని పెంచుకుంటున్న భారత్

స్పేస్ సిచ్యువేషనల్ అవేర్‌నెస్ (ఎస్ఎస్ఏ)లో ప్రైవేట్ భాగస్వాములను ప్రోత్సహిస్తూ భారత్ అంతర్జాతీయ నిఘా సామర్థ్యాన్ని పెంచుకుంటోంది. ఏటా ఆరు నుంచి పది ఉపగ్రహాలను తయారు చేసేలా అజిస్టా సంస్థ కొత్త ఎలక్ట్రో--ఆప్టికల్ పేలోడ్ తయారీ కర్మాగారాన్ని నిర్మిస్తోంది. ఇది 2027 ద్వితీయార్ధంలోపు ప్రారంభం కావచ్చు. శత్రువులు ప్రయోగించే క్షిపణుల జాడను శాటిలైట్ ద్వారా గుర్తించే కొత్త ఉపగ్రహాన్ని 2027లోపు ప్రయోగిస్తామని ఈ సంస్థ తెలిపింది. అంతరిక్షంలో అర్లీ వార్నింగ్ సిస్టమ్‌ను ఇది మరింత పటిష్టపరచనుంది. సాంప్రదాయకంగా భూతలంపై రాడార్ వ్యవస్థలు, ఆకాశంలో చక్కర్లు కొట్టే నిఘా విమానాలకు తోడుగా ఇప్పుడు అంతరిక్షంలోనూ నిఘా ఉపగ్రహాల రాకతో భారత రక్షణ వ్యవస్థ మరింత పటిష్టం కాబోతోంది.

# దేశంలో 40% మందిలో ఫ్యాటీ లివర్!

## విస్మయకర గణాంకాలు బయటపెట్టిన లాన్సెట్ నివేదిక



స్పెషల్ డెస్క్: దేశంలో కాలేయ సంబంధిత సమస్యలతో బాధపడే వారి సంఖ్య ప్రమాదకర స్థాయిలో పెరుగుతోంది. దాదాపు 40 శాతం మంది భారతీయులు ప్రస్తుతం ఫ్యాటీ లివర్ (కొవ్వు పేరుకుపోయిన కాలేయం) సమస్యను ఎదుర్కొంటు న్నారని తాజా అధ్యయనం వెల్లడించింది. భారతీయులలో తక్కువ బరువు ఉన్నప్పటికీ పొత్తికడుపు భాగంలో ఎక్కువగా కొవ్వు పేరుకుపోయి ఉంటోందని.. ఇది శరీరంలో ఇన్సులిన్ నిరోధకతకు దారితీస్తోందని నివేదిక పేర్కొంది. మద్యపానం అలవాటు లేని వారిలోనూ ఈ వ్యాధి కనిపిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది.

### అధ్యయనంలో తేలిన అంశాలివీ..

లాన్సెట్ (ఆగ్నేయాసియా) జర్నల్‌లో ప్రచురితమైన ఫెనోమ్ ఇండియా అధ్యయనం ప్రకారం.. దేశవ్యాప్తంగా 2023 డిసెంబర్ నుంచి 2024 జూన్ మధ్య 27 నగరాల్లో జరిపిన పరిశోధనలో సుమారు 38.9 శాతం మందిలో ఆల్కహాల్‌తో సంబంధం లేని మెటబాలిక్ డిస్‌ఫంక్షన్-అసోసియేటెడ్ స్టీటోటిక్ లివర్ డిసీజ్ (ఎంఏఎస్ఎల్‌డీ) ఉన్నట్లు తేలింది. కాలేయం గట్టిపడటం లేదా మచ్చలు పడటం (ఫైబ్రోసిస్) ముప్పు సాధారణ వ్యక్తుల్లో 1.7% మందిలో ఉంది. ఇప్పటికే ఎంఏఎస్ఎల్‌డీ సమస్య ఉన్నవారిలో లివర్ ఫైబ్రోసిస్ 6.3 శాతం మందిలో.. అంటే దాదాపు 4 రెట్లు ఎక్కువగా ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. మొత్తంగా 2.4 శాతం మందిలో ఫైబ్రోసిస్ లక్షణాలు కనిపించాయి.

### సైలెంట్ కిల్లర్..

గతంలో నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్‌గా పిలిచే ఈ సమస్యను ఇప్పుడు ఎంఏఎస్-ఎల్‌డీగా పిలుస్తున్నారు. ఆందోళనకరమైన విషయం ఏమిటంటే ఈ సమస్య ఉన్న వారిలో చాలా మందికి తమ కాలేయం దెబ్బతింటోందనే విషయం ప్రాథమిక దశలో తెలియదు. ఈ వ్యాధి కాలేయాన్ని నిర్వీర్యం చేస్తోంది. ఎంఏఎస్ఎల్‌డీ కాలేయాన్ని మాత్రమే ప్రభావితం చేయదు. టైప్--2 డయాబెటిస్, గుండెజబ్బులు, మూత్రపిండాల సమస్యలకు దారితీస్తోంది. దేశ జనాభాలో గణనీయమైన శాతం మందిలో లివర్ ఫైబ్రోసిస్ లక్షణాలు కనిపిస్తున్నాయి. ఇది కాలేయం గట్టిపడే (స్కారింగ్) ప్రక్రియకు ప్రారంభ దశ. దీన్ని గమనించకుండా నిర్లక్ష్యం చేస్తే అది కాలక్రమేణా కాలేయం పూర్తిగా దెబ్బతినే సిర్రోసిస్ లేదా ప్రాణాంతక కాలేయ కేన్సర్‌కు దారితీసే ప్రమాదాన్ని పెంచుతుందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. దేశ జనాభా విస్తృతిని, వేగంగా పెరుగుతున్న మధుమేహం, స్థూలకాయం కేసులను పరిగణనలోకి తీసుకుంటే ఫ్యాటీ లివర్ రోగుల స్థాయి ఆందోళనకరమని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. మధుమేహం, స్థూలకాయం, రక్తపోటు వంటి జీవక్రియ సంబంధిత సమస్యలే ఫ్యాటీ లివర్‌కు ప్రధాన మూలాలని పరిశోధకులు స్పష్టం చేశారు. సరైన జీవనశైలి, పౌష్టికాహారం, క్రమం తప్పకుండా వ్యాయామంచేయడం ద్వారా దీనిని నివారించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.



# ఆల్'ఇంటి'యా రేడియో!




వన్స్ అ పాన్ ఏ టైమ్ రేడియో అంటే... ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ కాదు. మన కుటుంబసభ్యురాలు! పొద్దుటే సుప్రభాతంతో నిద్ర లేపి, ప్రపంచంలో, దేశంలో ఏ మూలన ఏం జరుగుతుందో చెప్పి, బుర్ర హీటెక్కి పోకుండా చల్లని పాటలు వినిపించి... ఒక్కటా రెండా... రేడియో అంటే అంతులేని అపురూపమైన జ్ఞాపకాల సంపద....

### ఆకాశవాణి--రజని

మన ఆకాశవాణిని జనరంజకం చేసిన వారిలో బాలాంత్రపు రజనీకాంతరావు ఒకరు. ఆకాశవాణిలో స్వరకర్తగా, గీతరచయితగా, సంచాలకునిగా పలు బాధ్యతలు నిర్వహించారు. లలిత సంగీతాన్ని ఆకాశవాణి వేదికగా జనరంజకం చేశారు. 1947 ఆగస్ట్ 15 భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అర్ధరాత్రి, ప్రధాని నెహ్రూ ప్రసంగం తరువాత రజని రచించి, స్వర పరిచిన 'మాదీ స్వతంత్రదేశం' ప్రసారం అయింది.

99%: ఆకాశవాణిగా ప్రసిద్ధమైన ఆల్ ఇండియా రేడియో (ఏఐఆర్) ప్రపంచంలో అతి పెద్ద ప్రసార సంస్థలలో ఒకటి. 23 భాషలలో, 179 మాండలికాలలో మన దేశంలోని 99 శాతం మందికి చేరువైంది.

ఆకాశవాణి -- ఆధ్యాత్మికం -- ఉషశ్రీ

రామాయణ, భారత, భాగవతాలను ఆకాశవాణి వేదికగా సామాన్యులకు చేరువ చేశారు ఉషశ్రీ. భగవద్గీత, సుందరకాండలను అందరికీ అర్థమయ్యేలా చెప్పారు. ఆయన నిర్వహించిన 'ధర్మసందేహాలు' కార్యక్రమం చాలా జనాదరణ పొందింది. పౌరాణికాలకు సంబంధించి ఎంత జటిలమైన విషయాన్ని అయినా సులభంగా అర్థమయ్యేలా చెప్పడంలో ఆయనకు ఆయనే సాటి.

1923: బాంబే రేడియో క్లబ్ కార్యక్రమాలతో 1923లో ప్రసారాలు ప్రారంభమయ్యాయి. మొదటి న్యూస్ బులెటిన్ జనవరి 19, 1936లో ప్రసారం అయింది.

ఆకాశవాణి--మహానటి

మహానటి సావిత్రి సమర్పించిన జనరంజని ప్రత్యేక కార్యక్రమం 1979లో ఉగాది రోజున ప్రసారం అయింది.

సిగ్నేచర్ ట్యూన్ శివరంజని

శివరంజని రాగం ఆధారంగా వాల్టర్ కౌప్‌మన్ ఆల్ ఇండియా రేడియో సిగ్నేచర్ ట్యూన్‌ను స్వరపరిచారు. వయోలిన్‌పై వాయించారు.

జనం మెచ్చిన జనరంజని

శ్రోతలు కోరిన పాటల కార్యక్రమం 'జనరంజని' అత్యంత ప్రజాదరణ పొందిన కార్యక్రమాలలో ఒకటి. ఆదివారాలు, పండగ రోజుల్లో ప్రత్యేక జనరంజని కార్యక్రమాలు ప్రసారమయ్యేవి.

బారిష్టర్ పార్వతీశం రాకతో రేడియో నవ్వింది!

మొక్క పాటి ప్రసిద్ధ హాస్య నవల 'బారిష్టర్ పార్వతీశం' ఆకాశవాణిలో అత్యంత ప్రజాదరణ పొందిన నాటకాల్లో ఒకటి.

రేడియోలో వేటూరి

విజయవాడ కేంద్రం ద్వారా ప్రసారమైన వేటూరి సంగీత రూపకం 'సిరికాకొలను చిన్నది' అద్భుతమైన ఆడియో నాటిక. ఈ సంగీతక రూపకానికి పెండ్యాల నాగేశ్వరరావు సంగీతం అందించారు.

థీమ్ 2026

ఈ సంవత్సరం 'వరల్డ్ రేడియో డే' థీమ్...'రేడియో అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్: ఏఐ ఈజ్ ఏ టూల్, నాట్ ఏ వాయిస్'

# భారత్ 'రుద్ర' రూపం



## పాకిస్తాన్‌పై మరో విజయం
## 61 పరుగులతో టీమిండియా గెలుపు
## ఇషాన్ కిషన్ మెరుపు బ్యాటింగ్
## 'సూపర్-8'కు భారత్ అర్హత

'విక్రమార్కుడు మళ్లీ వెనక్కి వెళ్లి ఆ శవాన్ని భుజాన వేసుకొని మళ్లీ నడక సాగించాడు... చందమామ కథలో బేతాళ ప్రశ్నకు విక్రమార్కుడు సరైన సమాధానం ఇవ్వగానే బేతాళుడు మళ్లీ చెట్టెక్కటం... 'బేతాళ పంచ విశతి'లో మళ్లీ మళ్లీ ఇదే దృశ్యం, ఇదే సంవాదం... భారత్, పాకిస్తాన్ మధ్య వరల్డ్ కప్‌లో మ్యాచ్ అంటే దీనికి సరిగ్గా సరిపోతుంది! ఐసీసీ టోర్నీల్లో ఇరు జట్ల మధ్య మ్యాచ్ తేదీ ప్రకటనతో హడావిడి మొదలు... ప్రత్యక్షంగా మైదానంలో చూడాలనుకునే అభిమానుల ఏర్పాట్లు ఒక వైపు... ప్రసారకర్తల ప్రకటనలు మరోవైపు... వ్యాఖ్యాతలు, విశ్లేషకుల తీవ్ర చర్చ... మ్యాచ్ సమీపిస్తున్న కొద్దీ ఎన్నో కథలు, కథనాలు, వివాదాలు... ఈ మ్యాచ్ లేకపోతే క్రికెట్ లేదన్నట్లుగా ఏమార్పు... ఒక రకమైన యుద్ధ వాతావరణం... ఇరు జట్ల బలాబలాల మధ్య ఉన్న అంతరం గురించి అందరికీ తెలుసు... ఫలితం ఎలా రావచ్చో కూడా అంచనాకు రావచ్చు... అయినా సరే మ్యాచ్ గురించి హంగామా... చివరకు ఎప్పటిలాగే భారత్‌దే విజయం.

పిచ్ బ్యాటింగ్‌కు తగినంత అనుకూలంగా లేదు... బంతి ఆగుతూ నెమ్మదిగా వస్తోంది. భారత్ ఇన్నింగ్స్ రెండో అర్ధభాగంలో ఇది కనిపించింది కూడా. కానీ ఆరంభంలో ఇషాన్ కిషన్ చూపించిన దూకుడు పిచ్‌ను లెక్కలోకి తీసుకోవాల్సిన అవసరం లేకుండా చేసింది. మిగతా జట్టంతా కలిసి ఎక్స్‌ట్రాలు సహా 80 బంతుల్లో 98 పరుగులు రాబడితే... ఇషాన్ ఒక్కడే మిగిలిన 40 బంతుల్లో 77 పరుగులు చేసి మ్యాచ్‌లో అసలు తేడా ఏంటో చూపించాడు. టి20 వరల్డ్ కప్‌లో పాకిస్తాన్‌పై అత్యధిక స్కోరు నమోదు చేసిన తర్వాత ప్రత్యర్థిని నిలువరించడం భారత్‌కు ఏమాత్రం కష్టం కాలేదు. ఆరుగురు బౌలర్లు కనీసం ఒక్క వికెట్ అయినా పడగొట్టగా, సమష్టి ప్రదర్శనతో పాక్‌ను టీమిండియా కుప్పకూల్చింది. ఐదు ఓవర్ల లోపే టాప్--4 వికెట్లు కోల్పోయిన పాక్ కోలుకోలేకపోయింది. అసలు పాకిస్తాన్ తమకు ఏమాత్రం పోటీ కాదన్నట్లుగా నిరూపిస్తూ భారత్ ఏకపక్షంగా ఘన విజయం అందుకుంది.



కొలంబో: టి20 ప్రపంచకప్‌లో పాకిస్తాన్‌పై భారత్ తమ ఆధిక్యాన్ని మరింత పెంచుకుంది. ఇప్పటి వరకు 7--1తో పైచేయి ఉండగా ఇప్పుడు ఎనిమిదోసారి పాక్‌ను విశ్వవేదికపై మట్టికరిపించింది. భారత్ ముందు పాక్ ఏమాత్రం నిలవలేకపోవడంతో ఊహించిన ఫలితమే వచ్చింది. ఆదివారం జరిగిన గ్రూప్ 'ఎ' మ్యాచ్‌లో భారత్ 61 పరుగుల తేడాతో పాకిస్తాను చిత్తు చేసింది. టి20ల్లో పాక్‌పై భారత్‌కు ఇదే అతి పెద్ద విజయం. టాస్ గెలిచి పాకిస్తాన్ ఫీల్డింగ్ ఎంచుకోగా... ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' ఇషాన్ కిషన్ (40 బంతుల్లో 77; 10 ఫోర్లు, 3 సిక్స్‌లు) మెరుపు బ్యాటింగ్‌తో చెలరేగగా, సూర్యకుమార్ యాదవ్ (29 బంతుల్లో 32; 3 ఫోర్లు) ఫర్వాలేదనిపించాడు. పాక్ బౌలర్లలో సయీమ్ అయూబ్ 3 వికెట్లు పడగొట్టాడు. అనంతరం పాకిస్తాన్ 18 ఓవర్లలో 114 పరుగులకే కుప్పకూలింది. ఉస్మాన్ ఖాన్ (34 బంతుల్లో 44; 6 ఫోర్లు, 1 సిక్స్) మినహా అంతా విఫలమయ్యారు. వరుసగా మూడో విజయంతో భారత్ 'సూపర్ ఎయిట్స్'కు అర్హత సాధించింది. అహ్మదాబాద్‌లో బుధవారం జరిగే తమ చివరి లీగ్ మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌తో భారత్ తలపడుతుంది. ఆసియా కప్ తరహాలోనే తమ నిర్ణయాన్ని కొనసాగిస్తూ ఈ మ్యాచ్‌లో కూడా పాక్ కెప్టెన్ సల్మాన్ ఆఘాకు భారత సారథి సూర్యకుమార్ 'షేక్ హ్యాండ్' ఇవ్వలేదు. భారత్ చేతిలో భారీ ఓటమితో పాకిస్తాన్ 'సూపర్--8' అవకాశాలపై తీవ్ర ప్రభావం పడింది. బుధవారం నమీబియాతో జరిగే మ్యాచ్‌లో పాకిస్తాన్ తప్పనిసరిగా గెలిస్తేనే 'సూపర్--8' దశకు అర్హత సాధిస్తుంది. పాకిస్తాన్ ఓడిపోతే అమెరికా 'సూపర్--8'కు చేరుతుంది.



### అభిశేక్ మళ్లీ డకౌట్...

పార్ట్ టైమ్ స్పిన్నర్ సల్మాన్ వేసిన తొలి ఓవర్లో వరుసగా మూడు బంతులు పరుగు తీయలేకపోయిన అభిశేక్ శర్మ (0) తర్వాతి బంతికి భారీ షాట్‌కు ప్రయత్నించి వెనుదిరిగాడు. టోర్నీలో అతనికి ఇది వరుసగా రెండో డకౌట్. అయితే ఇషాన్ చెలరేగిపోవడంతో జట్టు దూసుకుపోయింది. షాహీన్ అఫ్రిది ఓవర్లో వరుసగా 6, 4 కొట్టిన అతను అబ్రార్ ఓవర్లోనూ 6, 4 కొట్టాడు. పవర్‌ప్లేలో భారత్ 52 పరుగులు చేసింది. అనంతరం అబ్రార్ ఓవర్లో వరుసగా మూడు ఫోర్లు కొట్టిన ఇషాన్ 27 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత కూడా దూకుడుగా ఆడిన ఇషాన్‌ను ఎట్టకేలకు 9వ ఓవర్లో పాక్ అవుట్ చేయగలిగింది. ఆ సమయంలో భారత్ స్కోరు 88 అయితే ఇషాన్ ఒక్కడే 76 బాదడం విశేషం! మరోవైపు తిలక్ వర్మ (24 బంతుల్లో 25; 2 ఫోర్లు, 1 సిక్స్) ఇన్నింగ్స్ కాస్త తడబడుతూనే సాగింది. వరుసగా మూడో మ్యాచ్‌లోనూ అతను ఒకే స్కోరు (25) చేశాడు. తిలక్, పాండ్యా (0)లను అయూబ్ వరుస బంతుల్లో అవుట్ చేశాడు. ఈ దశలో సూర్య, శివమ్ దూబే (17 బంతుల్లో 27 నాటౌట్; 3 ఫోర్లు, 1 సిక్స్) కూడా పిచ్ అనుకూలంగా లేకపోవడంతో జాగ్రత్తగా ఆడారు. ఐదో వికెట్‌కు వీరిద్దరు 38 పరుగులు జోడించేందుకు 34 బంతులు పట్టాయి. అఫ్రిది వేసిన చివరి ఓవర్లో దూబే, రింకూ సింగ్ (11 నాటౌట్) కలిసి 2 ఫోర్లు, సిక్స్‌తో 16 పరుగులు రాబట్టారు. భిన్నమైన యాక్షన్‌తో తీవ్ర చర్చను రేకెత్తించిన ఉస్మాన్ తారిఖ్ (1/24) 2 ఫోర్లు మాత్రమే ఇచ్చి అందరికంటే మెరుగైన బౌలింగ్ ప్రదర్శన చేశాడు.

### ఉస్మాన్ ఖాన్ మినహా...

తొలి ఓవర్ నాలుగో బంతికి ఫర్హాన్ (0) అవుట్ కావడంతో మొదలైన పాక్ పతనం వేగంగా సాగింది. బుమ్రా వేసిన తర్వాతి ఓవర్లో అయూబ్ (6), సల్మాన్ (4) వెనుదిరగ్గా, అక్షర్ తన తొలి ఓవర్లోనే బాబర్ ఆజమ్ (5)ను బౌల్డ్ చేశాడు. పవర్‌ప్లేలో జట్టు స్కోరు 38/4కు చేరింది. ఉస్మాన్ ఒక్కడే కాస్త పోరాడుతూ కొన్ని చక్కటి షాట్లు ఆడాడు. అయితే 57 బంతుల్లో 103 పరుగులు చేయాల్సిన స్థితిలో ఉస్మాన్‌ను అక్షర్ అవుట్ చేయడంతో పాక్ గెలుపు ఆశలు కోల్పోయింది. చివర్లో షాహీన్ అఫ్రిది (19 బంతుల్లో 23 నాటౌట్; 2 ఫోర్లు, 1 సిక్స్) కొన్ని పరుగులు సాధించినా లాభం లేకపోయింది. గత మ్యాచ్ ఆడిన తుది జట్టులో భారత్ రెండు మార్పులు చేసింది. అనారోగ్యం నుంచి కోలుకున్న అభిశేక్...సామ్సన్ స్థానంలో రాగా, అర్షదీప్‌కు బదులుగా అదనపు స్పిన్నర్ కుల్దీప్‌ను మేనేజ్‌మెంట్ ఎంచుకుంది.

### స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్: ఇషాన్ కిషన్ (బి) అయూబ్ 77; అభిశేక్ (సి) అఫ్రిది (బి) సల్మాన్ 0; తిలక్ (ఎల్బీ) (బి) అయూబ్ 25; సూర్యకుమార్ (సి) అయూబ్ (బి) తారిఖ్ 32; పాండ్యా (సి) బాబర్ (బి) అయూబ్ 0; దూబే (రనౌట్) 27; రింకూ (నాటౌట్) 11; అక్షర్ (సి) అయూబ్ (బి) అఫ్రిది 0; ఎక్స్‌ట్రాలు 3; మొత్తం (20 ఓవర్లలో 7 వికెట్లకు) 175.

వికెట్ల పతనం: 1-1, 2-88, 3-126, 4-126, 5-159, 6-175, 7-175.

బౌలింగ్: సల్మాన్ 2-0-10-1, షాహీన్ అఫ్రిది 2-0-31-1, సయీమ్ అయూబ్ 4-0-25-3, అబ్రార్ 3-0-38-0, షాదాబ్ 1-0-17-0, నవాజ్ 4-0-28-0, తారిఖ్ 4-0-24-1.

పాకిస్తాన్ ఇన్నింగ్స్: ఫర్హాన్ (సి) రింకూ (బి) పాండ్యా 0; అయూబ్ (ఎల్బీ) (బి) బుమ్రా 6; సల్మాన్ (సి) పాండ్యా (బి) బుమ్రా 4; బాబర్ (బి) అక్షర్ 5; ఉస్మాన్ (స్టంప్డ్) ఇషాన్ కిషన్ (బి) అక్షర్ 44; షాదాబ్ (సి) దూబే (బి) తిలక్ 14; నవాజ్ (సి) దూబే (బి) కుల్దీప్ 4; ఫహీమ్ (సి) రింకూ (బి) వరుణ్ 10; అఫ్రిది (నాటౌట్) 23; అబ్రార్ (ఎల్బీ) (బి) వరుణ్ 0; తారిఖ్ (బి) పాండ్యా 0; ఎక్స్‌ట్రాలు 4; మొత్తం (18 ఓవర్లలో ఆలౌట్) 114.

వికెట్ల పతనం: 1-0, 2-6, 3-13, 4-34, 5-73, 6-78, 7-78, 8-97, 9-97, 10-114.

బౌలింగ్: పాండ్యా 3-1-16-2, బుమ్రా 2-0-17-2, అక్షర్ 4-0-29-2, వరుణ్ 3-0-17-2, కుల్దీప్ 3-0-14-1, తిలక్ 2-0-11-1, రింకూ 1-0-9-0.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499